ఆదివారం
నది సెంట్రల్ లో స్పెషల్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 259 పేజీలు: 10+4 వెల: 6.50

పాక్ ప్రభుత్వానికి జైశంకర్ చురకలు

ఒమర్ అబ్దుల్లా కొలువులో ఒకే మహిళా మంత్రి

5

## నేషనల్ కాన్ఫరెన్స్‌కు కాంగ్రెస్ బయటి నుంచి మద్దతు

**శ్రీనగర్, అక్టోబర్ 16:** జమ్మూకశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. సురిందర్ కుమార్ చౌదరి ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు >>2

## జమ్మూ కాశ్మీర్ సిఎంగా ఒమర్ ప్రమాణం



## 'సాగర్'కు భారీ వరద.. నాలుగు గేట్లు ఎత్తివేత

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** బంగాళఖాతంలో వాయుగుండం ప్రభావంతో కర్నాటకలో కురుస్తున్న వర్షాల కారణంగా నాగార్జునసాగర్‌కు వరద ప్రవాహం పెరగడంతో బుధవారం నాలుగు క్రస్ట్‌గేట్లను ఎత్తి 32,400 క్యూసెక్కుల వరద నీరును కిందికి వదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా ఈ సంవత్సరం కృష్ణానదిపై >>2



# గోధుమ సహా 6 పంటలకు ఎంఎస్‌పి పెంపు



### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే,రైతుల ఆదాయంపెంచడమే లక్ష్యంగా పిఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్‌కు రూ.35 వేల కోట్లు ఇచ్చేందుకు ఆమోద ముద్ర వేసింది. రబీ పంట సీజన్‌కు సంబంధించి నాన్, యూరియా ఎరువులకు రూ.24,475 కోట్ల సబ్సిడీకి పచ్చజెండా ఊపింది. 2025,26 మార్కెటింగ్ సీజన్‌కు గాను రబీ పంటలకు కనీస మద్దతు ధరను పెంచింది. క్వింటాల్ గోధుమపై ఎంఎస్‌పిని తాజాగా రూ.150కు పెంచడంతో గతంలో రూ.2275గా ఉన్న కనీస మద్దతు ధర రూ.2425కు పెరిగినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. క్వింటాల్‌కు ఆవాలు అత్యధికంగా రూ.300 పెంచగా, క్వింటాల్ పెసరకు రూ.275, శెనగలకు క్వింటాల్‌పై రూ.210, పొద్దుతిరుగుడుకు రూ.140, బార్లీకి రూ.130 చొప్పున పెంచారు. యుపిలోని వారణాసిలో గంగానదిపై కొత్త రైల్వే కమ్ రోడ్డు వంతెన నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం రూ.2,642 కోట్లు వ్యయం చేయనుంది.ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని (డిఎ) 3 శాతం పెంచేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. తాజా పెంపుతో ఇప్పవరకు ఉన్న 50 శాతం డిఎ 53 శాతానికి చేరనుంది. ఈ యేడాది జూలై 1వ తేదీ నుంచే దీన్ని అమలు చేయనున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. దీని వల్ల కేంద్ర ఖజానాపై రూ. 9,448 కోట్ల అదనపు భారం పడనుందని పేర్కొన్నారు. డిఎ పెంపుతో దాదాపు కోటిమంది ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారు. కాగా.. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ యేడాది మార్చిలో డిఎను 4 శాతం పెంచిన సంగతి తెలిసిందే. యేటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డిఎను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షన్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు.

# ఆ ఐదుగురు రిలీవ్



### ఐఎఎస్‌లు వాణిప్రసాద్, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, ప్రశాంతి ఎపికి వెళ్లి చేరాలని హైకోర్టు ఆదేశం

### కేటాయించిన రాష్ట్రంలో తొలుత చేరాలని హితవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు16:** డీవోపీటీ ఆదేశాలపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఐఏఎస్ అధికారులకు హైకోర్టులో కూడా ఊరట లభించలేదు. ఐఏఎస్‌ల పిటీషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఏపికి వెళ్లాల్సిన ఐదుగురు ఐఏఎస్ అధికారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిలీవ్ చేసింది. రిలీవ్ అయిన ఐఏఎస్ అధికారుల స్థానాల్లో సీనియర్ ఐఏఎస్ అధికారులకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్‌సిడి డిపార్ట్‌మెంట్‌లో ముఖ్యకార్యదర్శిగా ఉన్న ఎన్.శ్రీధర్‌కు టూరిజం అండ్‌కల్చర్ శాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్థిక శాఖలో ముఖ్యకార్యదర్శిగా ఉన్న సందీప్ కుమార్ సుల్తానియాకు ఇందన శాఖ కార్యదర్శి,జెన్‌కో,ట్రాన్స్‌కో సిఎండీ బాధ్యతలను అప్పగించారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఉన్న డాక్టర్ క్రిస్టినా జె.చొంగ్తుకు ఆయుష్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎస్‌సిడి కమిషనర్‌గా ఉన్న డాక్టర్ టికె శ్రీదేవికి మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. రవాణా శాఖలో కమిషనర్‌గా ఉన్న ఇలంబర్తికి జిహెచ్‌ఎంసీ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్‌వి కర్నన్‌కు ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సిఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా తెలంగాణ నుంచి ఏపికి వెళ్లాల్సిన వాణిప్రసాద్,వాకాటి కరుణ,రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి,ప్రశాంతి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. ఏపీ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్‌లు సృజన,హరికిరణ్, శివశంకర్ బుధవారం సచివాలయానికి వచ్చి తెలంగాణ సిఎస్ శాంతికుమారికి రిపోర్టు చేశారు. తెలంగాణలో పనిచేస్తున్న వాణీ ప్రసాద్, వాకాటి కరుణ,రోనాల్డ్ రోస్, ఆమ్రపాలిని ఏపికి, అక్కడ పనిచేస్తున్న సృజన,శివశంకర్,హరికిరణ్ తెలంగాణకు వెళాల్సిందేనని ఇటీవల కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ, డివోపీటి ఆదేశించింది. దీంతో వారు కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించగా, క్యాట్ ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులకు షాక్ ఇచ్చింది. ఏ రాష్ట్రం వాళ్లు ఆ రాష్ట్రంలో రిపోర్ట్ చేసి తీరాలని విచారణ సందర్భంగా ఆదేశాలు జారీ >>2

**వారి స్థానాల్లో సీనియర్ ఐఎఎస్‌లకు బాధ్యతలు**

**జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఇలంబర్తి, ఎనర్జీ సెక్రటరీగా సందీప్‌కుమార్ సుల్తానియా, ఉమెన్స్, చైల్డ్ వెల్ఫేర్ సెక్రటరీగా శ్రీదేవి, టూరిజం, కల్చరల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిస్టినా చొంగ్తు, ఆరోగ్యశ్రీ సిఇఒగా ఆర్వీ కర్నన్ నియామకం**

**ఎపి నుంచి రిలీవ్ అయిన ఐఎఎస్‌లు సిఎస్‌కు రిపోర్ట్ అందజేత**

## పోలీసుల అదుపులో సుజాతక్క

### మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 16 - ప్రభాతవార్త:** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు దివంగత కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ భార్య పోతుల కల్పన అలియాస్ సుజాతక్కను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తెలంగాణలోని కొత్తగూడెంలో ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆమె సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జిగా పనిచేస్తున్నారు. కేంద్ర కమిటీ సభ్యురాలిగా పని చేస్తున్నారు. ఆమె కల్పన అలియాస్ సుజాతక్క, మైన్‌బాయి, పద్మ, ఝాన్సీబాయిని పోలీసులు పక్కా సమాచారంతో అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆమె భర్త కిషన్‌జీ కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్న సమయంలో 2011లో పశ్చిమ బెంగాల్ జార్‌గ్రామ్‌లోని బురిషోల్ జరిగిన ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. కిషన్‌జీ స్వస్థలం పెద్దపల్లి జిల్లా. ఆయన సోదరుడు సైతం మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన అజ్ఞాతంలో ఉన్నారు. కిషన్‌జీ భార్య సుజాతక్క సైతం పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. కిషన్‌జీ ఎన్‌కౌంటర్‌లో చనిపోయినప్పటి నుంచి ఆమె కోసం వెతుకుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు >>2



మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో బుధవారం ప్రమాదానికి గురైన కారు

## ఘోర ప్రమాదం

### వాగులో పడిన కారు

### శుభకార్యానికి వెళ్లి వస్తుండగా మెదక్‌జిల్లా శివ్వంపేట మండలంలో దుర్ఘటన

### ముగ్గురు పిల్లలు సహా ఏడుగురు మృతి

**శివ్వంపేట,అక్టోబర్ 16 ప్రభాతవార్త:** కారు అదుపుతప్పి వాగులో పడి ఎడుగురు మృతి చెందిన ఘటన శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తాళ్లపల్లి తండాకు చెందిన భార్య భర్తలు శివరాం (56) దుర్గమ్మ (45),బీమ్లా తాండకు చెందిన భార్య భర్తలు నాంసిగ్ (40) శాంతి (38) కూతురు అమ్ము (12) ,జెగ్య తాండకు చెందిన తల్లి అనిత (35)కూతుర్లు ఇందు (13),శ్రావణి (12),ఎనిమిది మంది స్విఫ్ట్ కారులో వర్గల్ మండలంలోని సీతారాంపల్లి తాండలో జరిగిన బంధువుల శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఉసిరికపల్లి చేక్కరి ఫ్యాక్టరి సమిపంలో అతీవేగంగా వస్తుండగా అదుపుతప్పి కారు తుమ్మ >>2

# విభేదాలు విడనాడండి..

### కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేయాలని నేతలు, కార్యకర్తలకు సూచించిన దీపాదాస్ మున్షీ

### బిఆర్ఎస్, బిజెపి కుట్రలు తిప్పికొట్టి గ్రేటర్‌లో పాగా వేయాలి: పిసిసి ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

### హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో నాయకులు, కార్పొరేటర్లకు దిశానిర్దేశం



బుధవారం గాంధీభవన్‌లో నాయకులు, కార్పొరేటర్లతో సమావేశమైన దీపాదాస్, మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ నాయకులు అంతర్గత విభేదాలు అన్ని విడనాడి కలసికట్టుగా కాంగ్రెస్ పార్టీ పటిష్టతనే లక్ష్యంగా పనిచేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మంచి ఫలితాలు సాధించాలని ఏఐసిసి ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి పిలుపునిచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం, మధ్యాహ్నం జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దీపాదాస్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ విద్వేషాల వీధిలో ప్రేమ దుకాణం తెరవాలని హైదరాబాద్ గడ్డ నుంచి పిలుపు ఇచ్చిన విషం ప్రతి కార్యకర్త నాయకుడు గుర్తుంచుకొని జాతీయ దృక్పథంతో పనిచేయాలని కోరారు. భారత్‌జోడో యాత్రంలో రాహుల్‌గాంధీ ఈ దేశ సమగ్రత కోసం ప్రతి కార్యకర్తను చైతన్యం చేశాడని అదే స్పూర్తితో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేశామని ఆమె వివరించారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి బిఆర్‌ఎస్ పార్టీలు చేస్తున్న కుట్రలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఇప్పుడు కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉండటం వల్ల ఇక్కడ విజయం సాధిస్తే హైదరాబాద్‌ను అభివృద్ధిచేసుకోవడానికి మౌళిక వసతులు మెరుగుచేసుకొని పట్టణ ప్రజలకు సౌక్యరాలు కల్పించడానికి వీలవుతుందని అన్నారు. హైదరాబాద్ జిల్లా నాయకులు, జిహెచ్‌ఎంసి కార్పొరేటర్లు పకడ్బందిగా పనిచేయాలని సూచించారు. ప్రతిపక్షంలోని బిఆర్‌ఎస్ బిజెపి పార్టీలు రెండూ కలిసి పనిచేస్తున్నాయని రెండు కలిసి కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. సోషల్‌మీడియాలో కాంగ్రెస్‌ను దెబ్బతీసే విధంగా విషప్రచారం చేస్తున్నాయని ఆవేదన చెందారు. రాబోయే గ్రేటర్‌లో కాంగ్రెస్ మంచి ఫలితాలు రాబట్టాలి పదినెలలుగా రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అద్భుతమైన పాలన తెలంగాణలో జరుగుతోన్నదని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. అటు రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని గుర్తుచేశారు. బిఆర్‌ఎస్ పదేళ్ళలో ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి రాష్ట్రప్రగతిపై గొడ్డలిపెట్టువేసిందని ఆయన ఆవేదన చెందారు. రాష్ట్రంను బిఆర్‌ఎస్‌పాలకులు దివాళ తీయించారని అయినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నదని తెలిపారు.మనం గట్టిగా పనిచేసి ప్రజల్లోకి వెళ్ళాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా మనం క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయంతో ఉండాలని ఆయన సూచించారు. క్రమశిక్షణ ఎవరూ కూడా ఉల్లంఘించకూడదని ఎంతటి వారినైనా ఉపేక్షించమని హెచ్చరించారు. కష్టపడ్డ నేతలకు పదవులు ఇస్తున్నాం రానున్న రోజులలో అందరికి సముచిత స్థానం లభిస్తుంది అని ఆయన అన్నారు. బిఆర్‌ఎస్ అబద్దపు ప్రచారంతో తృప్తి పడవచ్చు కానీ దీర్ఘకాలంలో అది నష్టపోతుంది అని మహేష్‌కుమార్ జోస్యం చెప్పారు.మూసి ప్రక్షాళన కోసం మేం బాధ్యతతో ఉన్నాం పేదలకు న్యాయం చేస్తాం అని ఆయన తెలిపారు. మూసి విషయంలో >>2

# నిరు పేదలకే ఇందిరమ్మ ఇళ్లు

### ఫ్యామిలీ డిజిటల్‌కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తాం

### జనవరి నుంచి రేషన్ ద్వారా సన్నబియ్యం

### సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి



**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు నిరుపేదలను మాత్రమే ఎంపిక చేయాలని ఒక అనర్హుడిని ఎంపిక చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్రరెవెన్యూ, సమాచారపౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న సమస్యలను ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా, మంత్రి అధికారులతో వెంటనే పనులు పూర్తి అయ్యేలా సూచనలు ఇస్తూ సంబంధిత పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు పూర్తవుతున్న నేపథ్యంలో నెలాఖరు నాటికి గ్రామాల వారీగా మంజూరు చేయాల్సిన ఇండ్ల జాబితా వస్తుందని మొదటి దశలో నిరుపేదలను పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని సూచించారు. అనర్హులకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిస్తే ఆ ఇంటిని రద్దు చేయడంతో పాటు సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్‌ప్రాజెక్టు పూర్తయిందని నాలుగు ఐదు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని, ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రేషన్, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ మొదలగు అన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా >>2



### ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా

# ప్రొ.బాలకృష్ణారెడ్డి

### వైఎస్ చైర్మన్‌గా ప్రొ. ఇటిక్యాల పురుషోత్తం

### కోఠి మహిళా వర్సిటీ ఇన్‌చార్జ్ విసిగా ప్రొ.సూర్య

### బాసర ట్రిపుల్ ఐటి ఇన్‌చార్జ్ విసిగా ప్రొ.గోవర్ధన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు16:** తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌గా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంను నియమించింది. ఈ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరిద్దరూ ఆయా పదవుల్లో మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. కాగా,ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి ప్రస్తుతం నల్సార్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. ఈ రెండు నియామకాలతో పాటు రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలకు ఇన్‌చార్జీ వీసీలను ప్రభుత్వం మార్చింది. కోఠిలోని వీరనారిచాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ ఇన్‌చార్జీ వీసీగా ధనావత్ సూర్య,బాసర ట్రిపుల్ ఐటీ(రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్) ఇన్‌చార్జీ వీసీగా ప్రొఫెసర్ గోవర్దన్‌ను నియమించారు. ప్రస్తుతం ఆయన జెఎన్‌టియులో >>2



బుధవారం మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో మృతదేహాలను తరలిస్తున్న పోలీసులు

# ఘోర ప్రమాదం

>> చెట్టుకు ఢీకొని వాగులో బోల్తా పడింది.స్థానికులు సమాచారం ఇవ్వడంలో ఎస్ఐ మహిపాల్ రెడ్డి ఘటన స్థలనికి చేరుకుని జేసిబి సహాయంతో వాగులోని కారు బయటకు తీశారు.కారులో ఉన్న ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు కారు నడిపిస్తున్న నాంసిగ్‌కు తీవ్ర గాయాలు కాగా నారాయన మల్లారెడి హస్పిటల్‌కు తరలించారు. మృతి చెందిన మృతదేహలను పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభ్వుత అసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి పరిశీలించారు.

## మెదక్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు16:** మెదక్ జిల్లా శివంపేట మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే అధికారులతో మాట్లాడి జరిగిన ప్రమాదంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్య చికిత్సతో పాటు అవసరమైన సాయం అందించాలని సిఎం అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## 'సాగర్'కు భారీ వరద, నాలుగు గేట్లు ఎత్తివేత

>> ఉన్న ప్రాజెక్టులు నిండు కుండల్లా ఉన్నాయి. ఎన్ఎస్‌పి జలాశయంకు 76500 క్యూస్కెల వరద వస్తుండటంతో అంతేస్థాయిలో నీరు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయం గరిష్ఠ మట్టం 590 అడుగులు కాగా అందులో ప్రస్తుతం 590 అడుగుల నీరు ఉంది. ప్రాజెక్టులో 312 టిఎంసిలు నీటిని నిలపుకొనే గరిష్ఠసామర్థ్యం మేరకు నీటిని నింపి ఉంచారు. కర్నాటకలో గత రెండు రోజులుగా భారీగా వర్షం కురుస్తున్నది. బెంగుళూరు నగరంలో అనేక ప్రాంతాలు నీటిలో ఉండిపోయాయి. అదే విధంగా కృష్ణా నది దాని ఉపనదుల పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదికి వరద పోటెత్తుతున్నది. జలవిద్యుత్ కేంద్రాల ద్వారా అదనపు ప్రవాహం ను దిగువకు కాలువలద్వారా విడుదలచేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు గేట్లు జూలై 18న మొదటి సారి ఎత్తినారు. ఇక ఆనాటి నుంచి అనేక పర్యాయాలు తెలుగునేలపై కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టుల గేట్లు ఎత్తుతూ వచ్చారు. నాగార్జున సాగర్‌లో నీరు నిండి ఉండటంతో కృష్ణమ్మ అందాలు చూపించడానికి తెలంగాణ టూరిజంశాఖ పలు ప్యాకేజిలను ప్రకటించింది. ఒకే రోజు పర్యటన ముగిసేలా ప్యాకేజిని రూపొందించడంతో ఉదయం వెళ్ళి రాత్రికి ఇంటికి చేరుకోవడానికి వీలుగా ఉంటుంది ప్రతి శని ఆదివారాలు ఈ ప్యాకేజిని నిర్వహిస్తున్నారు.

## గుత్తా సుఖేందర్‌రెడ్డితో ఎపి శాసనమండలి చైర్మన్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు16:** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు బుధవారం హైదరాబాద్‌లో పర్యటించారు. తెలంగాణ శాసనమండలిని ఆయన సందర్శించారు. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. చాలా సేపు ఏపీ,తెలంగాణ రాష్ట్రాల తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించుకున్నారు. అనంతరం ఏపీ మండలి చైర్మన్ మోషేన్ రాజును సుఖేందర్‌రెడ్డి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లెజిస్లేచర్ సెక్రటరీ డాక్టర్ వి.నరసింహాచార్యులు పాల్గొన్నారు.

### జమ్మూ కాశ్మీర్ సిఎంగా

# ఒమర్ ప్రమాణం

>> మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దుచేసి, కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. 2014 తర్వాత తొలిసారి జరిగిన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి విజయం సాధించాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ వచ్చింది. ఈ క్రమంలోనే ఎన్సీపి శాసనసభాపక్షనేతగా ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు పిలవాలంటూ ఎన్సీపితో పాటు కాంగ్రెస్ నుంచి ఎల్‌జికి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో ఈ రోజు కొత్త ప్రభుత్వ ఏర్పాటు, సిఎం ప్రమాణస్వీకారానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానించారు. ప్రస్తుతానికి తాము జమ్మూకశ్మీర్‌లోని నూతన ప్రభుత్వంలో చేరడంలేదని కాంగ్రెస్ తెలిపింది. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కాంగ్రెస్ బలంగా డిమాండ్ చేసింది. ఆ హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోడీ ప్రచార సభల్లో పదే పదే చెప్పారు. కానీ ఇంతవరకు అది జరగలేదు. దాంతో మేం సంతోషంగా లేము. అందుకే ప్రస్తుతానికిబయట నుంచే మద్దతు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు తమ రెండు పార్టీల మధ్య అంతా బాగానే ఉందని ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే వెల్లడించారు.

### పోలీసుల అదుపులో

# సుజాతక్క

>> తెలిపాయి. ప్రస్తుతం ఆమె వయస్సు 60 సంవత్సరాలు. అయితే ఛత్తీస్‌గఢ్ సౌత్ బస్తర్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఉంటున్నారని, పార్టీ నిర్మాణ బాధ్యతలు చూసుకునే ఆమె ఎందుకు బయటకు వచ్చారనే విషయం తెలియరాలేదు. అయితే వైద్య పరీక్షల కోసం మహబూబ్‌నగర్‌కు వచ్చారా.? షెల్టర్ జోన్‌లో ఉంటున్నారా.? అన్న సమాచారం తెలియాల్సి ఉంది. ఆమెను ఎప్పుడు. ఎక్కడ.? అరెస్టు చేశారన్న వివరాలు సైతం వెల్లడి కావాల్సి ఉంది. సుజాతక్క, క్రాంతికారీ జనతన్ సర్కార్ వ్యవహారాల్లోనూ కీలక బాధ్యతలు చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెను అరెస్టుపై పోలీసు వర్గాలు అధికారిక ప్రకటన చేయలేదు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 218665
2nd Prize Rs.7000/- 36481
3rd Prize Rs.3500/-
10533 19907 30782 33197 47234
47905 49105 51449 53199 89962
4th Prize Rs.200/-
3353 3995 4069 4509 4700
4896 7981 8872 9078 9809
5th Prize Rs.100/-
0088 2911 2958 3150 3558
4466 6876 8146 9609 9747
6th Prize Rs.50/-
0132 1466 2952 4469 5498 7529
0160 1524 2967 4471 5520 7766
0214 1666 3078 4563 5536 8210
0361 1877 3192 4593 5688 8594
0368 1891 3202 4673 5759 8815
0388 2062 3285 4680 5873 8816
0522 2152 3368 4721 6498 8909
0590 2227 3371 4739 6525 8959
0707 2411 3475 4816 6608 9077
0883 2429 3688 4893 7219 9095
1081 2513 3755 4933 7230 9409
1099 2536 3925 5024 7275 9473
1332 2618 4045 5109 7406 9490
1346 2735 4074 5135 7437 9549
1364 2785 4108 5222 7450 9589
1372 2832 4199 5278 7461
1413 2866 4360 5352 7478

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 694855
2nd Prize Rs.7000/- 05419
3rd Prize Rs.3500/-
02283 04507 22949 40359 50481
65401 68402 70246 81258 87756
4th Prize Rs.200/-
0339 0394 0810 3530 3958
4718 5380 5591 5635 9982
5th Prize Rs.100/-
0823 1419 2513 4094 5622
8638 9050 9489 9907 9920
6th Prize Rs.50/-
0272 1813 4225 5450 7032 8266
0312 1989 4390 5494 7105 8320
0383 1993 4423 5847 7112 8526
0690 2139 4508 5870 7372 8583
0752 2224 4527 6046 7459 8775
1002 2302 4578 6246 7537 8814
1032 2329 4609 6264 7576 8994
1216 2387 4642 6331 7635 9065
1241 2459 4681 6379 7715 9224
1282 2553 4712 6448 7717 9506
1301 2678 4722 6518 7880 9776
1375 3703 4795 6571 7922 9836
1442 3822 4896 6634 7980 9844
1445 3993 4940 6662 8003 9950
1480 4087 5067 6679 8132 9981
1705 4174 5286 6870 8203
1805 4175 5397 6940 8249

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 542814
2nd Prize Rs.7000/- 00063
3rd Prize Rs.3500/-
17229 20263 20309 28340 33985
74478 77645 78913 82116 96357
4th Prize Rs.200/-
1772 3647 3754 4847 5361
5455 7044 7397 8145 9971
5th Prize Rs.100/-
0870 3147 4826 5589 5876
6723 7573 8622 8904 9291
6th Prize Rs.50/-
0046 1916 2912 5276 6822 8643
0123 2010 3024 5363 6951 8752
0235 2014 3039 5515 6974 8896
0332 2046 3047 5570 7465 8899
0370 2047 3180 5599 7519 8965
0410 2202 3229 5711 7541 9062
0413 2247 3381 5789 7572 9110
0469 2289 3474 5824 7576 9160
0475 2378 3750 5941 7643 9246
0834 2408 3878 6098 7749 9259
1282 2437 3989 6246 7940 9265
1304 2474 4204 6274 7944 9425
1319 2497 4210 6372 8143 9474
1404 2583 4449 6504 8185 9650
1537 2653 4635 6529 8252 9683
1562 2670 4811 6796 8575
1729 2704 5221 6808 8620

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 670637
2nd Prize Rs.7000/- 31998
3rd Prize Rs.3500/-
03644 04728 06572 12918 21438
44334 49678 69216 69265 74373
4th Prize Rs.200/-
0473 1570 3240 3562 4976
5146 7744 9041 9268 9867
5th Prize Rs.100/-
1732 2942 4499 4652 4854
5448 6464 6571 6876 9227
6th Prize Rs.50/-
0185 1713 3072 4700 7110 8961
0239 1776 3302 4716 7486 8993
0337 1837 3359 4737 7635 9048
0347 1957 3391 4754 7661 9111
0388 1961 3406 4758 7714 9131
0490 1968 3472 4763 7730 9139
0563 2036 3494 5499 7767 9149
0649 2197 3522 5804 8118 9235
0717 2237 3552 5852 8150 9300
0765 2261 3623 5927 8154 9340
0782 2327 3688 5954 8245 9410
0792 2452 3784 6005 8259 9503
1402 2505 3835 6447 8275 9619
1434 2740 4133 6459 8374 9620
1525 2751 4221 6500 8500 9778
1533 2759 4339 6808 8721 9834
1668 2864 4386 6863 8796
1679 2933 4441 7107 8940

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 251766
2nd Prize Rs.7000/- 21829
3rd Prize Rs.3500/-
10887 14033 32432 33789 57138
76264 78583 78828 93621 93685
4th Prize Rs.200/-
0211 0470 2049 2798 3446
3669 3820 7185 7881 8461
5th Prize Rs.100/-
0691 0780 5280 5642 5799
7016 8158 8425 8928 8960
6th Prize Rs.50/-
0134 1900 3398 4777 6490 8551
0182 1942 3403 4800 6622 8766
0315 2005 3538 4908 6656 8822
0345 2056 3689 5083 6914 8835
0452 2106 3786 5101 6960 9264
0648 2169 3877 5160 6975 9276
0683 2212 3899 5295 7105 9336
0729 2395 3922 5313 7218 9366
0834 2450 4159 5364 7230 9382
0851 2520 4165 5427 7371 9502
0859 2715 4192 5442 7415 9525
0863 2831 4396 5476 7532 9682
0908 2861 4425 5871 7644 9825
1099 2932 4530 6244 7681 9884
1696 3164 4547 6271 7899 9928
1711 3279 4620 6343 8473
1758 3329 4672 6443 8518

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 264126
2nd Prize Rs.7000/- 23958
3rd Prize Rs.3500/-
07649 23974 29045 32782 54492
55993 58134 67689 75756 98536
4th Prize Rs.200/-
0199 3098 3331 4079 4879
5523 7275 7709 8347 8717
5th Prize Rs.100/-
1453 1602 2353 2672 5077
6006 6254 7436 8460 9166
6th Prize Rs.50/-
0020 1849 4181 6071 7831 8953
0046 1855 4291 6251 7939 8971
0098 1868 4319 6277 7978 9049
0225 1960 4348 6308 8068 9202
0256 2408 4647 6311 8215 9257
0365 2538 4658 6386 8230 9339
0642 2781 4800 6533 8242 9410
0693 2913 4913 6698 8254 9489
0711 3028 4975 6737 8344 9674
0731 3135 5091 6874 8360 9733
0886 3302 5110 7097 8369 9761
1035 3316 5164 7116 8383 9856
1277 3564 5226 7237 8556 9897
1496 3640 5362 7409 8614 9942
1727 3800 5365 7701 8765 9980
1757 4105 5427 7702 8906
1787 4169 5560 7784 8930

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 385999
2nd Prize Rs.7000/- 49768
3rd Prize Rs.3500/-
01490 09424 33220 51222 61195
66832 68159 71046 74985 82506
4th Prize Rs.200/-
1921 2045 2398 2778 4475
6047 6930 7222 7813 8035
5th Prize Rs.100/-
0324 1115 1551 1960 3184
6145 7195 7524 7808 9728
6th Prize Rs.50/-
0051 2065 3541 5188 6909 8728
0306 2266 3549 5357 7056 8845
0548 2322 3669 5607 7067 8891
0685 2473 3665 5678 7107 8941
0700 2654 3768 5759 7153 9112
0832 2870 3792 5792 7256 9352
0988 2917 3898 5917 7363 9665
1031 2919 4099 5942 7389 9726
1227 2982 4326 6045 7721 9744
1300 3106 4394 6111 7826 9762
1308 3111 4477 6112 8021 9807
1411 3113 4720 6413 8042 9882
1586 3230 4919 6452 8133 9917
1845 3291 4954 6833 8200 9943
1860 3297 5002 6845 8332 9954
1895 3384 5130 6867 8537
1949 3527 5131 6898 8693

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 745268
2nd Prize Rs.7000/- 93869
3rd Prize Rs.3500/-
18529 21988 38093 41465 43883
45428 56659 59638 60363 75387
4th Prize Rs.200/-
0301 2167 3872 4731 5819
6366 7627 8523 9338 9967
5th Prize Rs.100/-
0726 0799 1801 4116 5556
6159 7110 8146 8540 9764
6th Prize Rs.50/-
0073 1273 3158 5066 6687 8118
0084 1331 3294 5074 6714 8140
0189 1391 3445 5112 6750 8193
0239 1531 3656 5195 6876 8599
0513 1804 3740 5247 6908 8958
0596 2096 3783 5390 7049 9035
0624 2308 3817 5545 7052 9078
0647 2347 3858 5559 7066 9138
0839 2358 4025 5990 7121 9281
0870 2395 4249 6113 7167 9470
0871 2742 4285 6161 7295 9528
0891 2744 4428 6227 7341 9542
0922 2760 4521 6336 7366 9730
0932 2777 4752 6450 7385 9920
0967 2887 4835 6548 7471 9965
1037 3020 4861 6555 7527
1042 3107 4957 6639 8039

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 859322
2nd Prize Rs.7000/- 61988
3rd Prize Rs.3500/-
15635 26536 26858 37270 48804
61452 72561 83217 83772 94413
4th Prize Rs.200/-
0586 0775 3746 4246 5265
5413 6599 7024 7051 9356
5th Prize Rs.100/-
0539 1359 1468 2983 3094
3373 5438 5569 6662 9472
6th Prize Rs.50/-
0068 1627 3099 4296 6542 8085
0089 1816 3115 4583 6591 8395
0183 1829 3135 4752 6736 8441
0203 1875 3144 4985 6920 8610
0378 1941 3370 5063 7010 8732
0497 1946 3488 5088 7233 8895
0621 1976 3550 5103 7271 8925
0750 2387 3586 5112 7321 9014
0806 2454 3650 5115 7403 9036
0829 2479 3665 5231 7545 9226
0861 2556 3769 5277 7586 9267
0961 2568 3791 5625 7598 9315
1197 2573 3980 5689 7603 9763
1370 2728 4024 6027 7604 9852
1471 2909 4089 6057 7707 9917
1506 3059 4108 6384 7824
1609 3075 4286 6465 7923

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 173300
2nd Prize Rs.7000/- 60727
3rd Prize Rs.3500/-
01832 40975 41880 50157 51900
59611 64266 65831 76248 99280
4th Prize Rs.200/-
1921 2868 4034 4343
5088 5468 5570 6740 6891
5th Prize Rs.100/-
1891 2390 3257 3274 4839
6285 7579 8077 9016 9109
6th Prize Rs.50/-
0414 2420 4213 5536 6503 8638
0518 2571 4341 5546 6571 8640
0578 2578 4422 5583 6722 8786
0599 2833 4497 5665 6861 8865
0631 3281 4520 5687 6900 8907
0683 3432 4648 5771 6931 8920
0701 3434 4875 5981 6991 9081
0875 3498 4932 5986 7022 9388
1010 3550 5020 5999 7051 9466
1251 3629 5025 6042 7069 9475
1394 3828 5032 6080 7470 9618
1432 3840 5064 6093 7543 9654
1713 3846 5079 6152 7636 9696
1822 3989 5085 6184 7755 9859
2150 3994 5219 6250 7859 9922
2262 4041 5294 6266 8053
2288 4118 5423 6350 8590

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 434499
2nd Prize Rs.7000/- 58700
3rd Prize Rs.3500/-
10702 15329 16661 30271 34498
60492 60736 66311 78428 91790
4th Prize Rs.200/-
0574 2734 3795 3928 4010
7643 8895 9140 9806 9892
5th Prize Rs.100/-
0029 1350 3048 4574 5368
7075 7298 8966 9911 9986
6th Prize Rs.50/-
0141 2413 4616 6409 8034 9039
0263 2597 4627 6537 8039 9135
0287 2732 4799 6636 8117 9362
0341 2899 4867 6640 8208 9470
0482 2989 4902 6726 8217 9536
0730 3099 4948 6770 8249 9689
0796 3402 5041 6934 8346 9695
1150 3529 5405 7087 8365 9704
1188 3561 5460 7102 8396 9741
1240 3671 5620 7271 8640 9790
1528 3901 5908 7454 8644 9881
1643 3949 5941 7502 8722 9898
1654 4035 6036 7654 8764 9924
1879 4246 6091 7709 8796 9983
2167 4293 6114 7956 8856 9993
2199 4406 6155 7984 8979
2385 4423 6284 7991 9000

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 193816
2nd Prize Rs.7000/- 82371
3rd Prize Rs.3500/-
14410 25220 25780 36354 36888
47911 58491 58852 69380 71492
4th Prize Rs.200/-
0162 0508 2395 4264 4480
4611 6396 6427 7021 9967
5th Prize Rs.100/-
1165 2051 2571 3489 3860
4815 4885 5124 7534 9992
6th Prize Rs.50/-
0013 1754 3321 4894 6518 8439
0089 1918 3366 4905 6574 8573
0152 1991 3428 4952 6579 8576
0251 1994 3467 4982 6699 8678
0268 2013 3734 5121 6914 8901
0327 2085 3742 5188 7143 9034
0409 2089 3781 5248 7268 9066
0419 2209 3950 5454 7390 9210
0470 2373 4072 5459 7541 9302
0558 2547 4118 5613 7570 9391
0590 2738 4127 5667 7597 9504
0669 2770 4206 5834 7718 9670
0684 3124 4237 6058 7941 9812
1153 3158 4241 6082 7984 9852
1180 3215 4607 6104 7989 9883
1285 3281 4880 6207 8129
1341 3283 4887 6388 8217

# ఆ ఐదుగురు రిలీవ్

>> చేసింది. ఐఏఎస్‌ల కేటాయింపులకు సంబంధించి డీవోపీటి ఇచ్చిన ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి క్యాట్ నిరాకరించింది. దీంతో బుధవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటీషన్లు వేశారు. జస్టిస్ అభినంద్ కుమార్ షావిలీ, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి ధర్మాసనం విచారణ జరిపింది. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా,సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా నిర్ణయం తీసుకుందని ఐఏఎస్‌ల తరఫున న్యాయవాదులు వాదించారు. గత పదేళ్ల అనుభవాన్ని ఉద్యోగుల విభజనకు సంబంధించిన మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. వ్యక్తిగతంగా ఐఏఎస్‌ల అభ్యంతరాలు,వినతులను వినాలన్న ఆదేశాన్ని కూడా పట్టించుకోలేదని వాదించారు. కనీసం ఏకసభ్య కమిషన్ నివేదికను కూడా తమకివ్వలేదని ఐఎఎస్‌లు వాదించారు. క్యాట్ తుది తీర్పు ఇచ్చే వరకు తమను రిలీవ్ చేయవద్దని కేంద్రాన్ని, రెండు తెలుగు రాష్ట్రాలను ఆదేశించాలని కోరారు. నవంబర్ 4న క్యాట్ తదుపరి విచారణ ఉన్నందున కనీసం అప్పటి వరకైనా ఆగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. మరోవైపు అధికారులను రిలీవ్ చేసేందుకు 15 రోజుల సమయం ఇవ్వాలని మంగళవారం తెలంగాణ ప్రభుత్వం,బుధవారం ఏపీ ప్రభుత్వం డీవోపీటిని కోరాయి. ఏపీ,తెలంగాణ లేఖలను హైకోర్టుకు ఐఏఎస్ అధికారులు సమర్పించారు. ఐఎఎస్ అధికారుల వాదన సమంజసం కాదని కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహశర్మ వాదించారు. ఉద్యోగులు ఎక్కడ పనిచేయాలని పరిపాలన వ్యవస్థ నిర్ణయిస్తుందని... కోర్టులు జోక్యం చేసుకోవద్దని పేర్కొన్నారు. స్టే ఇవ్వకూడదన్న క్యాట్ నిర్ణయం సరైనదేనని కేంద్రం వాదించింది. కేటాయించిన రాష్ట్రాలకు వెళ్లాలన్న తమ ఉత్తర్వులు ఏ విధంగా సమర్థనీయమో పూర్తి వివరాలతో క్యాట్‌లో కౌంటర్లు దాఖలు చేస్తామని ఎఎస్‌జీ తెలిపారు. వాదనల సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేస్తూ ముందు కేటాయించిన రాష్ట్రాలో చేరండీ పేర్కొంది. సమాఖ్య దేశంలో రాష్ట్రాలను కూడా విశ్వాసంలోకి తీసుకోవాలి కదా పేర్కొంది. రెండు రాష్ట్రాల అభిప్రాయలు కూడా పరిగణలోకి మరోసారి పరిశీలించాలని డీవోపీటిని ఆదేశించమంటారా అని ఒక దశలో అభిప్రాయం అడిగింది. అయితే వివాదం తర్వాత తేలుతుంది కానీ, ముందయితే అధికారులు తమకు కేటాయించిన రాష్ట్రంలో చేరాలని పేర్కొంది. బాధ్యతాయుతమైన అధికారులు... ప్రజలకు ఇబ్బంది కలగనీయవద్దని ధర్మాసనం వ్యాఖ్యానించింది. స్టే ఇస్తూ పోతే ఈ అంశం ఎప్పటికీ తేలదని వ్యాఖ్యానించింది. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు,ఐఏఎస్ అదికారుల పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది.

పిటీషన్‌పై విచారణ సందర్భంగా క్యాట్ కీలక కూడా వ్యాఖ్యలు చేసింది. ప్రజా హితాన్నే పరిగణనలోకి తీసుకున్నామని క్యాట్ పేర్కొంది. 'ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫార్సులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ,ఆమ్రపాలి, వాణీప్రసాద్,రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది.ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన,హరికిరణ్,శివశంకర్ తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని,కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.వాదనలు విన్న అనంతరం డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. ఏపీకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, క్యాట్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఐఏఎస్‌లు బుధవారం హైకోర్టును ఆశ్రయించి లంచ్ మోషన్‌దాఖలు చేశారు. కానీ హైకోర్టు వారి పిటీషన్లను కొట్టివేసింది.

కాగా, ఉమ్మడి రాష్ట్రంలోని ఐఏఎస్,ఐపిఎస్‌లను 2014లో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ మధ్య విభజిస్తూ కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. అందులో ఐఏఎస్ అధికారులు సోమేశ్‌కుమార్,వాణీ ప్రసాద్,రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ,

ఆమ్రపాలి,ప్రశాంతి ఐపిఎస్ అధికారులు అంజనీకుమార్,సంతోశ్ మెహ్రా,అభిలాష బిస్త్,అభిషేక్ మహంతిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. ఇందులో సోమేశ్‌కుమార్ ఏపికి వెళ్లి అక్కడ రిపోర్ట్ చేసిన వెంటనే వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నారు. ఐఏఎస్ కేడర్‌కు చెందిన అధికారులు అనంతరాము,సృజన గుమ్మిళ్ల,ఎస్ఎస్ రావత్, ఎల్.శివశంకర్,సి.హరికిరణ్ ఐపిఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను తెలంగాణకు కేటాయించారు. విభజన తీరుపై అభ్యంతరాలు తెలుపుతూ 2014లో క్యాట్‌ను ఆశ్రయించారు. ఆ తర్వాత రంగనాధ్,సంతోష్ మెహ్రా తమ పిటీషన్లను వెనక్కి తీసుకున్నారు. మిగతా పిటీషన్లపై దర్యాప్తు జరిపిన క్యాట్ 2016లో అధికారులకు అనుకూలంగా తీర్పు వెల్లడించింది. క్యాట్ తీర్పులను సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డీవోపీటీ 2017లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఏపికి కేటాయించబడిన ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు ఈనెల 16లోగా ఏపీకి వెళ్లి రిపోర్ట్ చేయాలని డీవోపీటీ తాజాగా ఆదేశించిది. దీంతో పలువురు ఐఏఎస్ అధికారులు క్యాట్‌ను,హైకోర్టును ఆశ్రయించినా ఊరట లభించలేదు. ఏపికి వెళ్లాల్సిన ఐఏఎస్‌లను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది.

# నిరు పేదలకే ఇందిరమ్మ ఇళ్లు

>> రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చన్నారు. జనవరి ఒకటి నుంచి రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తుందని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ పెండింగ్ ఉన్న 13వేలకోట్లు విడుదల చేయడం జరుగుతుందని, ఏ రైతుకు కూడా రుణమాఫీ ఎగ్గొట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీకి సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తామని, ఆ షెడ్యూల్ ప్రకారం 2లక్షల పైగా రుణాలు ఉన్న వారు పైనున్న రుణాలు చెల్లిస్తే 2లక్షల వరకు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తామని అన్నారు. బయటి ప్రాంతాల నుంచి సన్నవడ్లు మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి వారం మండలంలోని గ్రామాలను ఎంపిడిఓ, తహశీల్దార్‌లు తప్పనిసరిగా పరిశీలించాలని ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రజల అవసరాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న చోట నీరు సరఫరా చేయాలని లేని పక్షంలో స్థానికంగా ఉన్న వనరులను సమకూర్చుకొని యుద్ధ ప్రాతిపదికన నీరు సరఫరా చేసే విధంగా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, తర్వాత డ్రైయిన్ల నిర్మాణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల పర్యటన సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం నుంచి దశల వారీగా మంజూరు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దూరదృష్టితో అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా స్మశాన వాటికలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మంజూరు చేసిన పనులు త్వరగా గ్రౌండ్ చేయాలని, గ్రామ అవసరాలను పరిశీలించి మరోసారి చేయడం జరుగుతుందని అభివృద్ధి పనులు పూర్తయితే వాటికి బిల్లును సైతం త్వరగా అందేలా చూస్తానని మంత్రి తెలిపారు. ముత్తగూడెం విద్యార్థుల సౌకర్యార్థం ఆర్‌టిసి బస్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్లెగూడెం నుండి ఎంవి పాలెంకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పడిపోయిన విద్యుత్ పోల్‌లను వెంటనే తొలగించాలని వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, పిఆర్ ఇఇ వెంకట్‌రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, తహశీల్దార్ సురేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం కాశ్మీర్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న పలు పార్టీల అగ్ర నాయకులు అఖిలేశ్ యాదవ్, కనిమొళి, సుప్రియా సూలే, డి రాజా, ఫరూక్ అబ్దుల్లా తదితరులు

# సిఎం బాధ్యతంటే ముళ్ల కిరీటమే: ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్, అక్టోబర్ 16:** జమ్మూ కశ్మీర్‌కు కొత్త ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా చేత లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమం తర్వాత ఒమర్ తండ్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ, "సిఎం బాధ్యత ముళ్ల కిరీటం లాంటిది. ప్రజల ఆశలు నెరవేరేలా చేయటానికి ఆ భగవంతుని అండదండలు తన కుమారునికి ఉండాలని కోరుకుంటున్నాను" అని చెప్పారు. "ఈనాడు రాష్ట్రం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి.
ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని నేను నమ్ముతున్నాను" అని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణే కొత్త ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని ఒమర్ అబ్దుల్లా తనయుడు జహీర్ అబ్దుల్లా తెలిపారు. శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ (ఎస్‌కెఐసిసి)లో జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు కూడా వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసి, దాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించిన అనంతరం ఏర్పాటు కాబడిన మొట్టమొదటి ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ బయట నుండి తన మద్దతు తెలిపింది.

## వారం - వర్జ్యం

తేది : 17-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పౌర్ణమి సా.4.56
రేవతి సా.4.19
వర్జ్యం : ఉ.5.48-7.12
దు.ఉ.10.04-10.51 (2) మ.2.45-3.32,
శుభసమయం: ఉ.7.40-8.10,సా.4.30-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** వాహనాలు, ఆరోగ్య విషయాలలో కాస్త మెలకువ అవసరం. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**మిథునం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. సోదరుల నుండి ఆస్తిలాభాలు పొందుతారు.

**కర్కాటకం:** సంఘంలో గౌరవం పొందుతారు. కళలు, రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారు సన్మాన యోగాలు పొందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. చర్చ గోష్టులలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** కొత్త ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** అందరిని ఆకట్టుకుని, ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**మకరం:** పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మీనం :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో అభుకూల ఫలితాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## విభేధాలు విడనాడండి..

>> బిఆర్ఎస్ ఎన్ని నాటకాలు వేసినా ప్రజలు నమ్మడంలేదు అని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలుగా ఎమ్మెల్సీలు ముసుగులో కబ్జా చేసింది బయటపెడుతాం అని ఆయన హెచ్చరించారు. మూసి మధ్య కట్టడాలను మాత్రమే తొలగిస్తున్నాం వాయనాడ్‌లో భారీ విపత్తు జరిగింది అటువంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదని మేం కోరుకుంటున్నాం అని ఆయన తెలిపారు. మూసి ప్రక్షాళన ఎందుకు అంటున్నారు హైదరాబాద్‌కు పూర్వ వైభవం తేవడానికి అని మేం చెబుతున్నాం త్వరలోనే జిల్లా పర్యటనలు చేస్తా అని మహేష్ తెలిపారు. ఈసమావేశంలో ఏఐసిసి కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథం, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నంప్రభాకర్,ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్, అజారుద్దీన్, మాజీ ఎంపి వి.హనుమంతరావు, డిసిసి అధ్యక్షుడు రోహన్ సమీరుల్లా తదితరులు పాల్గొని హైదరాబాద్ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహం గత పదినెలల అభివృద్ధి చర్చించారు.

## ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొ.బాలకృష్ణారెడ్డి

>> కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా, ధనావత్ సూర్య ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో తెలుగు విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు మహిళా యూనివర్సిటీ ఇన్ ఛార్జ్ వీసీగా విజ్ఞాని, బాసర ట్రిపుల్ ఐటీ యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ వెంకటరమణ కొనసాగారు. ఇదిలా ఉండగా త్వరలోనే పది విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్లను ప్రకటించే అవకాశంఉంది. వర్సిటీవైస్ చాన్సలర్ల నియామకానికి గవర్నర్ విష్ణుదేవ్ వర్మ నుంచి అనుమతి రావాల్సి ఉంది. గవర్నర్ అనుమతి కోసం రాజ్‌భవన్‌కు వీసీల ఫైల్ వెళ్లింది. త్వరలో వీసీల నియామకం జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.



# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నెల 19న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న మ్యూజిక్ కాన్సర్ట్‌కు రేవంత్, భట్టి విక్రమార్కను దేవిశ్రీ ప్రసాద్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి ఆహ్వానపత్రిక అందజేశారు. ఆయనతోపాటు సినీనిర్మాత బండ్ల గణేష్ కూడా ఉన్నారు.

# కొండా సురేఖపై ఫిర్యాదు చేయడానికి ఢిల్లీకి పయనం అవుతున్న వరంగల్ నేతలు?

### కార్యకర్తల అత్యుత్సాహం నాయకుల మధ్య సమస్యలు : టిపిసిసి చీఫ్ మహేష్

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త :** అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖపై ఇంటా బయట అసంతృప్తి పెల్లుబికిపోతున్నది. వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌తో సమావేశమై మంత్రి ఆగడాలపై ఫిర్యాదు చేశారు. మంత్రి కొండా సురేఖకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మధ్య రోజురోజుకు వివాదం పెరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమస్యగా మారుతోన్నదని జిల్లాలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ కాంగ్రెస్‌లో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై స్థానిక నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతో గురువారం ఢిల్లీకి వెళ్ళి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మంత్రి కొండ సురేఖ పార్టీ కార్యర్తలను సహచర ఎమ్మెల్యేలను కూడా ఇబ్బంది పెడుతున్నదని ఇటీవల ప్రముఖ వ్యక్తుల వ్యక్తిగత విషయాలను కూడా ప్రస్తావించి కాంగ్రెస్‌పార్టీ పట్ల ప్రజల్లో విముఖతను పెంచడానికి ఆమె చర్యలు దోహదపడుతున్నాయని వారు అధినాయకత్వం దృష్టికితీసుకెళ్ళడానికి నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరగుతోన్నది. ఇప్పటికే టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షికి ఫిర్యాదు చేశారు. వరంగల్ నేతలతో సమావేశమైన టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ ఈ అంశంపై ప్రస్తావిస్తూ ఇది కేవలం పార్టీ అంతర్గత వ్యవహారం అని కార్యకర్తల అత్యుత్సాహం నేతల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని చెప్పారు. నేతలు సమన్వయంతో పరిష్కారించుకోవాలని సూచించారు. ఢిల్లీకి వెళ్ళాల్సిన అవసరంలేదని బాధిత ఎమ్మెల్యేలను నాయకులను టిపిసిసి చీఫ్ బిఎంకెగౌడ్, దీపదాస్ బుజ్జగించినప్పటికి వారు ససేమిరా అంటున్నట్లు ప్రచారం జరగుతోన్నది. ఢిల్లీకి వారు ప్రయాణం అవడంతో చర్చనీయాంశంగా మారింది.

# పత్తి కొనుగోలుకు 148 జిన్నింగ్ మిల్లుల నోటిఫై

### మార్కెటింగ్ శాఖ వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకున్నట్లు మార్కెటింగ్ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా తెలంగాణలో మొత్తంగా 148 జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేసినట్లు చెప్పారు. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ డైరక్టర్ పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకొచ్చే రైతులు వారు తమ తమ ఆధార్ కార్డులను కూడా తేవాలని స్పష్టం చేశారు. రైతుల బ్యాంకు ఖాతా నంబరుకు ఆధార్‌తో లింక్ ఉండాలన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ ఆధారంగా పత్తి కొనుగోళ్లు జరుగుతాయని చెప్పారు. వాట్సాప్ ద్వారా కొనుగోలు కేంద్రాల వివరాలు తెలుసుకునే వెసులుబాటు రైతులకు కల్పించినట్లు చెప్పారు. కాగా రాష్ట్రంలో మొత్తం 321 జిన్నింగ్ మిల్లులు టెండర్లలో పాల్గొన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం మార్కెట్లలో 30 నుండి 35 శాతం తేమ గల పత్తికి 5 వేల రూపాయల నుండి 6,950 రూపాయల వరకూ ధర పలుకుతోందిన వెల్లడించారు. అయితే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాల్లో 8 నుండి 12 శాతం వరకూ తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలిపారు.

# డ్రగ్స్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఉక్కుపాదం

### నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ కఠినచర్యలు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** తెలంగాణలో డ్రగ్స్, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలించే దిశగా కఠిన చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో గంజాయి తయారీకి పేరున్న ధూల్‌పేట, మంగళ్‌హాట్, మల్లేపల్లి, అఫ్జల్‌సాగర్‌తో పాటు పాతబస్తీలోని పలు ప్రాంతాలలో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ బాధ్యులపై కేసులు నమోదు చేస్తున్నారు. తాజగా, డ్రగ్స్, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈమేరకు రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎక్సైజ్ అధికారులతో డిప్యూటీ కమిషనర్ దశరథ్ నిర్వహించిన సమావేశంలో సెప్టెంబర్ నెలలో ఎక్సైజ్ అధికారులు, స్టేషన్ల పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు.

# పోలీసుల వృత్తినైపుణ్యం మెరుగుదలకు డ్యూటీమీట్ తోడ్పాటు

### కార్యక్రమాన్ని ప్రారంభించిన డిజిపి జితేందర్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు డ్యూటీ మీట్ బుధవారం శివార్లలోని హిమాయత్‌సాగర్‌లోని రాష్ట్ర పోలీసు అకాడమీలో ప్రారంభమయింది. డిజిపి జితేందర్ ఈ డ్యూటీ మీట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. పోలీసు డ్యూటీమీట్ పోలీసుల వృత్తినైపుణ్యాన్ని పెంపొందించడంలో తోడ్పాటును అందిస్తుందని ఈ సందర్భంగా డిజిపి జితేందర్ తెలిపారు. డ్యూటీ మీట్ అనేది పోలీసులకు ఉత్సాహం ఇస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 26 పోలీసు విభాగాల తరపున 13 బృందాల్లో 400 మంది ఇందులో పాలుపంచుకుంటున్నట్లు డిజిపి తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందిని పద్ధతి ప్రకారం ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, యాంటి సాబటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్, కంప్యూటర్ అవేర్‌నెస్, ఫోటోగ్రఫీ విభాగా ల్లో పోటీలు ఉంటాయని డిజిపి తెలిపారు. ఈ డ్యూటీ మీట్‌లో విజేతలకు రెండు నెలలపాటు ఉత్తమ శిక్షణ ఇచ్చి 2025 జనవరిలో జరిగే అఖిల భారత పోలీసు డ్యూటీమీట్‌లో రాష్ట్రం తరపున పాల్గొనే అవకాశం కల్పిస్తామని ఆయన అన్నారు. పోలీసు డ్యూటీ మీట్‌తో పాటు అనేక రకాల పోలీసు క్రీడల్లో రాష్ట్ర పోలీసులు పలుమార్లు జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు, ప్రతిష్టలు తెచ్చారని డిజిపి తెలిపారు. డ్యూటీ మీట్‌ను నిర్వహిస్తున్న సిఐడి విభాగాన్ని, ఈ విభాగం డిజి శిఖా గోయల్‌ను డిజిపి జితేందర్ అభినందించారు. కాగా పోలీసు డ్యూటీ మీట్ నిర్వహణా బాధ్యతలు చూస్తున్న సిఐడి విభాగం తరపున డిజి శిఖా గోయల్ అంత కు ముందు డిజిపి జితేందర్‌కు స్వాగతం పలికి బొటం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు డ్యూటీ మీట్ క్రమం తప్పకుండా నిర్వహించడం వ ల్ల పోలీసుల్లో వున్న ప్రతిభ వెలుగు చూస్తుందని అన్నారు. ఉమ్మడి ఎపి హయాంలో 2013లో కాకినాడలో చివరి సారిగా పోలీసు డ్యూటీ మీట్ జరిగిందని, ఆ తరు వాత తెలంగాణ రాష్ట్రంలో ఇదే తొలిసారని డ్యూటీ మీట్ అని ఆమె తెలిపారు. పోలీసు డ్యూటీ మీట్ 1953లో తొలిసారిగా ప్రారంభమయ్యిందని ఆమె చెప్పారు. రా ష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీసు విభాగాలు, ఇతర పోలీసు యూనిట్లు ఇందులో పాల్గొంటున్నాయని, ఈ విభాగాల తరపున 400 మంది ఆరు అంశాలలో పోటీ పడు తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్, శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, స్పెషల్ పోలీసు బెటాలియన్ అ దనపు డిజి సంజయ్ కుమార్ జైన్, ఫైర్‌సర్వీస్ డిజి నాగిరెడ్డి, రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు, మల్టీజోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి, సైబరాబాద్ పోలీసు కమిషనర్



అవినాష్ మొహంతి, పోలీసు హౌసింగ్ బోర్డు ఎండి రమేష్, మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు డ్యూటీమీట్‌లో భాగంగా ఆయా విభాగాల పోలీసు అధికా రులు నిర్వహించిన కవాతు అలరించింది.

# కందుకూరులో వృద్ధ దంపతుల దారుణహత్య

### దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**కందుకూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త:** అనుమానాస్పద పరిస్థితుల్లో వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురైన సంఘటన కందుకూరు పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. మండల కేంద్రానికి సమీపంలో వ్యవసాయ క్షేత్రంలో వృద్ధ దంపతులు దారుణహత్యకు గురికావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మంగళవారం రాత్రి జరిగిన ఈ సంఘటన పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన మూగ భూషయ్య (70) అతని భార్య మూగ శాంతమ్మ (60) జీవనోపాధి కోసం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామం పరిధిలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో రెండున్నరేళ్లుగా కూలిపనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. యథావిధిగా మంగళవారం సాయంత్రం పనులు ముగించుకుని వ్యవసాయ క్షేత్రంలో ఉన్న లేబర్‌క్వార్టర్‌కు వెళ్లినట్లు తెలిపారు. బుధవారం ఉదయం వ్యవసాయ క్షేత్రానికి వచ్చిన తోటికూలీలు పొలం వద్ద భూషయ్య కనిపించకపోవడంతో లేబర్‌క్వార్టర్‌కు వెళ్లి చూడగా తోటి కార్మికులు భూషయ్య, అతని భార్య శాంతమ్మ విగతజీవులుగా కనిపించారు. ఈ విషయాన్ని భూయజమానికి తెలియజేయగా ఆ సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు.
యజమాని ఫిర్యాదు మేరకు సమాచారం అందుకున్న కందుకూరు పోలీసులు మహేశ్వరం అడిషనల్ డిసిపి సత్యనారాయణ, ఎసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి, సిఐ సీతారాం సంఘటనాస్థలానికి చేరుకుని సంఘటన వివరాలపై ఆరా తీశారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి క్లూస్‌టీంలను రప్పించి ఆధారాలను సేకరించారు. కేసు దర్యాప్తులో భాగంగా నాలుగు పోలీసు బృందాలను రంగంలోకి దించి వివిధ కోణాలలో కేసును దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులు భూషయ్య, శాంతమ్మలకు నలుగురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. వారందరికి వివాహం అయినట్లు తెలిపారు. వారందరికి దూరంగా ఉన్న ఈ వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురికావడానికి గల కారణాలు అంతుచిక్కడం లేదని పోలీసులు పేర్కొంటున్నారు. గుర్తుతెలియని దుండగులు హత్య చేసిఉంటే మృతురాలు శాంతమ్మ ఒంటిపైన ఉన్న నగలు అపహరించుకువెళ్లే వారని, ప్రతిఘటించే స్థితిలోలేని వీరిని హత్యచేయాల్సిన పరిస్థితి రాదని, మృతులు నిందితులను గుర్తించే పరిస్థితి ఉన్నందునే వృద్ధ దంపతును హత్యచేసి ఉంటారని పలువురు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు నింది తులను త్వరగా పట్టుకోవాలనే విధంగా దర్యాప్తు చేపట్టారు. సిఐ సీతారాం పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం అనంతరం మృత దేహాలను వారి బంధువులకు అప్పగించారు.

# గచ్చిబౌలి అత్యాచారం కేసులో నిందితుడు ఆటోడ్రైవర్ అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 16, ప్రభాతవార్త:** సంచలనం స ృష్టించిన గచ్చిబౌలి మహిళ అత్యాచారం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అర్థరాత్రి తన ఆటో ఎక్కిన యువతిపై నిందితుడు అత్యాచారం చేసి తీవ్రంగా గాయపరిచి అక్కడి నుంచి పారిపోయాడు. సిసి కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు నిందితుడిని లింగంపల్లి గోపినగర్‌కు చెందిన ఆటోడ్రైవర్‌గా గుర్తించి మియాపూర్‌లో ఉండగా పోలీసులు అరెస్టు చేశారు. ఘటన వివరాలిలా ఉన్నాయి. నల్గొండ జిల్లా కేతిపల్లి మండలం కోలా పాహడ్‌కు చెందిన జంగం ప్రవీణ్(24) లింగంపల్లి పరిధిలోని గోపినగర్‌లో ఉంటూ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా సోమవారం అర్థరాత్రి 2 గంటల కు లింగంపల్లి చౌరస్తా వద్ద బాధిత యువతి(32) త్రిపుల్‌ఐటి జంక్షన్ వెళ్లేం దుకు ప్రవీణ్ ఆటో (ఎపి23 వి3877) ఎక్కింది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న నిందితుడు ప్రవీణ్ సదరు యువతిని పథకం ప్రకారమే మజీద్‌బండ కమాన్ దాటాక ప్రధాన రహదారి ఫుట్‌పాత్ మీద ఉన్న జీహెచ్‌ఎంసీ అద్దె ఫుట్ స్టాల్ వెనుకకు ఆటోను మళ్లించాడు. అనంతరం వెనుక సీటులో కూర్చున్న బాధిత యువతిపై దాడిచేసి అత్యాచారం చేశాడు. స్థానికులు డయల్ 100కు ఫోన్ చేయడంతో పోలీసుల సహాయంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితురాలు ఫిర్యాదు చేసింది. అనంతరం బాధితురాలిని వైద్యపరీక్షల కోసం కొండాపూర్ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం సాయంత్రం బాధితురాలికి కౌన్సెలింగ్ నిర్వహించి వైద్యపరీక్షలు నిర్వహిం చడంతోపాటు పూర్తి వివరాలు సేకరించారు.

# డిఫాల్టర్లకు ఎట్టి పరిస్థితిల్లో ధాన్యం కేటాయించం

### క్వింటాల్ సన్నాలు మరాడించితే వెలువడేది 58 కిలోల బియ్యం

### క్వింటాల్ దొడ్డు వడ్లకు 67 కిలోల బియ్యం కస్టమ్ మిల్లింగ్‌లో తీసుకొంటాం

### ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** ప్రభుత్వంకు కస్టమ్ మిల్లింగ్ చెల్లించని డిఫాల్టర్ మిల్లర్లకు ఖరీఫ్ సీజన్‌లో ఎట్టి పరిస్థితిలో బియ్యం కేటాయింపులు చేయకూడదని జిల్లాలో అధికారులు అత్యుత్సాహం చూపితే వారి పట్ల కూడా కఠినంగా వ్యవహరిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం అంబెద్కర్ సచివాలయంలో ధాన్యం కొనుగోలుపై ఏర్పాటు చేసిన సబ్ కమిటీ రెండవ సమావేశంలో కీలకమైన నిర్ణయాలు చేశారు. ఈ సమావేశంలో కమిటి సభ్యులైన మంత్రులు తుమ్మలనాగేశ్వరావు, శ్రీధర్‌బాబులు వర్చువల్‌గా సమావేశంలో హాజరై వారు ధాన్యం సేకరణలో అమలు పరిచే విధానాలు కస్టమ్ మిల్లింగ్ ధాన్యం తిరిగి రాబట్టుకోవడానికి డిఫాల్టర్లతో అనుసరించాల్సిన కఠినతరమైన మార్గాలను వివరించారు. కస్టమ్ మిల్లింగ్ బియ్యం ఇవ్వకుండా తప్పించుకుంటున్న డిఫాల్టర్లపై క్రిమినల్ కేసులు, రెవెన్యూ రికవరి చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు.
త్వరిత గతిన బియ్యం ప్రభు త్వానికి అందించాలని దీనికి అధికారులు కూడా తనిఖీలు చేస్తూ వేగం పెంచాలని ఆదేశించారు. సన్నధాన్యం క్వింటాల్ మరాడిస్తే 58కిలోలు బియ్యం వస్తుందని, దొడ్డు ధాన్యం క్వింటాల్‌కు 67 కిలోల ధాన్యం వస్తుందని అంత మొత్తం మాత్రమే మిల్లర్ల నుంచి తీసుకోవాలని సూత్ర పాయంగా నిర్ణయించారు. ఎట్టి పరిస్థితిలో ధాన్యం సగటు నాణ్యతాప్రమాణాలకు అనుగుణంగా లేనివి సేకరించకూడదని వారు తెలిపారు. సన్నాలకు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ చెల్లించాల్సి ఉంటుందని నిధుల కొరతలేదని వారు వివరించారు. గత ప్రభుత్వం ట్రక్‌షీట్ విధానంలో అనుసరించిన లోపభూయిష్ఠ విధానం సరిదిద్దాలని అదే విధంగా ట్రాన్‌సపోర్టు మిల్లింగ్‌చార్జీలు విషయంలో మిల్లర్లు ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకొచ్చారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, రఘునందర్‌రావు, డిఎస్ చౌహన్ జిఎం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ తవ్వకానికి ఆధునిక మిషనరీ

### సొరంగం ద్వారా రూ.200కోట్లు ఆదా ప్రాజెక్టు కోసం రూ. 4,637 కోట్లు విడుదల

### ఎస్‌ఎల్‌బిసి హైలెవెల్ కెనాల్ లైనింగ్‌కు 440కోట్లు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టుకాలువ టన్నెల్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూ.4637కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేశామని 2026డిసెంబర్ నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం జలసౌధలో ఆయన దేవరకొండ, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30టిఎంసిల సమార్థనయంతో ఎస్ఎల్‌బిసి టన్నెల్ రోజుకు 4వేల క్యూసెక్కుల నీటిని అందించగల సామర్థ్యం ఉందని చెప్పారు. ప్రపంచంలోనే మధ్యవర్తిత్వ పర్యవేక్షణలేకుండా నిర్మించిన టన్నెల్‌గా మారుతుందని అన్నారు. మొత్తం 44కి.మి నిడివి కలిగిన టన్నెల్‌లో 9.5కిమి ఇంకా తవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు,. జెపి అసోసియేషన్ ఉయుఎస్‌భాగస్వామనయంతో టన్నెల్ గ్రావిటి ద్వారా నడుస్తుందని దీనివల్ల సంవత్సరంకు రూ.200కోట్లు ఆదా అవుతుందని తెలిపారు,. ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాకు మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఎస్‌ఎల్‌బిసి హై లెవల్ కెనాల్ లైనింగ్ పనులు రూ.440 కోట్ల వ్యయంతో పూర్తి అవుతుందని దీనివల్ల నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. దిండి ప్రాజెక్టు 3.41 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని తెలిపారు. నక్కలగండి త్వరగా పూర్తిచేస్తామనితెలిపారు. బిఆర్‌ఎస్‌హయాంలో చెక్‌డ్యామ్‌లు నిర్మించారని అవి నాణ్యత లేకపోవడంతో దెబ్బతిన్నాయని వాటిపైఐ కుంభకోణంపై విచారణ జరుపుతామని భాధ్యులపై చర్యలు ఉంటాయని తెలిపారు. దేవరకొండలో పలు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు పూర్తి చేసి 47708 ఎకరాలకు నీరు అందిస్తామని తెలిపారు. సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్, దాస్, రాహుల్‌బొజ్జన తదితరులు పాల్గొన్నారు.

# స్టెరిలైట్ కంపెనీతో టి ఫైబర్ ఒప్పందం

### యువతకు శిక్షణ.. ఉపాధికి అవకాశం: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** స్టెరిలైట్ కంపెనీతో టి ఫైబర్ ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ ఒప్పందం వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని వెల్లడించారు. శిక్షణ పొందిన వారు టెలికాం ఇండస్ట్రీలో ఉపాధి దక్కించుకోబోతున్నారని తెలిపారు. నైపుణ్యాల చొరవ విషయంలో ఈ ఒప్పందం తమ ప్రభుత్వం తీసుకున్న మరో ప్రధాన నిర్ణయం అన్నారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫైబర్ కనెక్టివిటీ కోసం రూ.1600కోట్ల తో పాటు చివరి మైల్ స్టోన్ వరకు ఫైబర్ కనెక్టివిటీ అందించేలా అటవీశాఖ నుంచి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియాను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్-బెంగుళూరు మధ్య ఏఐ కారిడార్ నిర్మించబోతున్నామని, యువతకు నైపుణ్యశిక్షణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రభుత్వం దృష్టి సారించిం దన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా, రాష్ట్ర ఖజనా వడ్డీలు కట్టడానికే సరిపోతుందన్నారు.

# మీరా నీతులు చెప్పేది?

### బిఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పలపాలు చేశారు

### మాజీమంత్రి కెటిఆర్ చేసిన విమర్శలపై 'ఎక్స్' వేదికగా సీతక్క కౌంటర్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని, మీరు తొమ్మిదిన్నరేళ్లలో మీరు చేసిన అప్పులకు వడ్డీలకు కట్టడానికి కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితి తీసుకుని వచ్చారని, అప్పుల వారసత్వానికి ఆద్యులే మీరంటూ సీతక్క మాజీ మంత్రి కెటిఆర్‌పై ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ హయాంలో అక్షరాల రూ.7లక్షల కోట్లు అప్పులు చేసాశరని, వాటికి కిస్తీలు, వడ్డీల కోసం ప్రతి రోజు రూ.207కోట్లు చెల్లించాల్సి వస్తుందని, ప్రతినెల సగటున ఆరువేల కోట్ల ప్రజధానాన్ని, మీ అప్పుల కుప్పను కడగడానికే సరిపోతుందన్నారు. అప్పులు చాలవన్నట్లుగా వేల కోట్ల బకాయిలను మీరు చెల్లించలేదని, చేసిన పనులకూ బిల్లులు చెల్లించలేదని, రూ.5000వేల కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు, ఆరోగ్యశ్రీ బకాయిలు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు, సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు, విద్యుత్ సంస్తలకు బకాయిలు, ఆర్‌టిసి బకాయిలు ఇలా ప్రతిశాఖలో వందల కోట్ల బకాయిలు పెట్టి ఇప్పుడు బకాయిస్తే ఎలా అంటూ ప్రశ్నించారు.
ఈ పది నెలల కాలంలో 18వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేసిందని, ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు వంటింటి భారం తగ్గించేందుకు రూ.500లకే గ్యాస్ సిలిండర్, సామాన్యులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు.
తాము ఎన్నో ప్రతిష్టాత్మకమైన పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు. అయినా మీరు అప్పులు, బకాయిలు, హామీల గురించి నీతుల చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని సీతక్క చురకలు అంటించారు.


IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
OS/5326/2023

Between:-
M/s. ICICI Bank Ltd., Having Registered Office at : ICICI Towers, Near Chakli Circle, Old Padra Road, Vadodara- 390007 and having its Corporate Office at ICICI Bank Towers, Bandra Kurla Complex, Bandra (East), Mumbai - 400 051. And amongst others Having its branch office at H. No. 6-2-1012, TGV Mansions, Opp Institution of Engineers, Khairatabad Road, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana- 500004. Rep. by its Authorised Signatory POA Holder Sri. N Chandrasekhar S/o. Nallathambi, Age : 46 Years Occ : Regional Relationship Manager, R/o. Hyderabad. ...Plaintiff

And
SORAPAKA PRAVEEN KUMAR S/o. POCHAIAH SORAPAKA Age :33 years; Occ : Private Service NO 11-3-664/39 GROUND FLOOR SANJEEVAPURAM, PARSIGUTTA, HYDERABAD-500061, Mobile no:8143855553
Also at:
SORAPAKA PRAVEEN KUMAR S/o.POCHAIAH SORAPAKA Age: 33 years; Occ : Private Service C/o. MAKSAT TECHNOLOGIES PVT LTD, NO 1-8-437 438 AND 445 SPLENDID TOWERS, BEGUMPET HYDERABAD-500016 Mobile No: 8143855553
Also at:
SORAPAKA PRAVEEN KUMAR S/o.POCHAIAH SORAPAKA Age : 33 years; Occ : Private Service NO 1-9-1113/27/F/220 NAGAMAYAKUNTA, VIDYA NAGAR, HYDERABAD-500044 Mobile No: 8143855553 ...Defendant/s

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter was posted to 30-10-2024 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10:30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

BY ORDER OF THE HONOURABLE COURT

Sd/-
N. SUDARSHAN, ADCOVATE
H. No: 8-3-322/4/1403
Flat No. 1403, MPM SS Pinnacle Apartment, Near Pillar, No. A-1061,
Ameerpet, Hyderbad-500073


# ఆసిఫాబాద్ జిల్లా హత్య కేసులో 16 మంది నిందితులకు జీవితఖైదు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నాలుగేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో నిందితులుగా వున్న 16 మందికి జిల్లా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు శిక్షతో పాటు లక్షా 49 వేల రూపాయల జరిమానాను విధిస్తూ బుధవారం నాడు తీర్పు ఇచ్చింది. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్ పి జిల్లా ఎస్పి డి.వి శ్రీనివాస రావు మీడియాకు వెల్లడించారు. 2020 ఆగస్టు 19వ తేదీన ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం సింగల్‌గూడ గ్రామానికి చెందిన రాజేశ్వరి అనే మహిళ పనిమీద బయటకు వెళ్లి ఒంటరిగా వస్తుండగా జర్పుల సురేష్ అనే వ్యక్తి ఆమెను అడ్డగించి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె భయపడి కేకలు వేసింది. దీంతో బాధిత మహిళ సోదరుడు అజ్మీర రమేష్, అతని కుమారుడు లోకేష్ ఇతర కుటుంబ సభ్యులు బయటకు రాగా వారిని చూసి సురేష్ పారిపోయాడు.
దీని తరువాత అదే రోజున అజ్మీర రమేష్ పనిమీద బయటకు వెళ్లి సాయంత్రం వేళ ఒంటరిగా ఇంటికి వస్తుండగా అంతకు ముందు అతని సోదరితో అసభ్యంగా ప్రవ ర్తించిన సురేష్ తన కుటుంబ సభ్యులు 15 మందిని వెంట తీసుకుని దారి మధ్యన అడ్డగించి గొడ్డలితో దాడి చేశాడు. ఈ దాడిలో సురేష్ కుటుంబ సభ్యులు 16 మం ది పాల్గొని రమేష్‌ను తీవ్రంగా గాయపరిచి పారిపోయారు. దీని తరువాత తీవ్రంగా గాయపడిన రమేష్‌ను అతని కుటుంబ సభ్యులు గ్రామస్తులు అందించిన సమాచా రంతో వెంటనే మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రమేష్ చనిపోయాడు. కాగా ఈ హత్యపై సమాచారం అందిన వెంటనే పోలీసులు రంగంలో ది గి నిందితులుగా వున్న సురేష్‌తో పాటు సత్యవతి, వసంత్ రావు, తిక్య నాయక్. హరీష్. అరవింద్, నవీన్, ప్రవీణ్ , సంతోష్, ప్రవీణ్ కుమార్. లక్ష్మీ, రజిత, తుకా రం, రవి, రాజు, బిఖ్యా నాయక్‌లను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నిందితులపై హ్యాత్యతో పాటు మారణాయుధాల సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కో ర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ నాలుగేళ్లకు పైగా ఆసిఫాబాద్ సెషన్స్ కోర్టులో సాగింది. దీనిపై న్యాయమూర్తి ఎం.వి రవి బుధవారం నాడు సం చలన తీర్పు ఇచ్చారు. అజ్మీర రమేష్‌ను హత్య చేసిన 16 మంది నిందితులకు జీవిత ఖైదు శిక్షతో పాటు లక్షా 49 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ కేసు లో విచారణాధికారిగా అప్పటి రెబ్బన ఎస్‌ఐ రమేష్ వ్యవహరించగా పిపిగా జగన్‌మోహన్ రావు పోలీసుల తరపున వాదనలు వినిపించారు. ఈ కేసులో వీరితో పాటు కీలకంగా వ్యవహరించిన ఆసిఫాబాద్ డిఎస్‌పి కరుణాకర్, రెబ్బన సిఐ చిట్టిబాబు, ఎస్‌ఐ చంద్రశేఖర్, కోర్టు లైజనింగ్ అధికారిగా వున్న ఏఎస్‌ఐ రాం సింగ్ ఇతర సిబ్బ ందిని జిల్లా ఎస్‌పి డి.వి శ్రీనివాస రావు అభినందించారు. సమాజంలో నేరాలకు కఠిన శిక్షలు తప్పవని, చట్టాన్ని ఎవరు చేతుల్లో తీసుకున్నా ఇలాంటి పరిణామాలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.


పంజాబ్ నేషనల్ బ్యాంకు ...విశ్వాసానికి మరో పేరు! punjab national bank ...the name you can BANK upon!
జోనల్ ఆఫీస్: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-500004.
ఫోన్: Tel-040-24475118 ఈ-మెయిల్: zohydsec@pnb.co.in
టెండర్ నోటీసు
పంజాబ్ నేషనల్ బ్యాంక్, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల (రెగ్యులేషన్) చట్టం, 2005 ప్రకారం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ లైసెన్స్ పొందిన ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల నుండి హైదరాబాద్ జోన్‌లో ఉన్న బ్రాంచ్‌లు / కరెన్సీ చెస్ట్‌ల కోసం క్యాష్ వ్యాన్‌ల సేవలను అందించడానికి టెండర్‌ను ఆహ్వానిస్తుంది. పని అంచనా వ్యయం రూ. 4.23 కోట్లు; EMD: రూ. 8.46 [illegible]
[illegible]

వార్త

సాహిత్యం ఆకస్మాత్తుగా లభించదు. తరగని విశ్వాసం, గట్టి ప్రయత్నం ద్వారానే మనం సాహిత్యాన్ని పొందగలం.

-అబిగైల్ అడమ్స్

# ప్రమాద 'భారం' తగ్గదా?

ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు వందలు కాదు, వేల సంఖ్యలో రోడ్డుప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఎన్నిసమీక్షలు, సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరుగుతున్నాయి. ఏ మాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తాడన్న భరోసా లేదు. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు వికలాంగమో, వీర స్వర్గమో అన్నట్లు దాపురించాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాలు భారీగానే జరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగు లక్షల అరవై ఒక్కవేల రోడ్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాల్లో లక్షాఅరవై ఎనిమిది వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగు లక్షల నలభైమూడువేల మంది గాయపడ్డారు. అంతకుముందు యేడాది 2021తో పోలిస్తే దాదాపు పన్నెండు శాతం ప్రమాదాలు పెరగగా మరణాలు తొమ్మిదిన్నర శాతం పెరిగాయి. గత యేడాది మరింతగా పెరిగి మరణాల సంఖ్య గతంలో ఎన్నడూలేని విధంగా ఎగబాకాయి. 2022లో రహదారి ప్రమాదాలలో జాతీయ రహదారులపైనే ముప్పైమూడు శాతం ప్రమాదాలు జరిగాయి. వాటిలో ముప్పైఆరు శాతం మరణాలు రహదారులపైనే చోటు చేసుకుంటున్నాయి. ఇక 2022లో 72 శాతం రహదారి దుర్ఘటనలు జరగ్గా 70 శాతం వ్యక్తుల మరణాలకు అతివేగమే కారణమయ్యాయని అధ్యయనాలే వెల్లడిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అరవైశాతం వరకు ముప్పైఐదేళ్ల లోపు ఉన్నవారే. ఇక ప్రమాదాలకు గురవుతున్న వాటిల్లో మూడోవంతు ద్విచక్ర వాహనాలే కారణం కావడం, హెల్మెట్లు ధరించకపోవడం వల్ల మరణించేవారే ఎక్కువ మంది ఉంటున్నారు. ఆటోరిక్షాల వల్ల కూడా సంభవిస్తున్న ప్రమాదాల్లో పాతికశాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి యేటా పదిహేనువేల మందికిపైగా మరణిస్తుండగా, అరవైవేల మందికిపైగా గాయపడుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో లక్షాయాభైవేల మంది ప్రాణాలు కోల్పోగా మూడు లక్షల మందికిపైగా క్షతగాత్రులయ్యారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. బుధవారం మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో జరిగిన దుర్ఘటనలో ఏడుగురు మరణించగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఘటనలో మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. ప్రమాదాలకు గురై అసువులు బాసిన వారి శవాలను స్వగ్రామా లకు తీసుకువెళ్లే ఆర్థిక స్తోమత లేక బంధువులు అక్కడి కక్కడే ఖననం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తమ ఆప్తులను కడసారి చూడడానికి నోచుకోని వారు ఎందరో ఉన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే బయటకు వెళ్లిన మనిషి తిరిగి వచ్చేవరకు నమ్మకంలేని పరిస్థితులు దాపురించాయి. పెరుగుతున్న ఈ ప్రమాదాలకు బలైపో తున్న అమాయకుల విషయం పాలకులకు తెలియంది కాదు. వేలాది మందిని పొట్టనపెట్టుకుంటున్న ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదేమో ననిపిస్తున్నది. అధ్యయన కమిటీలు, నివేదికలు పరిశీలించి నిర్దిష్టమైన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసినా అవి అమలుకు నోచుకోవడం లేదు. ఇలా ఎన్నో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నోయేళ్ల నుంచి అటు రాష్ట్ర ప్రభుత్వాలు ఇటు కేంద్రప్రభుత్వం ఈ ప్రమాదాల నివారణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నాయి. దేశస్థాయిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నివారణపై ఉపరితల రవాణా శాఖా మంత్రి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ రోడ్డు భద్రతాట్రాఫిక్ నియంత్రణ బోర్డును జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేస్తూ 2007 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ మేరకు కేంద్ర కేబినెట్ 2010లో జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. రోడ్ల డిజైన్ నిర్మాణ ప్రణాళికలో భద్రతను అంతర్భాగం చేయాలని నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. దీనికితోడు రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇచ్చినవారిని, ప్రమాదానికి గురై రోడ్డుపై కొట్టుమిట్లాడుతున్న వారిని సకాలంలో ఆస్పత్రికి తరలించిన వారికి ప్రోత్సాహకాలుఇవ్వాలని నిర్ణయించారు. వాస్తవంగా 2020 నాటికి రోడ్డు ప్రమాదాల మరణాలు సగానికి తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నా అది సాధ్యం కాదనే వాస్తవాన్ని గ్రహించి లక్ష్యాన్ని 2030 నాటికి పొడిగించింది.అయినా ఆ లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితులు కన్పించడంలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే ఈ ప్రమాదాలు మరింత పెరిగి మృతులు, క్షతగాత్రుల సంఖ్య అందుకోలేనంత స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. ప్రధానంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్ర మార్పులు తేవాలి. మద్యం సేవించి మరణాలకు కారకులైన చోదకులను జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం లాంటి చర్యలు చేపట్టాలి.



నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.

తిరుక్కురళ్



వివేకవంతులతో గడిపిన సమయం మెరుగైనదైనట్లే, మంచి పుస్తకాలతో గడిపిన వయసు మెరుగైనదవుతుంది.

ఆర్థర్ మిల్లర్

# మన రైతులకు 'సాంకేతిక స్వాతంత్ర్యం' వచ్చేదెప్పుడు?

**భారత వ్యవసాయం అంతర్జాతీయ స్థాయికి చేరాలంటే కేంద్రప్రభుత్వం ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశంలో అన్ని పంటలకు, ప్రాంతాల రైతులకు అందచేయాలి. పండించిన పంటలను విదేశాలకు ఎగుమతిచేసేందుకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ప్రణాళికలు తయారు చేయాలి. వ్యవసాయ ఆధార పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం అనుమతులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ఇతర దేశాల్లో భారతీయులు శాస్త్రవేత్తలుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా పారిశ్రామికవేత్తలుగా, ప్రపంచస్థాయికి చేరుకున్నారు. అందరికన్నా ఎక్కువగా కష్టపడి పేరు తెచ్చుకున్నారు. అందరితో పోటీపడగలుగుతున్నారు. రైతులు అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తిలో నాణ్యత సాధించాలంటే అనేక అంశాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉన్నది.**

చెంగల్ రెడ్డి

రైతులు ప్రతినిత్యం సమస్యలను ఎదుర్కొంటూనే ఉన్నారు. రైతులకు స్వతంత్రం వచ్చింది కానీ విముక్తి రాలేదు. వ్యవసాయం ప్రారంభించిన ప్రతి సంవత్సరం పంట ఎదుర్కొనే సమస్యలు రుణాల కొరత,విత్తనాల నాణ్యత, పురుగుమందులు, ఎరువుల ధరలు, సలహా ఇచ్చేవారు లేకపోవడం, కూలీలు అందుబాటులో ఉండకపోవడం, మార్కెట్లో మోసాలు, అధిక ఖర్చులు, తక్కువ ధర ఇవన్నీ చూస్తే రైతుకి తను ఎంత కష్టపడినా అభివృద్ధి లేదు, ఆదాయం లేదనేటువంటి విషయం అర్థమైపోతుంది. దానితో వైరాగ్యం వస్తుంది. బిడ్డలకు ప్రతినిత్యం బోధించేది చదువుకో పట్టణాలకు వెళ్లిపోయి ఉద్యోగం చేసుకోఅని. కారణం గత 30సంవత్సరాలలో ఉత్పత్తి పెరగలేదు. రాజకీయ నాయకులు హామీలు,ఉద్యోగులు వలన కష్టం తగ్గటంలేదు. లాభం కలగటం లేదు. ఎంతకాలం ఇలా కష్టపడాలో అనేటువంటి బాధకు అంతులేకుండా ఉంది.పరిష్కారాలు ఉన్నాయి. కానీ రైతులు సొంతంగా తెలుసుకునే దానికి అవకాశం లేదు.వాళ్లకి సంఘాలులేవు. కేంద్రప్రభుత్వ విధాన లోపాలు, మార్కెట్ మోసాలు, విదేశాల్లో అభివృద్ధి, రైతులకు చెప్పే దిక్కులేదు. దీనివలన రైతులకు ఈ నిరాశనిస్పృహలు ఎక్కువవుతున్నాయి. నీరు, కరెంటు, ఎరువులు, రుణాలు ఇస్తున్నామని పాలకులు చెప్తున్నారు కానీ రైతులెందుకు ఎవరికి లాభం రావడం లేదు. ప్రతి ఐదు సంవత్సరాలకు అప్పులు పెరిగిపోతున్నాయి. రైతు సాధికార సంస్థలైన పంచాయతీరాజ్, నీటికీరువా సంఘాలు, సహకార సంఘాలు మార్కెట్ కమిటీలు అన్నింటిని రాజకీయాలు నిర్వీర్యం చేశాయి. అన్ని రంగాలలో ప్రపంచస్థాయికి చేరిన భారత దేశం వ్యవసాయరంగంలో అట్టడుగున ఉన్నది. భారతదేశంలో 2004లో హెక్టారుకు పత్తి ఉత్పత్తి 446 కిలోలు, 2024లో 470కిలోలు. చైనాలో 2004లో హెక్టారుకి 496 కిలోలు, 2024లో ఉత్పత్తి 1990 కిలోలకు పెరిగినది. మొక్కజొన్న భారతదేశంలో హెక్టారుకు 6100 కిలో, అమెరికాలో 11వేల కిలోలు,సోయాబీన్ మనదేశంలో హెక్టారుకు 1200వేల కిలోలు, బ్రెజిల్ దేశంలో 3600 కిలోలు. అమెరికా, బ్రెజిల్ చైనాలో అధిక ఉత్పత్తికి కారణం కేవలం అధిక ఉత్పత్తి రోగ నిరోధక మార్పిడి విత్తనాలు. అమెరికాలో 2002 సంవత్సరం నుండి మొక్కజొన్న, సోయా, టమాటో, ఆపిల్, బంగాళాదుంప తదితర అనేక పంటల ద్వారా రైతులు లాభాలు పొందగలుగుతున్నారు. భారత ప్రభుత్వం 2007 సంవత్సరం అమెరికా, బ్రెజిల్ దేశాలలో అక్కడి రైతులు పండించిన జన్యుమార్పిడి తిండి పదార్థాలను భారతదేశంలోకి దిగుమతికి అనుమతించింది. భారత ప్రభుత్వం జన్యుమార్పిడి వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందచేయవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వానికి ఉంది. కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం భారత రైతుల అతిముఖ్య సమస్య. వ్యవసాయాన్ని యాంత్రీకరణ చేయడంలో కేంద్రప్రభుత్వం కనీస ఫలితాలను సాధించలేకపోయింది.



అమెరికా, చైనాలో పంటలలో దాదాపు 70 శాతం ప్రాసెసింగ్ చేయగలిగారు. భారత్‌లో ఇది కేవలం ఐదు శాతం మాత్రమే. రైతులు 75 సంవత్సరాల నుంచి పార్లమెంట్‌కు, అసెంబ్లీ, పంచాయితీ ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నారు. ప్రతినిత్యం వాళ్ల ఎదుర్కొనే సమస్యలలో ఎటువంటి మార్పులు లేవు. పంటకు రోగం వస్తే షాపు యజమాని చెప్పినట్లు మందులు కొడతారు. కానీ వ్యవసాయ అధికారి దగ్గరకు వెళ్లి సలహా తీసుకోరు. ఎందుకంటే వాళ్లకు వ్యవసాయ అధికారి మీద నమ్మకం లేదు. దానికి కారణం ఆ వ్యవసాయ అధికారి అందుబాటులో ఉండరు. యాభై సంవత్సరాల క్రితం మార్కెట్ చట్టం చేశారు. యార్డులు కట్టారు కానీ అందులో రైతులకు ప్రమేయం లేదు. రైతులు ఎన్నుకోబడిన మార్కెట్ కమిటీ నడుపుతారు కానీ యాభై సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న పార్టీ నాయకుడిని చైర్మన్‌గా మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమిస్తారు. ప్రతి మార్కెట్ యార్డులో కూరగాయలు పండ్ల విషయంలో 25 నుంచి 30 శాతం కమిషన్లు ఉంటాయి. ధరలను కట్టుబాటు చేస్తారు. ఇది రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు తెలుసు. కానీ ఎవరు దీని విషయం మాట్లాడరు. రైతులకు ఏజెంట్లు చేసే మోసం తెలుసు కానీ అదుపు చేసే శక్తి లేదు. అలాగే పెట్టుబడి ఖర్చులు, విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్, బాడుగ, కూలీలు ప్రతి సంవత్సరం అధికమవుతున్నాయి. ఖర్చుకు తగిన ధర రాదు. ప్రభుత్వం ఆహార ధాన్యాలు, నూనె గింజలు, పప్పుధాన్యాల కనీస మద్దతు ధరలు ప్రకటించింది. కానీ మద్దతు ధరల ప్రకారం వ్యాపారులు, పరిశ్రమలు ఎగుమతిదారులు కచ్చితంగా కొనుగోలు చేయాలని కేంద్రప్రభుత్వం చట్టం చేయలేదు. రైతుల ధరలను ఎక్కువ కానీవ్వకుండా ఎగుమతులను నిలిపివేసి దిగుమతులు చేసి ధరలను అదుపు చేస్తుంది. అభివృద్ధి చెందిన అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో రైతులు పంటల వారి సంఘాలుగా ఏర్పడి ప్రతి సంవత్సరం ఎంత పంట అవసరం. ఆహారానికి, పరిశ్రమలకు, ఎగుమతులకు అని ప్రభుత్వం, వ్యాపారస్తులు, శాస్త్రవేత్తల సలహాల మేరకు నిర్ణయిస్తారు. అధిక పంట పండించకుండా రైతుల భూములు సాగు నిలిపివేయడానికి ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితంగా పంటవారి సంఘాల సలహాల మేరకు నిర్ణయాలు తీసుకుంటారు. భారత వ్యవసాయం అంతర్జాతీయస్థాయికి చేరాలంటే కేంద్రప్రభుత్వం ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశంలో అన్ని పంటలకు, ప్రాంతాల రైతులకు అందచేయాలి. పండించిన పంటలను విదేశాలకు ఎగుమతిచేసేందుకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ప్రణాళికలు తయారు చేయాలి. వ్యవసాయ ఆధార పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం అనుమతులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ఇతర దేశాల్లో భారతీయులు శాస్త్రవేత్తలుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా పారిశ్రామికవేత్తలుగా, ప్రపంచస్థాయికి చేరుకున్నారు. అందరికన్నా ఎక్కువగా కష్టపడి పేరు తెచ్చుకున్నారు. అందరితో పోటీపడగలుగుతున్నారు.రైతులుఅంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తిలో నాణ్యత సాధించాలంటే అనేక అంశాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉన్నది. ●

# పేదరిక అగ్నికి ఆజ్యం పోస్తున్న విపత్తులు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

పేదరికం ఓ బహువ్యాధి లక్షణంగా మారి ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్నది. పేదరికం ఒక ఆర్థిక సమస్య మాత్రమే కాదు, అది ఒక బహుముఖీన సమస్యలతో కూడిన విషవలయం. పేదరికంతో నిరక్షరాస్యత, మానవ హక్కుల ఉల్లంఘన, హింస, దోపిడీల, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, జీవన ప్రమాణాలు, అసురక్షిత గృహవసతులు, పోషకాహార లోపం, ఆరోగ్య అభద్రత, ఆకలిచావులు వంటివి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా 1990 విశ్వజనాభాలో 36 శాతం దారిద్ర్యరేఖ దిగువన ఉండగా, 2018 గణాంకాల ప్రకారం 8 శాతం మాత్రమే ఉన్నారని తేలింది. దక్షిణ ఆసియా, సబ్‌సహారా ఆఫ్రికావాసులు అధికశాతం పేదరికం అనుభవిస్తున్నారని అంచనా. విశ్వవ్యాప్తంగా 55 శాతం జనాభాకు కనీసం ఒక సామాజిక రక్షణతో కూడిన ఆర్థిక చేయూతకు దూరంగా ఉన్నారని తేలింది. 1987లో జోసఫ్ వ్రెసిన్స్కీ చొరవతో ఫ్రాన్స్, పారిస్ నగరంలో పేదరికం, ఆకలి చావులు, హింస, ప్రాణభయం బారినపడిన ప్రపంచ పౌరుల సమస్యలను చర్చించేందుకు ఒక లక్ష మందితో సమావేశం ఏర్పాటు చేయడం, 1992లో ఈ తీవ్ర సమస్యలకు స్పందించిన ఐక్యరాజ్యసమితి 17అక్టోబర్ రోజున ప్రతియేటా 'అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం' పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం 2024 థీమ్‌గా 'శాంతియుత సమ్మిళిత అభివృద్ధికి సామాజిక, వ్యవస్థీకృత దుర్వినియోగాలకు అంతం పలుకుదాం' అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పించుట జరుగుతున్నది. పేదల దుస్థితిని సానుభూతితో ఆకళింపు చేసుకొని, పేదరిక నిర్మూలనకు సదాలోచనలు, క్షేత్రస్థాయి ఆచరణలు చేయడానికి ఈ రోజును పాటించాలని సూచిస్తున్నారు. ఆర్థిక అసమానతలను తగ్గించడం, పేదల బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం ప్రభుత్వాల కనీస బాధ్యత అవుతుంది. 2015లో ఐరాస రూపొందించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 ప్రకారం 2030 నాటికి పేదరికం, ఆకలి లేని ప్రపంచం అవతరించే దిశలో కార్యక్రమాలు రూపొందించాలని మార్గనిర్దేశనం చేస్తున్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకోవడం, వారి గోడును సానుభూతితో ఆలకించడం, పేదరిక నిర్మూలనకు సరైన కార్యాచరణ చేపట్టడం ప్రస్తుత కర్తవ్యంగా ప్రపంచ దేశాలు భావించాలి. పేద పిల్లలకు (బాలురు, బాలికలు) విద్య అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థికాదాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగం తగ్గడం జరుగుతాయి. బాలలకు



ఆర్థిక, పౌర, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక హక్కులను కల్పించడానికి కృషి చేయాలి. ఆహార పదార్థాల ప్రజాపంపిణీ, వైద్యసదుపాయాల కల్పన, సురక్షిత నీరు, పరిసరాల పరిశుభ్రత, గర్భవతులకు పోషకాహారం అందించడం, ఉపాధి కల్పన లాంటి ప్రభుత్వచర్యలు పేదరికాన్ని తగ్గించవచ్చు. అధిక జనాభాగల భారత్‌లో 6.5 శాతం (73 మిలియన్లు)ప్రజలు దారిద్ర్యరేఖ దిగువన ఉన్నారని, గత దశాబ్ద కాలంలో 271 మిలియన్లను పేదరిక ఊబిలోంచి బయటకు తీసుకురావడం జరిగిందని నివేదికలు తెలుపుతున్నాయి. ఇండియాలోని ఒక శాతంగా ఉన్న ధనవంతులే 73 శాతం సంపదను అనుభవిస్తుండగా, 670 మిలియన్ల పేదల ఆదాయం ఒక శాతం మాత్రమే పెరిగిందని అంచనా వేశారు. మనదేశంలో అధిక జనాభా, వ్యవసాయ ఉత్పత్తుల తగ్గుదల, మౌలిక వసతులలేమి, ఆర్థికవృద్ధి రేటు తగ్గడం,ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తక్కువగా ఉండడం, వైద్య ఆరోగ్య వసతుల కొరత, సామాజిక కారణాలు, శ్రమదోపిడీ, వాతావరణ కారకాలు లాంటి సమస్యలతో పేదరికం ప్రబలటం జరుగుతున్నది. భారత ప్రభుత్వం ఐఆర్‌డిపి, జవహర్ రోజ్‌గార్ యోజన, గ్రామీణ గృహవసతి, పనుల కల్పన, వృధాప్య పెన్షన్, అన్నపూర్ణ పథకం, గ్రామీణ ఉపాధి కల్పన, నేషనల్ అర్బన్ లైవ్ లీహుడ్ మిషన్, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజనలాంటి పథకాలతో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలుచేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాలను అందిస్తూ, పలు పథకాలతో పేదరిక నిర్మూలన దిశగా చేయూతను ఇస్తున్నారు. భారతదేశంలో పేదరికం ఫలితంగా శిశుమరణాలు (సాలీనా 1.4 మిలియన్లు), పోషకాహార లోపం (61 మిలియన్లు), బాలకార్మిక దురాచారం (12.5 మిలియన్లు) బాలల అవిద్య (25శాతం)బాల్య వివాహాలు (44.5 శాతం) హెచ్‌ఐవి-ఎయిడ్స్ (2.7మిలియన్లు) లాంటి దుష్పరిణామాలు కలుగుతున్నాయి. ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచితవిద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగా, పేదరికానికి దూరంగా జీవించగలుగుతారు. గత దశాబ్దకాలంలో విపత్తులవల్ల పేదలు అదనంగా143-163మిలియన్లు పెరిగే ప్రమాదంతో పాటుగా మిలియన్ల ప్రజలకు తీవ్ర ఆకలి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలుస్తున్నది. కరోనా విజృంభనతో ఆహార పదార్థాల సరఫరాలో ఆటంకం ఏర్పడటం,ఆహార కొరత ఎదురు కావడం,నిరుద్యోగం పెరగడం, కొనుగోలు సామర్థ్యంతగ్గడం విధిగా జరగడం చూశాం. వాతావరణ ప్రతికూలమార్పులు, విపత్తులు, కరవులు లాంటి ఏ ఉపద్రవం ఎగిసినా పేదలే ముందు తీవ్రంగా ప్రభావితం కావడం సర్వదా సహజంగా జరుగుతున్నది. పేదరిక నిర్మూలనలో ప్రభుత్వాలు,స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజం తమ చేయూతను అందిస్తూ, మానవ హక్కులకు పట్టంకట్టి, ఆకలి చావులు లేని సంతోష తోరణాలు నిండిన భారతాన్ని నిర్మించుకుందాం. ●

# ఆన్‌లైన్ గేమింగ్‌లో కరిగిపోతున్న పిల్లల భవిత

మేకిరి దామోదర్

విస్తృత రూపంలో సమాజమే, సూక్ష్మ రూపంలో బడి. ఆ తరగతి గది రేపటి పరిపూర్ణ వ్యక్తిత్వం గల పౌర సమాజాన్ని తయారు చేసే విజ్ఞాన కర్మాగారం. ఇల్లు-బడి బాల్యానికి బంగారుభవిష్యత్తును అందించే కేంద్రాలు.ఇంట్లో, బడిలో, సమాజంలో ఆధునిక పరికరాల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ఇలా ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం అతిగా చూస్తున్న అమెరికా, స్వీడన్ బాలలు మేధో పరిజ్ఞానంలో వెనుకబడి ఉన్నారు. అలాగే పుస్తక పఠనం మీద అధికంగా ఆధారపడిన ఇటలీ, హంగరీ దేశాల బాలల ప్రజ్ఞ చాలా మెరుగ్గా ఉందంటున్నారు ప్రొఫెసర్ మోనిక రోజన్. నూతన టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. సద్వినియోగం చేసుకోవచ్చు. దుర్వినియోగ మూ చేసుకోవచ్చు. పిల్లలు మొబైల్ ఫోన్ల మాయలో పడి తమ విలువైన కాలాన్ని,సహజ మేధస్సుతో ఆలోచించే స్పృహను కోల్పోతున్నారు. అంతేకాదు?యువత, పెద్దలు, ఆడ, మగ, వృద్ధులు అనే తేడాలేకుండా ఈ ఆధునిక పరికరాల వినియోగం శృతిమించడంతో సమాజం మానసిక సమస్యలతో అనారోగ్యం పాలవుతుంది. పిల్లలను చదువు నుండి కుటుంబం నుండి దూరం చేస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను కట్టడి చేయకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆ తర్వాత 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టే' అవుతుంది.పిల్లలు ఫోన్ ఉంటేనే అన్నం తింటారు. చెప్పిన మాట వింటారు. ఆన్‌లైన్‌లో ఆడుతూనే గంటలకు గంటలు గడిపేస్తుంటారు. లేదంటే ఏడుస్తుంటారు. చివరికి ఆఏడుపు ఆపాలన్నా ఫోనుతోనే సాధ్యం అనే స్థాయికి నేటి పిల్లల పరిస్థితి దిగజారింది. చదువుతో సంబంధం లేకుండా అందరూ దీనిబాధ్యులే, బాధితులే. ఈ ఆధునిక మానసిక దౌర్భాగ్యంతో పిల్లలు సహజమేధస్సుతో ఆలోచించే సృజనాత్మకత, వినూత్నత కోల్పోతున్నారు. పిల్లలు ఫోనేలోకం, ఆన్‌లైన్ ఆట లేనిదే పూట గడువదనేలా తయారయ్యారు. ఆన్‌లైన్ గేములలో తుపాకులతో కాల్చేసే విధ్వంసకరమైనవే ఎక్కువగా ఉంటున్నాయి. కొట్టుకోవడం, చంపుకోవడమే లక్ష్యంగా ఉండే ఆటల మూలంగా ఆ చిన్నారుల మనసులు ప్రతికూల ఆలోచనలతో నిండిపోతున్నాయి. పబ్జీ, బ్లూవెల్ లాంటివైతే మరణాలకు కారణం అవుతున్నాయి. ఇలా ఫోన్లకు బానిసైన పిల్లలసంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. మితిమీరి ఫోన్లకు బానిసలైన వారంతా పెద్దయ్యాక బెట్టింగు, ఇతర చెడువ్యసనాలకు లోనవుతారనే నిపుణుల సూచనలను తల్లిదండ్రులు, ప్రభుత్వాలు పట్టించుకొని తక్షణమే ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారానికి అడ్డుకట్ట వేయాలి. దీనికి బానిసలుగా పిల్లలు, యువకులు, పెద్దలు, వృద్ధులు అనే తేడా లేకుండా ఫోన్ వినియోగం పెరిగిపోయి సమాజం గాడి తప్పుతుంది. చదువుకున్న వారు అనే తేడా లేనేలేదు. ఫోన్ అతిగా వాడడంవల్ల జరిగే దుష్పరిణామాలు తెలిసిన వారు కూడా ఈ ఆన్‌లైన్ గేమింగ్ వేధింపుల నుండిపిల్లల్ని దూరం చేయలేకపోతున్నారు. విపరీతమైన ఫోన్ వాడకంతో రేపటి భావితరం 'మానసిక, శారీరక సమస్యల పౌర సమాజం'గా పరిణమించనుంది.ఇలా పిల్లల భవిష్యత్తుతో ఆటాడేస్తున్న ఆన్‌లైన్ గేమ్‌లను సమూలంగా కట్టడి చేయాలి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణపై అధ్యయనం చేసి పొంచి ఉన్న తీవ్ర పరిణామాలనుండి బయటపడేయడానికి మన దేశంలోని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఒక అధికారిక కమిటీని నియమించింది.ఈ కమిటీలో సభ్యులుగా ప్రభుత్వ విశ్రాంత ఐఎఎస్, ఐపిఎస్, ప్రొఫెసర్లను నియమించింది. తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ ఆథారిటీ ఈ సంస్థ దీని ప్రభావం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని రాష్ట్రాన్ని అప్రమత్తం చేసింది. కట్టడిచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. దీని ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ వ్యవస్థను నిషేధించినట్లు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా ఈ సంస్థ చేసిన ప్రాథమిక సర్వేలో పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న దాదాపు రెండులక్షల మంది విద్యార్థులపై సర్వేనిర్వహించగా వారిలో 20 శాతం మంది ఆన్‌లైన్ గేములకు, సామాజిక మాధ్యమాలకు బానిసలు అయ్యారని తెలిసింది. సర్వేకోసం పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, యాజమాన్యాల సహకారం తీసుకున్నారు.ఆన్‌లైన్ గేములు ఎక్కువగా ఆడుతున్న విద్యార్థులకు కంటిచూపు సమస్యలు వచ్చాయని 67 శాతం మంది ఉపాధ్యాయులు చెప్పారు. బానిసైన విద్యార్థుల తెలివితేటలు, చురుగ్గా ఆలోచించడం బాగా తగ్గిందని 74శాతం మంది వెల్లడించారు. ఈ అధికారులు నిర్వహించిన సర్వేలో ప్రత్యేకించి ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం విద్యార్థుల్లో గతఐదుయేళ్లుగా ఎక్కువవుతూ వస్తోందని, ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులో లేకపోతే పిల్లల మానసిక స్థితి ఆందోళనకరంగా మారుతుందని చెప్తున్నారు. విద్యార్థుల్లో ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం విచ్చలవిడిగా పెరిగిపోతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. వారి ప్రస్తుత దినచర్యపై ప్రత్యేక పర్యవేక్షణ చాలా అవసరం. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు వచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టాల్సి ఉంది.విద్యార్థులకు మంచిఅలవాట్లు అలవడేలామనస్తత్వ శాస్త్ర నిపుణులు, మానసిక వైద్యుల సహాయాన్ని తీసుకొని కౌన్సిలింగ్ చేయించాల్సిన అవసరం ఎంతో ఉంది. మన రాష్ట్రంలో అనుమతిలేని ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను రద్దు లేదానియంత్రించాలి. ప్రభుత్వం ఆమోదించిన గేమ్‌లేమార్కెట్లోకి వచ్చేలా చూడాలి. ఎక్కడైనా అతిక్రమించినట్లు కనిపిస్తే వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ సమస్యలు, ఆన్‌లైన్ వ్యాపారాలమూలంగా రాష్ట్రంలో దేశంలో పిల్లలు,యువత ప్రాణాలు కోల్పోతున్న దుష్పరిణామాలను చూస్తున్నాం. ఈ పెనుముప్పు నుంచిబాల్యాన్ని కాపాడుకోవడం కోసం చైనా, జపాన్ తరహాలో తక్షణమే స్పందించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమష్టి బాధ్యతతో వెంటనే నియంత్రణా చర్యలుచేపట్టాలి. విద్యార్థుల మానసిక భద్రత, భరోసా కోసం తల్లిదండ్రులు, ప్రభుత్వాలు సామాజిక మానసిక నిపుణుల సూచనలు పాటిస్తూ రేపటి ఆరోగ్యవంతమైన సమాజం కోసం నేటి పిల్లల్లో ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతోఉంది. ●

# ప్రజావాక్కు



## కెనడాతో భగ్గుమన్న దౌత్యం

సిక్కు వేర్పాటువాది, ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌హత్యోదంతం తాజాపరిణామాలు ఒక్కసారి భారత్, కెనడా దౌత్య సంబంధాల్లో మంటలు రాజేశాయి. నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ పేరు చేర్చడంతో భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి అందుకు నిరసనగా ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను బహిష్కరించి అక్టోబర్ 19లోపు దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. కెనడాలో ప్రవాస భారతీయులపై తరచుగా దాడులు జరుగుతున్నాయి.అక్కడి హిందూ ఆలయాలను ధ్వంసం చేస్తున్నారు. ఈ చర్యలపై స్పష్టమైన ఆధారాలతో భారత్ ఫిర్యాదు చేస్తున్నా ఖలిస్తాన్ తీవ్రవాదుల రాజకీయ మద్దతున్న కెనడా ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకునేందుకు నిరాకరిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రుజువు కాని నేరానికి శిక్ష

వేరే దేశాలలో ఏమోకాని మనదేశంలో మాత్రం నేరం చేశారనేనెపంతో ముందుగా జైళ్లలోవేస్తారు. ఆ తరువాత పనిని కోర్టులు ఏళ్ల తరబడి వాయిదాల మీద వాయిదాల వేసుకుంటూ వచ్చి ఎప్పటికో తీర్పులు చెబుతాయి. చిన్న నేరానికి ఏ రెండేళ్ల శిక్ష పడిందనుకుందాం. కానీ అప్పటికే ఎన్నో ఏళ్లు కారాగారవాస శిక్షను అనుభవిస్తాడు. ప్రొఫెసర్ సాయిబాబా విషయంలో ఇదే జరిగింది. పదేళ్ల కారాగారశిక్షను అనుభవించాక నిర్దోషిగా కోర్టువారు విడిచి పెట్టారు.న్యాయం చెప్పడానికింత జాప్యమా! ఈ సూత్రాలు న్యాయస్థానాలకు, ప్రభుత్వాలకు తెలియనివి కాదు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## కక్షసాధింపు తగని పని

తప్పు చేసినవారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలి. కఠినంగ శిక్షించాలి. అంతేకాని తమకు గిట్టని వారు పదవిలో ఉన్నారనే కోపంతో ఏ తప్పు చేయకపోయినా వారిపైదర్యాప్తు సంస్థలని ఉసిగొల్పడం విచారణల పేరిట వేధించడం, నెలల తరబడి జైళ్లలో ఉంచటం, ప్రజల నుంచి దూరం చేయడం సరికాదు. ఇంత చేసి వీరు సాధించింది ఏంటి?

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఎంఎంటిఎస్‌ల సంఖ్యను పెంచాలి

సామాన్యులకు అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గం ఎంఎంటిఎస్. ట్రాఫిక్ సమస్యలకు చెక్‌పెట్టే ఈ రైళ్లు నగర ప్రజల జీవితంలో భాగం అయ్యాయి. మరి అంతటి గొప్ప రవాణా వ్యవస్థను రైల్వే అధికారులు తగ్గించడం భావ్యం కాదు. నిత్యం నగరంలో ఎందరో ఉద్యోగులు చాలా సౌకర్యంగా చవకగా ఉండే ఈ ఎంఎంటిఎస్‌లను వినియోగిస్తున్నారు. అటువంటి తరుణంలో వీటి రవాణా కుదించడం సరైన వేళకు రాకపోవడం నగర ప్రయాణికులకు ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. ముఖ్యంగా మహిళలకు ఎంతో భద్రతాపరంగా అందుబాటులో ఉన్న ఈ రైళ్ల సంఖ్యను పెంపొందించాలి. అందుకు కొంత మేర ఛార్జీలు పెంచినా ప్రయాణీకులకు పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ రెండు దశాబ్దాలుగా వీటిపై ఆధారపడిన నగర ప్రయాణికులకు మరింత చేరువ అయ్యేలా చూడాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## భయపెడుతున్న రోడ్డు ప్రమాదాలు

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య భయం గొలిపే స్థాయిలో పెరిగిపోతోంది. ఏ వార్తాపత్రికలను తిరగేసినా భయంకరమైన రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో మృత్యువాతకు గురైన అభాగ్యుల ఫొటోలు ప్రతిరోజూ పత్రికలలో దర్శనమిస్తాయి. వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయాయి. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారుకావడం, ట్రాఫిక్ నిబంధనలను కనీసం పాటించకపోవడం, మితిమీరిన వేగం, కాలం చెల్లిన వాహనాలు,పరిమితికి మించిన లోడ్ పరుగులు తీసే లారీలు, ట్యాంకర్లు రోడ్డు ప్రమాణాలకు నేపథ్యంగా నిలుస్తున్నాయన్నది వాస్తవం. దీనికితోడు ఇటీవల కాలంలో సెల్ రైడింగ్ విపరీతంగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

## అధ్వాన్నంగా మారిన జాతీయ రహదారి

హన్మకొండ జిల్లా నుండి మంచిర్యాల వరకు గల జాతీయ రహదారి గోతుల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తాయి. ఇసుక లారీలు కూడా ప్రయాణించడం వల్ల రోడ్డు కంకర తేలి పెద్ద పెద్ద గోతులు ఏర్పడి రోజుకు అనేక ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ ఉన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని మనవి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com




బుధవారం తమిళనాడులో కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమైన దృశ్యం

# వరద ముంపులో తమిళనాడు

## చెన్నై, మరో పది జిల్లాల్లో కుండపోత

### స్తంభించిన జనజీవనం, రవాణాకు అంతరాయం

### పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు మూసివేత

**చెన్నై, అక్టోబరు16:** చెన్నైలో కుండపోత వర్షం కురిసింది. వీధులన్ని నదుల్లా, వాడలన్నీ చెరువుల్లా మారాయి. దీంతో జనజీవనం స్తంభించింది. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు మూసివేసారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా రాజధాని నగరం చెన్నై సహా నాలుగు జిల్లాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. నాలుగు జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. తిరువళ్లూరు, చెంగల్పట్టు, కాంచీపురం జిల్లాల్లో చల్లటి గాలులతో వాన జల్లులు ప్రారంభమయ్యాయి. సౌత్ చెన్నై, సెంట్రల్ చెన్నై, నార్త్ చెన్నై తదితర ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిశాయి.

ముఖ్యంగా మెట్రోరైలు మార్గం పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పరిస్థితి అధ్వా న్నంగా మారింది. ఆ ప్రాంతాల్లో వర్షపునీరంతా వరదలా ప్రవహించడంతో వాహనాల రాకపో కలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోయం బేడు మెట్రో ఫ్లైఓవర్ దిగువ పూందమల్లి రహదారి వైపు వర్షపు నీరు వరదలా ప్రవహించడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలు, పార్యరిస్ కార్నర్ వైపు వెళ్లే వాహనాలు నత్తనడకన నడిచాయి. పురుషవాక్కం రిథర్డన్ రోడ్డులో వర్షపు నీరు పొంగి ప్రవహించింది. అయనావరం నూర్‌హోటల్ బస్టాపు నుంచి సిగ్నల్ వరకు సుమారు వంద మీటర్ల వరకు అడుగు మేర వర్షపు నీరు ప్రవహించడంతో వాహనాలన్నీ నత్తనడకన నడిచాయి. అయనా వరం ఇఎస్‌ఐ ఆసుపత్రివద్ద వర్షపునీరు వెళ్లేందుకు సరైన మార్గం లేక ఆ ప్రాంతం చెరువును తలపించింది. పురుషవాక్కం పాత మోక్షం థియేటర్ వద్ద వాననీటితో మురుగునీరు కూడా కలవటంతో దుర్వాసన వెదజల్లింది. దీంతో పాదచారులు కూడా ఆ మార్గంలో నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దాస్ ప్రకాష్ బస్టాప్ వద్ద రహదారి పూర్తిగా కనిపించనంతగా వర్షపు నీరు పొంగి ప్రవహించింది. నగరానికి వాణిజ్య కేంద్రమైన టినగర్‌లోనూ రహదారులన్నీ జలమయమయ్యాయి. అక్కడి రాష్ట్ర చలనచిత్ర కార్మిక సంఘం భవన ప్రాంతం టినగర్ బస్‌స్టేషన్ చుట్టూ మోకాలిలోతున వర్షపునీరు ప్రవహించింది. రహదారుల్లో వర్షపు నీటిలో వందలాది వాహనాలు నీరు చేరి కదలకుండా మొరాయించాయి.

నగరంలోని యాభైకి పైగా ప్రధాన రహదారులలో చెరువును తలపించేవిధంగా వర్షపు నీరు వరదలా ప్రవహించాయి. పెన ుగాలులకు కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలాయి. అగ్నిమాపక సిబ్బంది, విపత్తుల నిర్వహణ బృందం, పోలీసులు కూలిన చెట్లను తొల గించారు. భారీ వర్షాలకు సబ్‌వేలలోనూ వర్షపు నీరు పొంగి ప్రవహించింది. ఆ మార్గంలో వెళ్లాల్సి న వాహనాలను మరోదారికి మళ్లించారు. ఇక నగరంలో 20కి పైగా సబ్‌వేలలో చేరిన వర్షపు నీటిని భారీ మోటార్ల ద్వారా తొల గించారు. తాంబరం, ఆవడి పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పల్లపు ప్రాంతాలన్నీ దీవుల్లా మారాయి. ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.



బుధవారం శ్రీనగర్‌లో ఒమర్ ప్రమాణ స్వీకారానికి హాజరైన రాహుల్, ప్రియాంకతో ఫరూఖ్ అబ్దుల్లా

### జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్‌అబ్దుల్లాకు

## ప్రధాని మోడీ శుభాకాంక్షలు



**శ్రీనగర్, అక్టోబరు 16:** జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ప్రధాని నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పటి జమ్మూకాశ్మీర్ రాష్ట్రం జమ్మూకాశ్మీర్, లడఖ్‌లుగా రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడిపోయిన చాలా రోజుల తర్వాత తొలిసారి జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఘన విజయం సాధించడంతో.. ఆ పార్టీ అగ్రనేత ముఖ్యమంత్రి అయ్యారు. దాంతో కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకాశ్మీర్‌కు తొలి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా గుర్తింపు పొందారు. జమ్మూకాశ్మీర్ ప్రాంతానికి బుధవారం తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జమ్మూకాశ్మీర్ ప్రాంత అభివృద్ధికోసం తాము ఒమర్ అబ్దుల్లా సర్కారుతో కలిసి పనిచేస్తామని చెప్పారు. కాగా ఒమర్ అబ్దుల్లా బుధవారం మధ్యాహ్నం జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సక్సేనా ఆయన చేత ప్రమాణం చేయించారు.

శ్రీనగర్‌లోని షేర్-ఇ-కాశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వారిలో కాంగ్రెస్‌అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, యుపి మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు. కాగా ప్రమాణస్వీకారానికి ముందు ఒమర్ అబ్దుల్లా కూడా జమ్మూకాశ్మీర్ అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తానని చెప్పారు.

## పెట్రోల్ ట్యాంక్ పేలి 90 మందికి పైగా మృతి



**అబుజా, అక్టోబర్ 16:** నైజీరియాలో ఘోర ప్రమాదం జరిగింది. పెట్రోల్ ట్యాంక్ పేలటంతో 90 మందికి పైగా మృతి చెందిన దుర్ఘటన చోటు చేసుకుంది. జిగావా రాష్ట్రంలోని మజియా పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి 12:30 గంటలకు కనో నుంచి బయలుదేరిన ఒక పెట్రోల్ ట్యాంకర్ ప్రమాదానికి గురైంది. ట్యాంకర్‌పై డ్రైవర్ నియంత్రణ కోల్పోవటంతో హైవేపై బోల్తా పడింది. ఇది తెలిసి కొందరు స్థానికులు ఇంధనం కోసం ట్యాంకర్ దగ్గరకు వెళ్లి, పెట్రోల్ తీసుకుంటుండగానే పెద్ద ఎత్తున మంటలు వ్యాపించటంతో, ఒక్కసారిగా ట్యాంకర్ పేలిపోయింది. ప్రమాదంలో 94 మంది మృతిచెందారని స్థానిక పోలీసులు తెలిపారు. సుమారు 50మంది వరకు గాయపడ్డారు. మృతులసంఖ్య పెరగవచ్చని సమాచారం.

# పాక్ ప్రభుత్వానికి జైశంకర్ చురకలు



**ఇస్లామాబాద్, అక్టోబరు 16:** పాకిస్థాన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ)లో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగిస్తూ, పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి మాట్లాడి, విమర్శలు కురిపించారు. భారత్, పాక్‌ల మధ్య సంబంధాల వైఫల్యం గురించి ఆత్మపరిశీలన చేసుకోమని, విశ్వాసం, తోడ్పాటు, మైత్రి వంటివి మృగ్యమైతే, పొరుగువారికి దూరమవుతారని వ్యాఖ్యలు చేశారు. "సరిహద్దు ప్రాంతాల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటువాద కార్యకలాపాలు ఉండటం వల్ల ఇరు దేశాలకు వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు ఎటువంటి అవకాశం ఉండదు" అని జైశంకర్ పేర్కొన్నారు. ఆయన తన ప్రసంగంలో ఎక్కడా పాకిస్థాన్ పేరును సూటిగా ప్రస్తావించలేదు. సమావేశం పూర్తయిన వెంటనే జైశంకర్ ట్విటర్ వేదికగా ఇలా పోస్టు చేశారు. "ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్‌సిఓ సదస్సులో మనదేశ ప్రకటనను వినిపించాను. అలజడులతో నిండి ఉన్న ప్రపంచంలో మనం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నాం. అందుకు దీటుగా ఎస్‌సిఓ స్పందన ఉండాలి" అని మాట్లాడుతూ, మరిన్ని అంశాలను గురించి ప్రస్తావించారు. 2019లో పుల్వామాలో సిఆర్‌పిఎఫ్ జవాన్లతో ఉన్న కాన్వాయ్‌పై ఉగ్రమూకల దాడి జరిగింది. అప్పటి ఆ దుర్ఘటనలో 40 మంది వీర జవాన్లు మరణించగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా క్షతగాత్రులైనారు.

ఇందుకు ప్రతిగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహమ్మద్ ఉగ్రస్థావరాలపై వైమానిక దాడులు జరిపి, బాంబులు కురిపించింది. దీంతో ఉగ్రవాదాన్ని ఎన్నడూ సహించేదే లేదని పాక్‌తో సహా ప్రపంచదేశాలన్నిటికీ భారత్ గట్టిగానే సమాధానం చెప్పింది. తర్వాత నుంచి ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. కాగా, ఎస్‌సిఓ సదస్సుకు హాజరైన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. అనంతరం జైశంకర్, షెహబాజ్ షరీఫ్‌లు కరచాలనం చేసుకొని కొంత సమయం సంభాషించారు. జైశంకర్ నాయకత్వంలో భారత బృందం ఎస్‌సిఓ సదస్సుకు హాజరైంది. పాకిస్తాన్‌లో భారత విదేశీవ్యవహారాల శాఖ మంత్రి పర్యటించటం తొమ్మిదేళ్ల తర్వాత ఇదే మొదటిసారి. గతంలో 2015 డిసెంబర్‌లో ఆనాటి విదేశీవ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్తాన్‌లో పర్యటన చేశారు.

## జమ్మూకాశ్మీర్‌లో భారీ అగ్నిప్రమాదం

### 68 ఇళ్లు దగ్ధం

**శ్రీనగర్, అక్టోబరు 16:** జమ్ముకశ్మీర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఒక గ్రామంలో సుమారు 68 ఇళ్లు దగ్ధమయ్యాయి. ఇళ్లు కాలిపోవడంతో నివాసితులు రోడ్డు పాలయ్యారు. స్పందించిన అధికారులు బాధితులకు తాత్కాలిక ఏర్పాటు చేశారు. కిష్త్వార్‌లోని ముల్వార్వాన్ గ్రామంలో మంటు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో 68ఇళ్లు కాలిపోయాయి. దీంతో వందలాది మంది నిర్వాసితులు కట్టుబట్టలతో మిగిలారు. చలి వాతావరణం నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఇళ్లు కోల్పోయిన బాధితులు కోరారు. కాగా, సమాచారం తెలుసుకున్న అధికారులు స్పందించారు. అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన వారికి తాత్కాలిక టెంట్లలో ఆశ్రయం కల్పించారు. బాధిత కుటుంబాలకు ఆహారం, దుస్తులు, వైద్య, సహాయక సామగ్రిని అందించినట్లు కిష్త్వార్ డిప్యూటీ కమిషనర్ రాజేష్‌కుమార్ తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే విపత్తు నిర్వహణ బృందాలను సంఘటనా స్థలానికి పంపినట్లుచెప్పారు. మరోవైపు అగ్ని ప్రమాదంలో 40 ఇళ్లు దెబ్బతిన్నట్లు మొదట తెలిసిందని, అయితే మొత్తం 68 ఇళ్లు కాలిపోయాయని చెప్పారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంతోపాటు పునరావాసాన్ని కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.

## యుపీలో కోర్టు విచారణకు హాజరైన అసదుద్దీన్ ఒవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు16:** ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసి ఉత్తరప్రదేశ్‌లో విచారణకు హాజరయ్యారు. 2022 ఫిబ్రవరి 3న యుపి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జరిగిన కాల్పుల ఘటనపై హాపూర్ కోర్టులో జరిగిన విచారణకు అసదుద్దీన్ హాజరయ్యారు. ఒవైసి కోర్టుకు హాజరైన సందర్భంగా కోర్టు పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు పూర్వపరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలప్రచారం ముగించుకుని తిరిగి హైదరాబాద్ వచ్చేందుకని ఢిల్లీకి బయల్దేరిన ఎంఐఎం పార్టీ చీఫ్ అసదుద్దీన్‌పై దండగులు కాల్పులు జరిపారు. దుండగులు తన కారుపై మూడు నుంచి నాలుగు రౌండ్ల కాల్పులకు పాల్పడినట్లు అసదుద్దీన్ ఒవైసీ అప్పట్లో మీడియాకు వెల్లడించారు. కాగా అసదుద్దీన్ వాహనంపై కాలులు జరిపిన ఇద్దరు వ్యక్తులకు బెయిల్ మంజూరు చేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను గతంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ హాపూర్ కోర్టులో కొనసాగుతుంది.

# ఒమర్ అబ్దుల్లా కొలువులో ఒకే మహిళా మంత్రి



### గతంలో ఆమెపై 20 సార్లు హత్యాయత్నం

**శ్రీనగర్, అక్టోబర్ 16:** కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నేషనల్ కాన్ఫరెన్స్ లీడర్ ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయగా ఆయనతోపాటు ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ. సకీనా దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్‌డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజారిటీతో గెలుపు దక్కించుకున్నారు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె నేషనల్ కాన్ఫరెన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె తండ్రి వలీ మోహమ్మద్ ఈటూ. పార్టీలో కీలకంగా వ్యవహరించారు. జమ్మూకశ్మీర్‌అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన 1994లో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత తండ్రి వారసత్వాన్ని అందుకుని ముందుకు సాగుతోన్న ఆమె సోదరుడిని 2001లో ఉగ్రవాదులు బలిగొన్నారు. అప్పుడు ఆమె వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తండ్రి, సోదరుడి మరణాలతో వెనకడుగు వేయని ఆమె రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆమెపై కూడా 20 సార్లకు పైగా హత్యాయత్నాలు జరిగాయి. వాటన్నింటిని దాటుకుని జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించారు. పర్యాటకశాఖ, విద్యాశాఖ సహాయమంత్రిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు సామాజిక సంక్షేమ మంత్రిగా ఉన్నారు. 53 ఏళ్ల వయసులో తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాదరణ ఉన్న అతి కొద్దిమంది మహిళా నేతల్లో ఈమె ఒకరు. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. జమ్మూలోని నౌషేరా నుంచి ఎన్నికైన సురిందర్ చౌధరి ఈ రోజు డిప్యూటీ సిఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూప్రాంతం ప్రజల గళాన్ని వినిపించేందుకు ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ముఖ్యమంత్రి ఒమర్‌అబ్దుల్లా వెల్లడించారు. ఈ ప్రభుత్వంలో తమకు ప్రాతినిధ్యం వహించేవారు లేరని జమ్మూప్రజలు బాధపడాల్సి న పనిలేదు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారు అని సిఎం అన్నారు.

### వాయు కాలుష్యం:

### పంజాబ్, హర్యానా ప్రభుత్వాలపై

# సుప్రీం కోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** ఢిల్లీ, ఎన్సీ ఆర్ ప్రాంతాల్లో క్షీణిస్తున్న వాయు కాలుష్యం కేసులో పంజాబ్, హర్యానా ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాల దహనం సమస్యను పరిష్కరించేందుకు ఆ రాష్ట్రాలు ఎలాంటి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడింది. ఈ మేరకు పంజాబ్, హర్యానా రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు సమన్లు జారీ చేసింది. అక్టోబరు 23న వ్యక్తిగతంగా హాజరై పరిస్థితిని విచారించాలని సర్వోన్నత న్యాయస్థానం తమ ఆదేశాల్లో పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ అభయ్ అసానుద్దీన్ అమానుల్లా, ఆగస్టిన్ జార్జ్ మాషిస్‌లతో కూడిన ధర్మాసనం దేశాలు ఇచ్చింది. కాలుష్య నిరోధక చట్టాలను ఉల్లంఘించిన వ్యక్తులను విచారించాలంటూ జూన్ 2021న తాము జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని రెండు రాష్ట్రాలపై మండిపడింది. తమ ఉత్తర్వులను పాటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించింది. కాగా దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి శీతాకాలం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాల దహనమే ప్రధాన కారణంగా మారుతోంది. దీనిపై కొంతకాలంగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. అనేకసార్లు చట్టాన్ని ఉల్లంఘించిన నేపథ్యంలో పంజాబ్ ప్రభుత్వం తనను తాను నిస్స హాయతగా ప్రకటించుకోవాలని కోర్టు చీవాట్లు పెట్టింది. ఇక మేము ఏం చేయలేము మేము నిస్స హాయులమని వారిని వారే ప్రకటించుకోనివ్వండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

అయితే పంజాబ్, హర్యానా రెండూ గత మూడు సంవత్స రాలుగా చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై, ముఖ్యంగా పంట వ్యర్థాలను కాల్చే రైతులపై చర్యలు తీసుకోలేదని, కేవలం నామ మాత్రపు జరిమానాలు మాత్రమే విధించాయని కోర్టు పేర్కొంది. ఢిల్లీ, ఎన్సీ ఆర్ పరిధిలో వాయు నాణ్యతను పర్యవేక్షించి, నియంత్రించాల్సి న కేంద్ర ప్రభుత్వ ప్యానెల్ ఎయిర్ క్వాలిటీ మెనేజ్‌మెంట్ కమిషన్‌పై కూడా తీవ్రంగా విరుచుకుపడింది. పంట వ్యర్థాల కాల్చివేతను నియంత్రించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారని సిఎక్యూఎంను సుప్రీం అడిగింది. ఇదేమీ రాజకీయ అంశం కాదని పేర్కొంది. ఉల్లంఘనల కట్టడిలో విఫలమైనందుకుగాను పంజాబ్, హర్యానా ప్రభుత్వ అధికారులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం ముగ్గురు సజీవదహనం

**ముంబై, అక్టోబరు 16:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఘోర అగ్రిప్రమాదం సంభవించింది. లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఓ నివాస భవనంలో మంటలు చెలరేగి ముగ్గురు మృత్యువాత పడ్డారు. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అంధేరి ప్రాంతంలోని లోఖండ్‌వాలా కాంప్లెక్స్ వద్ద 4వ క్రాస్‌రోడ్డులో ఉన్న 14 అంతస్తుల రియా ప్యాలెస్‌లో బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. భవనంలోని 10వ అంతస్తులో మంటలు వ్యాపించాయి. స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు సజీవ దహనం కాగా.. పలువురికి తీవ్ర గాయాలైనట్లు అధికారులు తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో ఐసిస్ జెండాలతో విద్యార్థుల భారీ ర్యాలీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం అయ్యాక అక్కడి పరిస్థితులు రోజు రోజుకూ దిగజారుతున్నాయి. నిత్యం హిందువులతో పాటు మైనారిటీ వర్గాలపై దాడులుజరగడం, ప్రార్థనా స్థలాలను ధ్వంసంచేయడం, తమకు గిట్టని రాజకీయ నాయకుల ఇళ్లు, ఆస్తు లను తగులపెట్టడం, అడ్డువచ్చినవారిని చంపేయడం వంటివి నిత్యకృత్యమవడం తెలిసిందే. దీనిపై భారత్‌లో అనేక వర్గాలు తమ ఆందోళనను వ్యక్తంచేయగా అలాంటిదేమి లేదని అక్కడి తాత్కాలిక సర్కారు బుకాయిస్తున్న తరుణంలో బుధవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వందలసంఖ్యలో విద్యార్థులు ఐసిస్ జెండాలు పట్టుకుని భారత్‌లో నిషేధించబడ్డ హిజ్బుత్ తెహ్రీర్ అనే ఉగ్రవాద సంస్థ ఆధ్వర్యంలో ఖలిపా రాజ్యం కోసం నినాదాలు చేయడం సంచలనం రేపింది. భారత్‌లో హిందు మత గురువు మహమ్మద్ ప్రవక్తను అవమాన పరిచాడని, దీనిపై విచారించి, సదరు నాయకుడిని బంగ్లాలోనే శిక్షించాలని ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు పదే పదే నినదించారు.

ఈ సంస్థపై బంగ్లాదేశ్‌లోనూ నిషేధం వుండగా దీనిని ఎత్తివేయాలని దాని నాయకుడు మహఫుజ్‌ఆలం దేశ తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌ను కోరసాగాడు. ఈ ర్యా లీలో బంగ్లాదేశ్‌లో పేరుగాంచిన యూనివర్సిటీల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. బంగ్లాదేశ్‌లో వెంటనే ఖలిపా రాజ్యం స్థాపించాలని వారు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం అనంతరం, ఆమె భారత్‌కు వలప వచ్చాక ఆ దేశంలో జైళ్లలో వున్న కరుడుగట్టిన వేలాది మంది ఉగ్రవాదులను తాత్కాలిక సర్కారు క్షమాభిక్ష పేరుతో విడుదల చేయడం ఉగ్రవాద సంస్థలకు కొత్తఊపిరులు వచ్చినట్లయ్యింది. ఇలా బయటకు వచ్చిన ఉగ్రవాదులు విద్యార్థులతో కలిసి బుధవారం నాడు రాజధాని ఢాకాలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వారు ఐసిస్ జెండాలను చేతబూనడంతో పాటు ఖలిపా రాజ్యం కావాలని నినాదాలు చేశారు. ఈర్యాలీని పోలీసులు అడ్డుకోక పోవడం అక్కడి శాంతికాముకులను, ప్రజాస్వామ్యవాదులను తీవ్రంగా కలచి వేసింది. బంగ్లాదేశ్‌లో నెలకొంటున్న పరిణామాలు ఆ దేశాన్ని మరో ఆఫ్ఘనిస్తాన్ వైపు తీసుకు వెళుతున్నాయని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. కాగా ఈ పరిణామాల నేపథ్యంలో బంగ్లాదేశ్...భారత్ సరిహద్దుల వద్ద భద్రతా బలగాలు నిరంతరం అప్రమత్తంగా వుండసాగారు. బంగ్లాదేశ్‌కు భారత్‌కు మధ్య 1600 కిలోమీటర్లకు పైగా సుదీర్ఘ సరిహద్దు వుంది. సరి హద్దుల నుంచి ఎవరుభారత్‌లోకి అక్రమంగారాకుండా చూసేందుకు సరిహద్దు భద్రతా బలగాలు 24 గంటలు పహారా కాస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో వున్న చెక్ పోస్టులవద్ద రాకపోకల కోసంవుండే మార్గాలవద్ద కూడా అనుమతులు వున్న వారినే అనుమతిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం తరువాత వేల సం ఖ్యలో హిందువులు, మైనారిటీలు భారత్‌లో ఆశ్రయం కోరుతుండడం విదితమే.

## లెబనాన్‌లో హెజ్‌బొల్లా ఉగ్రవాదుల భూగర్భ సొరంగాలు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఇజ్రాయెల్‌పై వరుసగా దాడులు చేస్తున్న హెజ్‌బొల్లా ఉగ్రవాదులపై ఎదురు దాడులకు దిగి వారిని కకావికలం చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం తాజాగా ఆ సంస్థ భూగర్భంలో తమ పొరుగు దేశం లెబనాన్‌లో రహస్యంగా నిర్మించిన భూగర్భ సొరంగాలను మీడియాకు విడుదల చేసింది. ఇజ్రాయెల్ సరిహద్దులోగల లెబనాన్ దేశంలో ఈ రహస్య సొరంగాలను ఇజ్రాయిల్ తాజాగా గుర్తించింది. ఇజ్రాయిల్‌పై ఏడాది క్రితం దాడులకు దిగిన హమాస్ ఉగ్రవాదులు పాలస్తీనా ఆధీనంలో గల గాజా పట్టిలో ఇలాంటి భూగర్భ సొరంగాలను నిర్మించుకోవడం తెలిసిందే. వీటిని ఇజ్రాయిల్ సైన్యం కొన్ని నెలల క్రితం ధ్వంసం చేయడంతో పాటు వాటిని సమూలంగా నిర్మూలించడం విదితమే. ఇప్పుడు ఇజ్రాయిల్‌కు మరో వైపున వున్న లెబనాన్‌లో వుంటూ దాడులకు దిగుతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాదులపై ఇజ్రాయిల్ సైన్యం చేస్తున్న ఎదురు దాడుల్లో అటువంటి రహస్య సొరంగాలు బయటపడ్డాయి. ఈ రహస్య సొరంగాలు గాజా పట్టిలో హమాస్ సొరంగాలను మించి వున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం మీడియాకు వీడియోలను విడుదల చేసింది. ఈ సొరంగాలలో బైక్‌లు నడిపేందుకు వీలుగా రోడ్లు నిర్మించారు. ఈ సొరంగాలలో ఉగ్రవా దులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా రహస్య గదులు వుండగా వీటితో పాటు క్షిపణులు, భారీగా ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని నిలువ వుంచేందుకు వేరు గా గదులు వున్నాయి. ఈ గదులు గోదాములను తలపించేలా వున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం గుర్తించింది. ఉగ్రవాదులకు కొన్ని నెలలకు సరిపడినంత ఆహార నిలువలు, డ్రై ఫ్రూట్స్, వెలుతురు కోసం లైట్లు వాడేందుకు జనరేటర్లు, చిన్నపాటి ఆసుపత్రులు వుండడం గమనార్హం. చిన్నస్థాయి కాలనీలను తలపించే విధంగా ఈ సొరంగాలు వుండడం ఇజ్రాయిల్ సైన్యాన్ని ఆశ్చర్య పరిచింది. వీటిని పూర్తిగా నిర్మూలిస్తామని ఇజ్రాయిల్ ప్రకటించింది.

# మా ప్రభుత్వం కూలిపోదు.. బిఆర్ఎస్ నేతలకు జైలు ఖాయం

ఎంఐఎం పార్టీకి మద్దతు పలుకుతున్న మోడీ

విద్యాసంవత్సరం పూర్తి కాగానే

ఒవైసి, మల్లారెడ్డి విద్యాసంస్థల కూల్చివేత

మీడియాతో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ చిట్‌చాట్



మీడియాతో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** మా ప్రభుత్వం కూలిపోవడం కాదు, బిఆర్ఎస్ వాళ్ల జైలుకు వెళ్లడం ఖాయమని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం చిట్‌చాట్ చేస్తూ నేను జైలుకు పోతే మళ్లీ మంత్రిని అవుతానని ఛలోక్తి విసిరారు. 1989లో నేషనల్ హెరాల్డ్ కేసులో జైలుకువెళ్లివచ్చి మంత్రినయ్యానని షబ్బీర్అలీ గుర్తుచేసుకున్నారు. ఎఐఎంఐఎం పార్టీకి మోడీ మద్దతు ఉందని ఆయన ఆరోపించారు. ఔరంగా బాద్‌లో ఎఐఎంఐఎం నేత అస దుద్దీన్ ఓవైసి, సయిద్ ఇంతియాజ్ జలీల్‌సాబ్ ర్యాలీకి మోడీ రెడ్‌కార్పొరేట్ ఉంటది అని విమర్శిం చారు. హైడ్రా కూల్చివేతలపై ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరం పూర్తికాగానే ఓవైసి, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ విద్యాసంస్థలు కూల్చి వేస్తారని షబ్బీర్ అలీ వివరించారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే సమయం ఇచ్చారు అని చెప్పారు. నిబంధనల మేరకు కూల్చివేతలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. హైడ్రా, మూసీ బాధితులను కెటిఆర్ కొన్ని యూ ట్యూబ్ ఛానల్స్‌కు పైసలు వెదజల్లి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు,. పదేళ్ల అధికారంలో ఉండి బిఆర్ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిందని ఆయన ఆవేదన చెందారు. మేం అధికారంలోకి వచ్చి పదినెలలు అయింది అధికార యంత్రాంగంపై పట్టు సాధించడానికి ఇంకా సమయం పడుతుందని ఆయన అన్నారు. మూసీ నదిపై మా ప్రభుత్వం ఇంకా డిపిఆర్ ఇవ్వలేదు మాదీ మీలెక్క దొంగ డిపిఆర్‌లు ఇచ్చుడు ఉండదు. మూసి పరివాహక ప్రాంతంలో జనం ఎప్పుడు అలాగే ఉండాలా? మంచి చేయొద్దా? కెటిఆర్ విమానాలలో తిరిగే స్థాయికి ఎదిగాడు కెటిఆర్ చెల్లి ఎక్కడ నుంచి ఎక్కడికో వెళ్ళిపోయింది మూసి బాధితులు మాత్రం అక్కడే ఉండాలా అని షబ్బీర్ అలీ ప్రశ్నించారు. గురుకులాలకు బిల్లులు రాలేదని తాళాలు వేయడం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. అలా చేసిన వారికి చర్యలు తప్పవు. బిఆర్ఎస్‌లో అపోజిషన్ లీడరు ఎవరు కెసిఆర్? కెటిఆర్? హరీశ్‌రావు? ఎవరు అని ప్రశ్నించారు. గ్రూప్ వన్, డిఎస్‌సి ఎప్పుడైనా గత పదేళ్ళలో నిర్వహించారా? కెసిఆర్ కెటిఆర్, హరీష్‌రావు మీకు ఇంతకు గ్రూప్-1, డిఎస్‌సి అంటే తెలుసా అని షబ్బీర్ ప్రశ్నించారు. కెసిఆర్ ఇంజినీరింగ్ కాలేజిలను మూసే ప్రయత్నం చేస్తే మేం వాటిని తెరిచే ప్రయత్నం చేశాం. నలుగురు ఎమ్మెల్సీలను గుంజుకొని నా అపోజిషన్ పోగొట్టారు అని దుయ్యబట్టారు.

నాకు గంటపాటు సమయం ఇవ్వకుండా సెక్యూరిటి ఇవ్వకుండా ఇంటికి పంపారు అని అన్నారు. నా ట్యాబిలెట్లు కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నప్పుడు మీరు ఏమి చేశారు కెటిఆర్ కెసిఆర్ అని ప్రశ్నించారు. తలసాని శ్రీనివాస్ టిడిపిలో ఉన్నప్పుడు గవర్నర్ దగ్గరకు తీసుకువెళ్ళి మంత్రిగా ప్రమాణాస్వీకారం చేయించారు దమ్ముంటే కెటిఆర్, కెసిఆర్ నాతో చర్చకు రావాలని షబ్బీర్ సవాల్ విసిరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడలు నాశనం చేసింది. తెలంగాణ డ్రగ్స్‌మయం చేసింది. తెలంగాణ విలువలు చంపేశారు. బిఆర్ఎస్ కాంగ్రెస్‌పై పనిగట్టుకొని బురుదజల్లే కార్యక్రమం చేస్తున్నది అపోజిషన్ పార్టీ అధికార పార్టీకి సమయం ఇవ్వాలిఅని ఆయన కోరారు. కెసిఆర్ హయాంలో తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజి రాలేదు ఒక్క బెడ్ కొత్తగా రాలేదు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రిజర్వేషన్‌తో యేటా 12వందల మంది ముస్లింలు డాక్టర్లు అవుతు న్నారు. 22లక్షల మంది ముస్లింలు ఉన్నత విద్యను పొందుతున్నారు. 33జివోతో ఇందిరమ్మ కమిటీలు వేసి లబ్దిదారులకు సేవలు చేస్తున్నాం. 33వ జివోతో మతతత్వ పార్టీలు అయోమయంకు గురవుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. సామాజిక మాధ్యామాలను వాడుకొని ప్రచారం చేస్తే మీ సంగతి తేలుస్తాం అని హెచ్చరించారు,. విద్యా విషయంలో రేవంత్‌రెడ్డి ప్రగతిశీల భావాలతో నిర్ణయాలు తీసుకొంటున్నారని దీనిని కూడా తప్పు పడుతున్నారని ఆయన అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి అన్ని మతాలకు కులాలకు ఇంటిగ్రేటెడ్ కాలేజిలను ప్రారంభించగా మంచి కాన్సెప్ట్‌ను కూడా తప్పు పడుతున్నారని ఆయన అన్నారు.

# సెమీకండక్టర్ మిషన్ కింద రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రపంచ టెలికమ్యూనికేషన్ సదస్సులో

మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** దేశంలో స్మార్ట్‌ఫోన్లు, విద్యుత్తు వాహనాలు, ఇంటర్నెట్ కనెక్షన్‌లు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో సెమీ కండక్టర్ అవసరాలు విస్తృతమయ్యాయని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్ల వినియోగదారులు రూ.100కోట్లకు, విద్యుత్ వాహనాలు కోటికి, ఇంటర్నెట్ కనెక్షన్‌లు 200 కోట్లకు చేరుకున్నాయన్నారు. ఢిల్లీలో బుధవారం జరిగిన ప్రపంచ టెలికమ్యునికేషన్స్ స్టాండరేజేషన్ అసెంబ్లీ 2024 సమావేశంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా, గ్రామీనాభివృద్ధి కమ్యునికేషన్ సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో స్టార్టప్‌లకు అనుకూల వాతావరణం కల్పించామని, మౌలిక వసతుల విషయంలో అగ్రగామిగా ఉన్నామని వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే పలు దిగ్గజ ఐటి సంస్థలు కార్యాలయాలు నెలకొల్పామని వివరించారు. ఇండియన్ సెమీ కండక్టర్ మిషన్ కింద అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్స్, అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్ యూనిట్లను తెలంగాణలో స్థాపించామని కేంద్రాన్ని అభ్యర్థించారు. కృత్రిమ మేధా, సెమీ కండక్టర్ రంగంలో నైపుణ్యం ఉన్న 3.5లక్షల మంది ప్రతిభావంతుల ఉన్నందున తెలంగాణాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలలో ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఆర్థిక వ్యవస్థ తెలంగాణాను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యం పది బిలియన్ డాలర్ల ఎకానమీ సాధనంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ప్రముఖంగా ఉంటుందన్నారు. సెమీ కండక్టర్ రంగంలో తెలంగాణ దేశానికి నాయకత్వం వహించేందుకు సిద్దంగా ఉందన్నారు. ఎన్విడియా, క్వాల్‌కామ్, బ్రామ్‌కామ్ వంటి అంతర్జాతీయ సంస్థలతో పాటు గ్లోబల్, లోకల్ మార్కెట్ల కోసం పనిచేసే స్టార్టప్‌లతో ముందుకు దూసుకెళ్తున్నామని వెల్లడించారు.

టి ఫైబర్ ప్రాజెక్టు ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, దీన్ని పూర్తిస్థాయిలో అమలు కోసం కేంద్రం ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రంలోని 80లక్షల కుటుంబాలకు హైస్పీడ్ ఇంటర్నెట్, మల్టీ ప్లే సేవలు అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సేవలను నెల కేవలం రూ.300 రూపాయలకే ఇవ్వడం వల్ల గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఐటి పరంగా విప్లవాత్మక మార్పులు తీసుకురాగలుగుతామన్నారు. డిజిటల్ కనెక్టివిటీ అంటే ఇంటర్నెంట్ అందించడమే కాదు, ఇది గ్రామీణ వ్యాపార వృద్ధి, విద్య, వైద్య సేవల లభ్యతను మరింతగా పెంచడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం అవుతుందన్నారు.

# బేసిక్ పే అమలు, పిఆర్సీల బకాయిలు విడుదల చేయాలి

ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** గ్రామీణ స్థాయిలో పేదలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడు స్తున్న నేషనల్ హెల్త్ స్కీంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పనికి తగిన జీతం ఇవ్వకుండా శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ ఆరోపించారు. బుధవారం కోఠిలోని ఎన్‌హెచ్‌ఎం కార్యాలయం ముందు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ క్యాడర్ల ఉద్యోగులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎన్‌హెచ్‌ఎం స్కీములో వివిధ కార్యదర్లుగా పనిచేస్తున్న ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం లేదా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ గైడ్‌లైన్స్ ప్రకారంగా కానీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చట్టం ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, రెండో ఏఎన్‌ఎంల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామల, కోశాధికారి పద్మ, జ్యోతి, కరుణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# రూ.49,618 కోట్ల అప్ప తీసుకున్నాం.. పాత అప్పులు, వడ్డీల కోసం రూ. 56,440 కోట్లు చెల్లించాం

డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.49వేల కోట్లకు పైగా రుణాలు తీసుకోవడంతో పాటు రూ.56వేల కోట్లకు పైగా పాత అప్పులు,వడ్డీలు చెల్లించినట్లు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రూ.80వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయిన కట్టిందా? డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్పులు,వ్యయంపై డిప్యూటీ సిఎం కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 2023 డిసెంబర్ నుంచి 2024 అక్టోబరు 15 వరకు వివరాలు వెల్లడించింది. అక్టోబరు 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు మొత్తం రూ.49,618 కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇదే సమయంలో పాత అప్పులు,వడ్డీల కోసం రూ.56,440 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మూలధనం వ్యయం రూ.21,881 కోట్లని డిప్యూటీ సిఎం చెప్పారు. రుణమాఫీ,రైతు భరోసా, చేయూత,విద్యుత్,బియ్యం,గ్యాస్ రాయితీలు, మహాలక్ష్మి పథకం,గృహజ్యోతి,స్కాలర్‌షిప్‌లు,ఆర్టీసి,కల్యాణలక్ష్మి పథకాల కోసం రూ.54,36 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ప్రతి నెలా 1వ తేదీన ఉద్యోగుల జీతాలు చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు.

# అక్రమార్కులకు వరంగా ధరణి లోపాలు

ఆధార్‌కు అనుసంధానం కాని భూమిపై కబ్జాదారుల కన్ను

ఆపరేటర్లతో కుమ్మక్కై ప్రభుత్వభూమి స్వాహా

ఫోర్జరీ సంతకాలతో భూ బదలాయింపులు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** ధరణి పోర్టల్‌లో లోపాలు అక్రమార్కులకు వరంగా మారుతున్నాయి. ఆపరేటర్లతో కుమ్మక్కై ప్రభుత్వ భూమిని స్వాహా చేస్తున్నారు. ధరణిలో ఆధార్‌కు అనుసంధానం చేయని భూములపై కన్నేసిన అక్రమార్కులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ప్రభుత్వ భూమిని సైతం స్వాహా చేస్తున్నారు. ఇటీవల ఆపరేటర్‌తో కలిసి ప్రభుత్వ భూమిని బదలాయించి రైతు బంధు లబ్ది పొందిన ఓ తహసీల్దార్ విషయం బహిర్గతం కావడంతో ధరణి లోపాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఓ వైపు ధరణి పోర్టల్ కష్టాల నుంచి ప్రజలను గట్టెక్కించడానికి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త ఆర్ఓఆర్ చట్టం అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తుండగా, ఈలోపే అక్రమార్కులు భూమిని తమ పేరిట మార్చుకునే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఇటీవల ఓ వ్యక్తి ధరణిలో ఆధార్‌కు అనుసంధానం చేయని భూమికి సంబంధించి నకిలీ దస్త్రాలు సృష్టించి కాజేసేందుకు యత్నించాడు. సంబంధిత భూమి ఎవరి పేరిట ఉందో తెలుసుకుని అదే పేరు కలిగిన ఓ వ్యక్తి ఆధార్ కార్డులో అందుకు అనుగుణంగా మార్పులు చేశాడు. అనంతరం ఆధార్‌కు అనుసంధానం చేసి దర్జాగా అమ్మేశాడు. అవి అగ్రిగోల్డ్ భూములని, వాటి వివరాలు కావాలంటూ తహసీల్దార్‌కు అధికారులు లేఖ రాయడంతో ఈ బండారం బయటపడింది. నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో జరిగిన ఈ అక్రమ భూబాగోతంపై అధికారులు విచారణ జరుపుతున్నారు. అదే విధంగా హుజూర్‌నగర్‌లో ధరణి ఆపరేటర్ సాయంతో ప్రభుత్వ భూమిని బదలాయించిన విషయం వెలుగుచూసింది. ఉన్నతాధికారులకు తెలియకుండా సుమారు 36 ఎకరాల ప్రభుత్వ భూమిని ధరణి కంప్యూటర్ ఆపరేటర్ కుటుంబ సభ్యులకు బదలాయించారు. నిబంధనలకు విరుద్ధంగా తహసీల్దార్ చేసిన భూ బదలాయింపుపై సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో విచారణ జరిపించడంతో ధరణి ఆపరేటర్ ప్రభుత్వ భూమిని స్వాహా చేసిన విషయం నిర్ధారణ అయింది. అక్రమంగా ధరణి పోర్టల్ ద్వారా డిజిటల్ పట్టాలు పొందిన కంప్యూటర్ ఆపరేటర్ రైతు బంధు పథకం కింద ఆర్థికంగా లబ్ది పొందడంతో తహసీల్దార్, ధరణి ఆపరేటర్ కటకటాలపాలయ్యారు. ఇక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని మణికొండలో మరో భూదందా వెలుగు చూసింది. ధరణిలో గోల్‌మాల్ చేసి రూ.వెయ్యి కోట్ల విలువైన భూమిని అక్రమార్కులు కాజేశారు. ధరణి ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించి ఈ స్కామ్‌కు పాల్పడ్డారు. ఎమ్మార్వో ఫిర్యాదు చేయడంతో ఈ భూ బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఐదెకరాల భూమిని తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ధరణి ఉద్యోగులతో రూ.3 కోట్లకు డీల్ కుదుర్చుకున్నారు. కొంత డబ్బు తీసుకున్న తరువాత ఏకంగా కలెక్టర్ల పేరిట ఫోర్జరీ సంతకాలతో పాస్‌బుక్‌లు జారీ చేశారు.

# తెలంగాణలో 8,490 ఎంబిబిఎస్ సీట్లు

ఇది కెసిఆర్ ప్రభుత్వ ఘనత:

మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** తెలంగాణ రాష్ట్రంలో మెడికల్ సీట్లు గణనీయంగా పెరగడం పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని ఆయన తెలిపారు. 9 ఏండ్ల బిఆర్ఎస్ హయాంలో వైద్య విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ నిలిచిందని ఆయన అన్నారు. మెడికల్ సీట్ల సంఖ్యలో దేశంలో అగ్రస్థానంలోకి తెలంగాణ చేరుకుందని ఆయన అన్నారు. నాడు అందని ద్రాక్షగా వైద్య విద్య,నేడు సాధారణ ప్రజలకు చేరువైన వైద్య విద్య అని అన్నారు. 60 ఏళ్ల ఉమ్మడి పాలనలో 5 మెడికల్ కాలేజీలు ,9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆ మెడికల్ కాలేజీల సంఖ్య 34కు చేరిందని అన్నారు. 2014 వరకు తెలంగాణలో 2,850 ఎంబిబిఎస్ సీట్లు ఉండేవని, అవి నేడు 8490 సీట్ల వరకు పెరిగాయని తెలిపారు.

ఇది కెసిఆర్ మార్క్ పాలన అని, మార్పు పేరు చెప్పి ఎవరూ చెరిపేయలేరని, ఇది ఆల్‌టైం రికార్డు అని ట్వీట్ చేశారు. ఎంబిబిఎస్ చదువును గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేరువ చేయాలన్న లక్ష్యంతో కెసిఆర్ ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారని, కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతానికి చెందిన నిరుపేద బిడ్డలు కూడా ఎంబిబిఎస్ చేసే అవకాశం లభించిందన్నారు.

# విద్య, వైద్యరంగాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

బస్వాపూర్‌లో రూ. 125 కోట్లతో ఇంటెగ్రేటెడ్ భవనం

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ


ఇంటెగ్రేటెడ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు

**పుల్కల్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజ నర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్‌లో 125 కోట్ల రూపాయలతో 33 ఎకరాల్లో నిర్మించనున్న సమీకృత గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, టిఎస్ ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో అందోల్ నియోజకవర్గంలో మూడు పాలిటెక్నిక్ కళాశాలలు, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ కళాశాల, టేక్మాల్,, అల్లాదుర్గం, రేగోడ్ మండలాల్లో మోడల్ పాఠశాలలు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. విద్య, వైద్య రంగాల్లో వెనుబడి ఉండటంతో విద్యా వైద్య రంగాల అభివృద్దే ధ్యే యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలం లోని బస్వాపూర్‌లో 125 కోట్ల రూపాయలతో నిర్మి స్తున్న సమీకృత గురుకుల పాఠశాలతో ఈ ప్రాంతంలో విద్యా రంగంలో అనేక రకాల మార్పులు రావడం తధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యా ర్థులకు విద్యతో పాటు క్రీడలు, సామాజిక సేవ, క్రమ శిక్షణ, సంస్కరం నేర్చుకునేలా తర్ఫీదు ఇవ్వాలన్నారు. ఇంటె గ్రేటెడ్ స్కూల్‌ను నియో జకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య రంగం అభివృద్ధి కొరకు వల్‌పల్లిలో 30 కోట్లతో 30 పడకల ఆసుపత్రి, జోగిపేటలో 150 పడకల ఆసుపత్రిని మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. త్వరలోనే భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొ న్నారు. రానున్న పక్షం రోజుల్లో 168 కోట్ల రూపా యలతో సింగూరు పంట కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు ప్రారంభించనున్నట్లు వివరించారు. ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి శాసన సభ ఎన్నికల్లో చేసిన హామి మేరకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాలలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మరింత బలపడిన హైడ్రానే నోటీసులు జారీ చేస్తుంది: రంగనాథ్

జిహెచ్ఎంసి చట్టంలోని అధికారాలను హైడ్రాకు బదలీ చేస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** మహానగరంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు,అనధికారిక కట్టడాలకు సంబంధించి హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని కమిసనర్ రంగనాథ్ తెలిపారు. అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందన్నారు. నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జిహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులపై స్పందించిన కమిషనర్ రంగనాథ్.... జిహెచ్ఎంసీ చట్ట సవరణతో హైడ్రాకు పూర్తి స్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కూల్చివేతలు,స్వాధీనం సహ తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని రంగనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రాకు మరింత బలపడిందన్నారు. జిహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో జిహెచ్ఎంసీ చట్ట ప్రకారం,ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలకు మున్సిపల్ చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందని తెలిపారు. తాజా ఉత్తర్వులతో రానున్న రోజుల్లో అక్రమ నిర్మాణాల పాలిట హైడ్రా మరింత దూకుడుగా వ్యవహరించబోతున్నట్లు తెలుస్తోంది. కాగా, కొన్ని నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టుల నుంచి స్టేటస్ కో కొనసాగించాలన్న ఆదేశాలు ఉన్న నేపథ్యంలో కొంత ఆచితూచి వ్యవహరిస్తోంది. ప్రస్తుతం కోర్టులు స్టే ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా గతంలో కూల్చివేతల ఆదేశాలు ఉన్న వాటిపై హైడ్రా దృష్టి సారిస్తోంది.

# బాలిక కిడ్నాప్, హత్యకేసుపై వీడిన మిస్టరీ

నిందితుడి అరెస్టు

**హైదరాబాద్ (జీడిమెట్ల), అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఇంటిముందు ఆడు కుంటున్న ఓ చిన్నారిని పథకం ప్రకారం కిడ్నాప్‌చేసి ఓ నిర్జన ప్రదేశంలో గొంతుకోసి దారుణంగా హత్యచేసిన ఓ సైకోను సూరారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు సూరారం పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ ఏసీపీ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బాలిక అదృశ్యమైనట్టు ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసుల ప్రత్యేక బృందాలతో గాలించారు. నింది తుడు తిరుపతి చిన్నారిని ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. అప్పట్నుంచి అజ్ఞాతంలో ఉన్న నిందితుడిని నిన్న తెల్లవారుజామున అదుపులోకి తీసుకుని విచారించారు. చిన్నారిని హత్య చేసినట్లు నిందితుడు అంగీకరించడంతో, మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తల్లిపై కన్నేశాడు.. కూతుర్ని కత్తితో పొడిచి హత్యచేసి గోనెసంచిలో మూట కట్టి విసిరేశాడు. అదిలాబాద్ జిల్లా బేల మండలం పాటగూడ గ్రామానికి చెందిన మిశ్రమ్ ప్రభాకర్ (40) ఏడు నెలల క్రితం హైదరాబాద్ వచ్చాడు. కూలి పనులు చేసుకునే అతను, పాటగూడ గ్రామానికే చెందిన ఇద్దరు కుమార్తెలు ఉన్న మహిళలతో కలిసి సూరారం జీవనజ్యోతినగర్‌లో నివాసం ఉంటు న్నాడు. ప్రభాకర్‌కు తన ప్రాంతానికే చెందిన, జీవన్ జ్యోతి నగర్ సమీపంలో నివాసం ఉంటూ కూలి పనులు చేసుకునే తిరుపతితో పరిచయముంది. ప్రభాకర్ ఇంట్లో తరచూ ఇద్దరూ మద్యం తాగేవారు. ఆ క్రమంలో మహిళపై కన్నేసిన తిరుపతి, ప్రభాకర్‌తో పాటు ఇద్దరు పిల్లల అడ్డు తొలగించుకుంటే ఆమెను సొంత చేసుకోవచ్చని పథకం వేసి ఈ నెల 12న ఉదయం ఆమె పెద్ద కుమార్తెను ద్విచక్ర వాహనంలో తన ఇంటికి తీసుకెళ్లాడు. మధ్యాహ్నం తిరిగి తీసు కొచ్చి వదిలేశాడు. సా యంత్రం 5 గంటలకు ప్రభాకర్ ఇంటి వద్ద ఎవరూ లేని సమయం చూసి బాలికను మళ్లీ తీసుకెళ్లాడు.

పొద్దుపోయే వరకూ ద్విచక్ర వాహనంపై తిప్పుతూ చీకటిపడ్డాక మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి బాసరేగడి గ్రామం దగ్గర కత్తితో పొడిచి చంపేశాడు. బాలిక మరణించినట్లు నిర్ధారించుకున్నాక గోనె సంచిలో మూటకట్టి.. అక్కడికి సమీపంలో అటవీ ప్రాంతంలో విసిరేశాడు. నిందితుడు తిరుపతిపై కిడ్నాప్, హత్య కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించామని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

# 'మోడీ' ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తే విజయం

మహారాష్ట్రలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో

చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** 'మోడీ' ప్రజావ్యతిరేక విధానాలను బూత్‌స్థాయి నాయకులు ప్రజల్లో చర్చ పెడితే కాంగ్రెస్ దాని మిత్రపక్షాల పార్టీలు అవలీలగా మహారాష్ట్రలో గెలుస్తాయని ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. బుధవారం మహారాష్ట్రలోని చంద్రపూర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఆర్నీ, వాణి, వరోరా (భద్రా వతి) అసెంబ్లీ నియోజకవర్గాల బూత్‌స్థాయి కార్యకర్తలు, ఆఫీస్ బేర ర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మాట్లా డుతూ దేశంలో బిజెపికి వ్యతిరేకంగా యువత సంఘటితమయ్యారని అంతే కాదు అన్నివర్గాల ప్రజలు ఈ ప్రభుత్వ విధానాలపై విసిగిపోయారని ప్రత్యా మ్నాయ రాజకీయ ఆర్థిక విధానాల కోసం మన పార్టీని ఎంచుకొనేందుకు వీలుగా ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపి ప్రతిభ దనోర్కర్ మాజీ ఎమ్మెల్యే వామన్‌రావు కాసావర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తెలంగాణను ముందుంచేందుకు ప్రభుత్వం కృషి

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**నిడమనూరు/ హాలియా, అక్టోబరు 16, ప్రభాతవార్త:**


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి, నల్లగొండ ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం నిడమనూరు, హాలియా మండలాల్లో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో దారితప్పిన పాలనను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే రైతులకు రూ. 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసిందన్నారు. ఇప్పటి వరకు 18000 కోట్ల రూపాయలను రైతుల అకౌంట్లలో జమ చేశామని, దీపావళిలోపు తెల్ల కార్డులు లేని నాలుగు లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో 2 లక్షల రూపాయలకు మించి రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తమ ప్రభుత్వం ఒకే పంట కాలంలో మొత్తం 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ద్వారా జిల్లా అంతటికి సాగునీరు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రైతుబంధు, పంటల బీమా, రైతు భరోసా ఇస్తామన్నారు. రైతులు అయిల్‌ఫామ్ తోటలను పెద్ద ఎత్తున సాగు చేయాలని, ఈ సంవత్సరం రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాలలో అయిల్‌ఫామ్‌తోటలు వేశారని, 10 లక్షల ఎకరాల వరకు అయిల్‌ఫామ్ తోటలు సాగు చేసే అవకాశం ఉంటుందన్నారు. అయిల్‌ఫామ్ తోటల్లో అంతర పంటలు సాగు చేసే రైతులు లాభాలు పొందవచ్చన్నారు. అంతేగాక ప్రభుత్వం అయిల్‌ఫామ్ తోటలకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..

**150 కోట్ల రూపాయలతో కులమతాలకతీతంగా ఇంటెగ్రేటెడ్ హాస్టళ్లను నిర్మిస్తాం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

కాంగ్రెస్ ప్రభుత్వం 150 కోట్ల రూపాయలతో కులమతాలకతీతంగా ఇంటెగ్రేటెడ్ హాస్టళ్లను నిర్మిస్తున్నామని, 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు ఉన్నప్పటికి ప్రతి నెల మొదటి తేదిన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం నిడమనూరు మండల కేంద్రంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అయన హాజరై మాట్లాడారు. రైతులకు సేవ చేసే అవకాశం, అలాగే ప్రభుత్వానికి వారధిగా పని చేసే అవకాశం మార్కెట్ కమిటీలకు ఉంటుందన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్‌కి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. 70 కోట్ల రూపాయలతో ముకుందాపురం- అల్వాల్ రోడ్డుకు వచ్చే వారంలో టెండర్లు పిలవనున్నామని, నల్లగొండ జిల్లాకు అర్అండ్‌బీ శాఖ ద్వారా 516 కోట్లు రోడ్లకు కేటాయించామన్నారు. గతంతో రహదారులను రెన్యువల్ చేసిన పాపాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని రోడ్లను రెన్యువల్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీని 10 సంవత్సరాలు అపిందని, తాము వచ్చిన తరువాత అన్ని రోడ్లను రెన్యువల్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీని 10 సంవత్సరాలు అపిందని, తాము వచ్చిన తర్వాత తిరిగి ఎస్ఎల్‌బీసీ పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు రావడం, అదేవిధంగా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు బాగున్నప్పుడే అందరూ బాగుంటారన్నారు.

# గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలి

## అశోక్‌నగర్ చౌరస్తాలో నిరసనకు దిగిన గ్రూప్స్ అభ్యర్థులు

### అడ్డుకున్న పోలీసులు, అరెస్టులు, వివిధ పోలీస్ స్టేషన్లకు తరలింపు

**హైదరాబాద్ (ముషీరాబాద్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** గ్రూప్-1 మెయిన్ పరీక్షను వాయిదా వేయాలని, ప్రిలిమ్స్ పరీక్షల్లో జరిగిన తప్పులు జీవో నెంబర్ 29 సవరించిన తరువాతనే మెయిన్ పరీక్షలు నిర్వహించాలని గ్రూప్స్ అభ్యర్థులు డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి ముషీరాబాద్ నియోజకవర్గంలోని అశోక్‌నగర్ చౌరస్తాలో ఈనెల 21 నుండి జరిగే గ్రూప్ 1 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు నిరసన చేపట్టారు. విద్యార్థులంతా పెద్ద ఎత్తున రోడ్డుపైకి రావటంతో ట్రాఫిక్ నిలిచిపోయి కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పరిస్థితి ఆందోళన కరంగా మారటంతో రంగంలోకి దిగిన చిక్కడపల్లి పోలీసులు ఇన్‌స్పెక్టర్ సీతయ్య నేతృత్వంలో నిరసన చేస్తున్న అభ్యర్థులను అరెస్ట్‌చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అభ్యర్థులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

# కేంద్రం అన్ని విధాలా సహకరిస్తున్నా విమర్శలు సరికాదు

## గ్రామాలు, పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్రం నిధులతోనే..

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసిన బిజెపి ఎంపి ఈటల రాజేందర్

### రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం విషయంలో పరిష్కారం చూపాలని కోరాం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఓఆర్ఆర్‌కి 40 కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్తున్నారు, కానీ గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతంలో కేవలం 28 కిలోమీటర్ల మేర మాత్రం రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఇక్కడ రైతాంగం ఇప్పటికే ప్రాజెక్టు కోసం, కాలువల కోసం, ప్రభుత్వం అవసరాల కోసం భూములు కోల్పోయామన్నారు. చివరకు అక్కడ వేస్తున్న కరెంటు లైన్ కోసం భూములు ఇచ్చి ఉన్న భూమితో బతుకుతున్నారని అన్నారు. తమల్ని బికారులు చేయవద్దని అంటున్నారు. కోటి రూపాయలు ఉన్న భూమికి రూ.10లక్షల నష్టపరిహారం మాత్రమే ఇచ్చారన్నారు. మళ్లీ రీజినల్ రింగ్‌రోడ్డు పేరుతో తమ ఇబ్బంది పెట్టవద్దని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కారికి వినతి పత్రం అందించి పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. అవేవిధంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్‌ను కలిసి వినతి పత్రం అందించామన్నారు. గతంలో కేంద్రం 2.40లక్షల ఇళ్లు ఇస్తే కేసిఆర్ ప్రభుత్వం వాటిని కట్టలేకపోయిందన్నారు. కట్టిన వాటిని పంచలేకపోయిందన్నారు. ఈ దఫా ఎక్కువ సంఖ్యలో ఇండ్లు కేటాయించాలని కోరామన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో హైడ్రా పేరుతో వేలాది మందికి నోటీసులు ఇచ్చారన్నారు. హైదరాబాద్‌లో వేలాది చెరువులు మయ్యాయన్నారు. ఉన్న చెరువులు కూడా పర్యవరణ సంరక్షణకు విరుద్ధంగా మురికి కూపాలుగా మారాయన్నారు. మురికి నీళ్ల డైవర్ట్ చేసి మంచినీటి చెరువులుగా మార్చేందుకు సహకారం అందించాలని కేంద్ర మంత్రిని కోరామన్నారు. స్ట్రాటజిక్ నాళా డెవలప్‌మెంట్ కింద నిధులు ఇవ్వాలని కోరామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరించడానికి సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు ఢిల్లీలో ఒకటి మాట్లాడుతున్నారన్నారు. గల్లీలో మరొకటి మరోటి మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన నిధులన్ని ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. సెంట్రల్ స్పాన్సర్ స్కీమ్స్‌కి రాష్ట్ర కట్టాల్సిన వాటా సకాలంలో జమ చేయకపోవడం వల్ల కేంద్రం ప్రభుత్వం నిధులు ఆగిపోతున్నాయన్నారు. ఎఫ్ఆర్‌బిఎం రుణాలు జిఎస్‌డిపిలో 25శాతం దాటవద్దన్న నిబంధనలు ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం లెక్కల ప్రకారమే 50శాతం దాటిందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలకు నిధులు ఇవ్వడం లేదన్నారు. డైట్ చార్జీలు ఇవ్వడం లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి డాంబికాలు మాట్లాడటం, బుల్డోజ్ చేసేలా మాట్లాడటం పక్కన పెట్టి భూమ్మీదికి వచ్చి పేదల పిల్లలు చదువుకునే వాటిలో బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కొత్త స్కూళ్లు కాదు ఉన్న స్కూళ్లను మూసివేయవద్దన్నారు. తిండికే డబ్బులు ఇవ్వలేకోపతున్నారు, బిల్డింగ్‌లు ఏం కడతారిన ప్రశ్నించారు. మాటల్లో కాదు చేతల్ల చూపించాలన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతున్నా ఎక్కడా కూడా కొత్తగా నిధులు మంజూరు చేసిన దాఖలు లేవు అన్నారు. ప్రతి సంవత్సరం రూ.15 నుంచి రూ.20వేల కోట్ల రూపాయలు మౌలిక వసతుల కోసం ఖర్చు చేస్తారు. కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్ తదితరులు

# స్నేహితుడిని ఇరికించేందుకు విమానాలకు బెదరింపు

## పోలీసుల అదుపులో మైనర్!

**ముంబయి, అక్టోబరు 16:** దేశవ్యాప్తంగా విమానాలకు బాంబు బెదిరింపుల ఘటనలు ఆగడంలేదు. గడిచిన మూడు రోజుల్లో మొత్తంగా 19 విమానాలు భద్రతా ముప్పును ఎదుర్కొన్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. వీటిలో గడిచిన 24 గంటల్లోనే 9 విమానాలకు ఈ తరహా ఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే ఇవన్నీ కూడా నకిలీవేనని వెల్లడైనప్పటికీ ఈ



ఘటనలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ముంబయి నుంచి బయలుదేరిన విమానాల ఘటనకు సంబంధించిన నమోదు చేసిన కేసులో ఓ మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. ముంబయి నుంచి బయలుదేరిన విమానాలకు భద్రతా ముప్పు ఉందంటూ పోస్టు పెట్టిన ఘటనలో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాటి మూలాలు చత్తీస్‌గఢ్ నుంచి ఉన్నట్లు గుర్తించారు. ఓ వ్యాపారవేత్త కుమారుడు (17) సోషల్ మీడియాలో ఈ పోస్టులు పెట్టినట్లు కనుగొన్నారు. ఈ కేసులో సదరు వ్యాపారవేత్తుఉ సమన్లు పంపించిన పోలీసులు మైనర్‌ను అదుపులోకి తీసుకుని ముంబయి తరలించారు. అయితే నగదు విషయంలో గొడవ పడిన ఓ స్నేహితుడిని ఇరికించేందుకు ఈ బాలుడు ఇదంతా చేసినట్లు తెలుస్తోంది. స్నేహితుడి పేరుతో ఎక్స్‌లో ఓ ఖాతా సృష్టించి పలు విమానాలకు బెదిరింపుపోస్టులు పెట్టాడని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. ఇలా వరుసగా చోటుచేసుకుంటున్న విమానాల బెదిరింపు ఘటనలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని పౌర విమానాయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. సంబంధిత దర్యాప్తు సంస్థలు ఆయా కేసులపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నాయని అన్నారు. మూడు విమానాలకు ఈ విధమైన బెదిరింపులకు పాల్పడిన ఓ మైనర్‌ను ముంబయి పోలీసులు అరెస్టు చేశారన్నారు. విమానయాన సంస్థలు, ప్రయాణికుల రక్షణే లక్ష్యంగా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

## గైర్హాజర్ అయిన ఉద్యోగులపై వేటు

### సింగరేణి సిఎండి బలరాం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఇకపై ప్రతీ రోజూ 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని సింగరేణి సిఎండి బలరాం లక్ష్యాన్ని నిర్ధారించారు. అంతేకాకుండా ఉత్పత్తి, ఉద్పాదకత పెంపులో ప్రతీ ఉద్యోగి కీలకమేనని, విధుల నిర్వహణలో గైర్హాజర్‌కు పాల్పడిన వారిపై వేటు తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగ పలు ఏరియాలు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉండడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అటువంటి ఏరియా జీఎంల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్నికి భారీ వర్షాల వల్ల అవాంతరం ఏర్పడిందని, దీన్ని అధిగమించేందుకు ఇకపై రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. రానున్న 165 రోజులు ఉత్పత్తి లక్ష్య సాధనకు కీలకమన్నారు. కాగా పని సంస్కృతిని పెంపొందింపచేసేలా నూతన ఉద్యోగులందరినీ విధిగా 5 ఏళ్ల పాటు భూగర్భ గనుల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరక్టర్లు సత్యనారాయణ, వెంకటేశ్వ రెడ్డి, జిఎం సుభానీ, రవి ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయశాఖ మాత్యులు కొండా సురేఖ బుధవారం కుటుంబ సమేతంగా ములుగు జిల్లాలో కొలువైన వనదేవతలు సమ్మక్క సారక్కలను దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ - కొండా మురళీధర్‌రావు దంపతులతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనుమడు శ్రీయాన్ష్, మురళీకృష్ణతో కలిసి అమ్మవార్లను దర్శించుచున్నారు.

అనంతరం అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించారు. తమ మనుమడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రికి సాంప్రదాయం ప్రకారం అమ్మవార్ల చీర, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళ మహా మేడారం సమ్మక్క సారక్క జాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన మేడారం సమ్మక్క సారక్క జాతరను దిగ్విజయంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయశాఖ తరుపున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కులదైవమైన సమ్మక్క సారక్కలను ప్రతియేడు దర్శించుకోవడం అనవాయితీగా కొనసాగుతున్నదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలని, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలని మంత్రి సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రధాత అయిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆశయ సాధనకు వనదేవతలు శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

# ఈ పంట కాలంలోనే మాఫీ పూర్తి చేస్తాం

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంటల కాలంలో రుణ మాఫీని పూర్తి చేసి తీరుతామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. మొదటి పంటల కాలలోనే 31 వేల కోట్ల రూపాయలు మేర పంట రుణాల మాఫీ చేస్తామన్నారు. బుధవారం ఆయన ఎస్ఎల్‌బిసి బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రైతులకు ఏ బ్యాంకు ఎంత బాకీ ఉన్నా రెండు లక్షల రూపాయల వరకూ రుణ మాఫీ చేయాలని మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తుచ తప్పనిసరిగా అమలు చేస్తుందని తేల్చిచెప్పారు. ఈ నిర్ణయంలో భాగంగా రాష్ట్రంలోని 22 లక్షల మంది తెల్ల కార్డులు కలిగిన రైతులకు ఇది వరకే 18 వేల కోట్ల రూపాయల చొప్పున రుణ మాఫీ చేస్తూ వారి



ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందన్నారు ఈ నెలాఖరు నాటికి తెల్ల రేషన్ కార్డులు లేని రాష్ట్రంలోని 4 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రుణ మాఫీకి సంబంధించిన సొమ్మును జమ చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా 2 లక్షల రూపాయలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా వాటిని మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటించినట్లు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల మేర వ్యవసాయ పంట రుణాలను మాఫీ చేసి తీరుతామని మంత్రి నాగేశ్వరావు తెలిపారు.



తిరుమల ఘాట్‌రోడ్‌లో విరిగిపడిన కొండ చరియలు



నీట మునిగిన కడప బస్టాండ్



నెల్లూరు జిల్లా కందుకూరు ప్రాంతంలో పొంగుతున్న వాగులు వంకలు

# భారీ వర్షాలతో ఎపి అతలాకుతలం

## తిరుమల ఘాట్‌లో విరిగిపడిన కొండచరియలు

## రెడ్‌జోన్‌గా ప్రకాశం జిల్లా

## రైల్వే కోడూరులో 14 సెం.మీ. వర్షపాతం

## కందుకూరులో పొంగుతున్న వాగులు, వంకలు

**తిరుమల,అక్టోబరు16ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాలో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏడుకొండలపైకి చేరుకునే రెండోఘాట్‌లో బుధవారం ఉదయం కొండచరి యలు భారీగా జారిపడ్డాయి. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఘాట్‌రోడ్డుపై పడటంతో ఆ సమయంలో వాహనదా రులు అటుగా రాకపోవడంతో పెద్దప్రమాదం తప్పినట్ల యింది. నిమిషంముందే ఓ భక్తులకారు ఘాట్‌లో బండరాళ్లు విరిగిపడిన చోటును దాటేయడంతో ఊపిరిపీల్చుకున్నారు. భారీ వర్షాలకు రెండోఘాట్‌లో కొండచరియలు విరిగిపడ టంతో ప్రత్యేక బృందాలుగా ఉన్న టిటిడి ఇంజనీరింగ్ విభాగం, అటవీశాఖ, విజిలెన్స్ సిబ్బంది జెసిబిల సాయంతో ముద్దప్రాతిపదికన బండరాళ్లను, మట్టినితొలగించారు. దీంతో కొద్దిసేపు తిరుమలకు చేరుకునే వాహనాలు ఆగినా ఆ తరువాత పునరుద్ధరించారు. రెండోఘాట్‌లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను ముందుగానే టిటిడి ఇఇ శ్యామలరావు, అదనపు ఇఇ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, సిఇ సత్యనారాయణ గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకునేలా ఆదేశాలివ్వడంతో భక్తులకు పెద్దగా ఇబ్బందులు కలగలేదు.

భారీ వర్షాలు కురుస్తుండటంతో తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయనేది గత రెండు దశాబ్దాలుగా ఇంజనీరింగ్ నిపుణులు, ఐఐటి నిపు ణులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అల్పపీడనం ప్రభావం తిరుపతి జిల్లాపై తీవ్రంగా చూపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారి బలమైన వర్షాలు కురుస్తుండటంతో గత మూడురోజులుగా తిరుమల, తిరు పతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు, గూడూరు, నాయుడుపేట,చంద్రగిరి, తలకోనప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల 24గంటల్లో 21మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా సరాసరి 201మిల్లీమీటర్లు వర్షపాతం నమోదుతో ప్రజలు వణుకుతున్నారు. అల్పపీడనం ప్రభావం తిరుమల, తిరు పతిలో తీవ్రంగా ఉంది. జలాశయాలు, చెరువుల్లోకి భారీగా వరదనీరుచేరి, రహదారులన్నీ జలమయంగా మారాయి.

**శ్రీవారిమెట్టుమార్గం మూసివేత:**

గత మూడురోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుం డటంతో తిరుమలకు ప్రధాన నడకమార్గమైన చంద్ర గిరి శ్రీవారిమెట్టుమార్గంలో వరదనీరు ఉధృతంగా చేరడంతో నడకదారిని ,మెట్టుమార్గాన్ని మూసివేశారు. భక్తుల రాకపోకలను గురువారం రాత్రి వరకు పూర్తిగా నిలిపివేశారు. తిరుమల కొండపై భారీగా వరదనీరు ప్రవహిస్తుండటంతో పాపవినాశనం మార్గం మూసివేశారు. జాపాలి ఆలయం, ఆకాశగంగ, శ్రీవారిపాదాలు వెళ్ళే దారులను మూసివేసి భక్తులను అనుమతించడం లేదు. బుధవారం ఉదయం నుండి గురువారం రాత్రి వరకు ఈ ఆంక్షలు అమలుకానున్నాయి.

**క్షేత్ర స్థాయిలో పర్యటించిన కలెక్టర్ అన్సారియా**

జిల్లాను రెడ్‌జోన్‌గా ప్రకటించినందున జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. భారీ వర్షాల నేపధ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిప దికన చేపట్టడంతో పాటు ప్రజలకు తాగునీటికి, విద్యుత్‌కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదే శించారు. భారీ వర్షాల నేపధ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి బుధవారం ఉదయం ఒంగోలు నగరంలో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ మదర్ థెరిస్సా కాలనీని సందర్శించి నల్లవాగును, అక్కడ పరిస్థితులను పరిశీలించి ఆ ప్రాంత వాసులతో మాట్లాడటం జరిగింది. ఈ కాలనీలో వర్షం నీరు నిల్వకుండా అవసరమైన పూడికతీత పనులు చేపట్టాలని అలాగే విద్యుత్‌కు, తాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవా లని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపధ్యంలో జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒంగోలు నగరంలోని లోతట్టు ప్రాంతాలైన కేశవ రాజుగుంట, బాలరాంకాలనీ, నేతాజీకాలనీ, నెహ్రూ నగర్, మదర్ థెరిస్సా కాలనీ తదితర కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ఉమ్మడి కడప జిల్లాను ముంచెత్తిన వాన**

బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఉమ్మడి కడప జిల్లాలో భారీ వర్శాలు కురిసాయి. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో ఎడతెరపి లేని వర్శంతో సాయంత్రం 5గంటల నాటికే 14సెంమిమీటర్ల వర్శపాతం నమోదైంది. వీరపునాయుని పల్లె మండలం బుసిరెడ్డి గారి పల్లె వద్ద లో లెవెల్ బ్రిడ్జి కొట్టుకుపోవడంతో సమీప గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్శాలతో కడప శివారులోని ఆదినిమ్మాయ పల్లె ఆనకట్ట వద్ద 22వేల క్యూసెక్కుల వరద నీరు పోటెత్తింది. ఈ నీటిని అంతా పెన్నా నదిలోకి పంపారు. మరో వైపు గండికోట ప్రాజెక్టుకు 6వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు జలవనరుల శాఖ ఎస్ఈ శ్రీనివాసులు వార్తకు తెలిపారు. ఈ నీరంతా మైలవరం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కుందూ నదిలో కూడ 14వేల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. రాజంపేట, నందలూరు మండలాల్లో 54.4, 48.8 మిల్లీ మీటర్ల వర్శంతో పాతూరు, తాళ్లపాక గ్రామాల్లో చేతికి వచ్చిన వరి పంట నీట మునిగింది. రైల్వే కోడూరులో గత 36గంటలకు 25సెంటీ మీటర్ల వర్శపాతం నమోదు కావడంతో ప్రధాన రహదారి జలమయం అయింది. శెట్టిగుంట పరిసర గ్రామాల్లో వరదనీరు పోటెత్తింది.

**ఉద్ధృతంగా ఎర్రవాగు, ఉప్పు వాగు**

గడిచిన మూడు రోజులుగా అల్పపీడన ప్రభావంతో కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం వేకువజాము నుంచి కందుకూరు పట్టణంలో భారీ వర్షం నమోదైంది. కందుకూరులో 102.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే లింగసముద్రంలో 97.6, గుడ్లూరులో 85.2, ఉలవపాడులో 72.6, వలేటివారిపాలెంలో 77.6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. బుధవారం కురిసిన వర్షానికి పట్టణంలో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో పట్టణంలోలోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని జనార్ధన్ కాలనీ, ఉప్పు చెరువు, మహదేవపురం లేఅవుట్లలో వరదనీరు భారీగా చేరింది. ఆంధ్ర కాలనీ సమీపంలో ఉన్న ఉప్పువాగు పొంగి పొర్లి ఆది ఆంధ్ర కాలనీ, దివారిపాలెం, గనిగుంట, కాకుమానివారిపాలెం, లక్ష్మీ నరసింహస్వామి, ఎస్టీ కాలనీ ప్రాంతాల ప్రజలు కందుకూరు పట్టణానికి రావడానికి రాకపోకలు జరగకుండా మున్సిపల్, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది పర్యవేక్షణలో నిలిపివేశారు.

# రాష్ట్రానికి తగ్గుతున్న పన్నుల వాటా శాతం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కేంద్ర గ్రాంటుల్లో తెలంగాణ వాటాకు ఏటా భారీగా కోత పడుతోంది. రాష్ట్రానికి రావాల్సిన గ్రాంటుల సొమ్ము కోత పడకుండా పూర్తి స్థాయిలో వచ్చేలా రాష్ట్ర సర్కార్ కేంద్రంపై వత్తిడి పెంచాలని నిర్ణయించింది. బడ్జెట్‌లో పేర్కొంటున్న అంచనాలకు, కేంద్రం నుండి వస్తున్న వాస్తవ గ్రాంటల కింద విడుదలవుతున్న సొమ్ముకూ ఎక్కడా పొంత ఉండక పోవడంతో ప్రభుత్వం ఇప్పటికే అసంతృప్తితో ఉంది. కాగా 2014-15 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు రాష్ట్ర రెవెన్యూ రాబడులు 51 వేల కోట్ల రూపాయలల్లో గ్రాంట్లు, పన్నుల వాటా తదితర వాటి కింద కేంద్రం నుండి 29.98 శాతం మేర 15,306 కోట్ల రూపాయలు సమకూరాయి. అదే 2022-23 వార్షిక సంవత్సరం పూర్తయ్యే సరికి ఆ ఏడాది రాష్ట్ర మొత్తం రెవెన్యూ రాబడులు 1,59,350 కోట్ల రూపాయల్లో 20.61 శాతం మేర 32,847 కోట్ల రూపాయల మేర పన్నుల్లో వాటా, గ్రాంట్లు, ఇతర వాటి కింద కేంద్రం నుండి వచ్చాయి. అదే 2023-24 ఆర్థిక సంవత్సరం వచ్చేసరికి కేంద్రం నుండి 41,259 కోట్ల రూపాయల చొప్పున వస్తాయని అంచనా వేయగా, చివరకు బడ్జెట్ అంచనాల్లో 11 శాతం మేర 4,532 కోట్ల రూపాయలకు భారీగా కోత పడింది.

# రూ.1,000 కోట్ల రుణం సేకరించిన సర్కార్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ మరో 1,000 కోట్ల రూపాయల రుణాన్ని సేకరించింది. ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను బహిరంగ మార్కెట్‌లో వేలం వేయడం ద్వారా ఈ రుణాన్ని తీసుకుంది. ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. తాజాగా తీసుకున్న ఈ రుణం 12 ఏండ్ల కాలానికి సెక్యూరిటీ బాండ్లను జారీ చేయడం ద్వారా సేకరించింది. గత నెలలో మూడు దఫాలుగా 4,500 కోట్ల రూపాయల మేర రాష్ట్ర ప్రభుత్వం రుణాలు పొందింది. ఈ నెలలో 1వ తేదీన 2,000 కోట్ల రూపాయల చొప్పున అప్పు చేసింది. దీంతో ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో 49,619 కోట్ల రూపాయల మేర రుణాన్ని తీసుకొచ్చింది. ఇక ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అంటే గత డిసెంబరు నుండి ఇప్పటి వరకూ 74,495 కోట్ల రూపాయల చొప్పున రుణాలు సేకరించింది.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి.. మేయర్ సహా 15 మంది మృతి

**బీరుట్, అక్టోబర్ 16:** దక్షిణ లెబనాన్‌లోని ఖనా నగరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మరణించినట్లుగా నబాతియే ప్రావిన్స్ గవర్నర్ హువైదా టర్క్ ప్రకటించారు. ఈ దాడుల్లో మేయర్‌తో సహా 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. పౌరుల నివాస స్థలాల మధ్య ఉన్న హెజ్‌బొల్లా మిలిటెంట్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడటంతో మేయర్ సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. దాడిలో కూలిన భవనాల శిధిలాల నుంచి 15 మృతదేహాలను వెలికితీశాం. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి అని లెబనాన్ సివిల్ డిఫెన్స్ పేర్కొంది.దక్షిణ లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై ఇజ్రాయెల్‌సైన్యం చేసిన దాడుల్లో 15 మంది ఐక్యరాజ్యసమితి సైనికులు గాయపడ్డారు. ప్రమాదకర ప్రాంతాల నుంచి హెజ్‌బొల్లాకు పట్టున్న ప్రాంతాల నుంచి తక్షణమే ఐక్యరాజ్యసమితి దళాలు వైదొలగాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు డిమాండ్ చేశారు. దక్షిణ లెబనాన్‌పై భూతల దాడులు మొదలైనప్పటినుంచి ఇప్పటివరకు 250 మందికిపైగా హెజ్‌బొల్లా ఫైటర్లు మరణించినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. వీరిలో 21 మంది కమాండర్లు ఉన్నట్లు తెలిపింది.

17-10-TERA PAGE 8:17-10-TERA PAGE 8.qxd 16-10-2024 21:06 Page 1



# 'డిసెంబరు 27న 'పతంగ్' రిలీజ్

ఇప్పటి వరకు ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి ఉంటారు. కాని అందరిలో ఎంతో మమేకమైన పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జి సరిగమస రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన



నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పి చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబరు 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాటలకు చిత్ర టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. డిసెంబర్ 27న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా ఉంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా ఉండడంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో ఉంటుంది అన్నారు ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు. పాట వింటూంటే అందరిలో పాజిటివ్ వైబ్స్ కలుగుతాయి. తప్పకుండా మా పతంగ్ చిత్రం అన్ని వర్గాల వారిని అరిస్తుందనే నమ్మకం ఉంది. కొత్త కంటెంట్‌ను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మా ప్రయత్నాన్ని తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉంది. డిసెంబర్ 27న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం అని తెలిపారు.

# 'ఉగ్రావతారం' ట్రైలర్ లాంచ్

ఎస్‌జిఎస్ క్రియేషన్స్ బ్యానర్‌మీదప్రియాంక ఉపేంద్రసమర్పణలో ఎస్.జి.సతీష్ నిర్మాతగా గురుమూర్తి దర్శకత్వంలో రాబోతోన్న చిత్రం ఉగ్రావతారం. ఈ చిత్రంలో ప్రియాంక ఉపేంద్ర లీడ్ రోల్‌లో నటించారు. సుమన్, నటరాజ్ పేరి, అజయ్, పవిత్రా లోకేష్, సాయి ధీనా, సుధి కాక్రోచ్, లక్ష్య శెట్టి వంటి వారు ముఖ్య పాత్రలు పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సాంగ్, ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో విశ్వక్ సేన్ తండ్రి కరాటే రాజు, నటుడు సత్య ప్రకాష్, నిర్మాత రాజ్ కందుకూరి సందడి చేశారు. కరాటే రాజు, సత్య ప్రకాష్ చేతుల మీదుగా పాటను విడుదల చేయించారు. అనంతరం రాజ్ కందుకూరి ట్రైలర్‌ను లాంచ్



చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్ కందుకూరి మాట్లాడుతూ, ఉగ్రావతారం వంటి కంటెంట్ దసరాకి రావాల్సిన సినిమా. ఫీమేల్ ఓరియెంటెడ్‌గా తీసిన ఈ చిత్రం దసరాకి వస్తే ఇంకా బాగుండేది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న వాటిని చూపిస్తూ తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలాఉంది. గురుమూర్తి ఇది వరకు తీసిన చిత్రాలు కూడా బాగుంటాయి. నవంబర్ 1 రాబోతోన్న ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అవ్వాలి. ప్రియంక ఉపేంద్రకు మంచి సక్సెస్ రావాలి. ఇలాంటి చిత్రాలను మీడియా ముందుండి నడిపించాలి అన్నారు. ప్రియాంక ఉపేంద్ర మాట్లాడుతూ, నాకు హైదరాబాద్‌తో ఎంతో అనుబంధం ఉంది. ఉపేంద్రని ఫస్ట్ టైం ఇక్కడే కలిశాను. హైదరాబాద్ నాకు చాలా లక్కీ సిటీ. నా కెరీర్‌లో ఇదే ఫస్ట్ యాక్షన్ ఫిల్మ్. గురుమూర్తి వల్లే ఈ మూవీని చేశాను. నేను ఈ పాత్రకు సెట్ అవుతాను అని ఆయనే నమ్మారు. కెమెరామెన్ నందకుమార్ అందరినీ బాగా చూపించారు. నటరాజ్ అద్భుతంగా నటించాడు. రాజు తెలుగులో మంచి పాటలు, మాటలు ఇచ్చారు. కృష్ణ బస్రూర్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. నవంబర్ 1న మా చిత్రం రాబోతోంది. నా మొదటి పాన్ ఇండియన్ మూవీని అందరూ చూడండి అని అన్నారు. గురుమూర్తి మాట్లాడుతూ సమాజంలో జరిగే అన్యాయల్ని, అఘాయిత్యాల్ని మీడియా ప్రశ్నించి ఎదురించగలదు. మా ఈ చిత్రాన్ని అటు వంటి సమస్యలమీదే తీశాను. మంచి సందేశాత్మక చిత్రంగా ఉంటుంది. ప్రియాంక కొత్త పాత్రలో కనిపించబోతున్నారు అన్నారు. నటుడు సత్య ప్రకాష్ మాట్లాడుతూ, కోల్‌కత్తాకాళి గురించి అందరికీ తెలిసిందే. మన ప్రియాంక కోల్‌కత్తా బిడ్డ. కర్తవ్యంలో విజయశాంతిని చూసి ఎలాఅనుకున్నారో, ఈమూవీ తర్వాత ప్రియాంకని అలా అనుకుంటారు.మనమంతా కలిసి ఆమెను సపోర్ట్ చేద్దాం అన్నారు. నటరాజ్ మాట్లాడుతూ, సతీష్ నిర్మించిన ఈ చిత్రానికి ప్రియాంక ఉపేంద్ర సమర్పకురాలు. గురుమూర్తి ఈ మూవీని అద్భుతంగా రాసుకుని తెరకెక్కించారు. నందకుమార్ మంచి విజువల్స్ ఇచ్చారు. కృష్ణబస్రూర్ సంగీతంఅదిరిపోతుంది. ఇది కంటెంట్ బేస్డ్‌మూవీ. మహిళలకు జరిగే అన్యాయాలు, అఘాయిత్యాలను అమ్మ వారు వచ్చి కాపాడితే ఎలా ఉంటుం దనేది ఈ చిత్రంలో ఉంటుంది.


# 'శివగాడు యమాస్పీడు'లో సుమన్



శివగాడు యమాస్పీడు చిత్రానికి హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా శివ జొన్నలగడ్డ, చిత్రం మూల కథ, మెడికల్ మాఫియాపై ఉంటుంది. పూర్తి వివరాలు త్వరలో తెలియచేస్తాము అని శివ తెలిపారు. తారాగణం: ముఖ్య పాత్రలో సుమన్, మరి కొంత మంది సీనియర్ నటులు ఉంటారు. ఇతర పాత్రల్లో రాజేందర్, ఆనందభైరవి, రవిశంకర్, పొట్టి ప్రసాద్ కుమార్, నాగు, శ్రీ కుమారి, కనకదుర్గ (కొల్హాపూర్ వస్త్రావ్యులు అయినా) తమం రాంచందర్ గౌడ్ బండల వెంకటస్వామి, రాంపోగు రామకృష్ణని, కన్నా నాయక్, మాయని శ్రీశైలం, బజనేముల వెంకటేశ్వర్లు, మాయని వెంకటేష్. కెమెరా: ఎ.ఎస్.రత్నం. కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శక నిర్మాత శివ జొన్నలగడ్డ, చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు, హీరోయిన్స్ గురించి నెక్ట్స్ షెడ్యూల్‌లో తెలియచేస్తాం అన్నారు.

# అక్టోబరు 18న 'రివైండ్' విడుదల

**సాయి రోనక్, అమృత చౌదరి** హీరో హీరోయిన్లుగా క్రాస్ వైర్ క్రియేషన్స్ పై కళ్యాణ్ చక్రవర్తి నిర్మాతగా దర్శకుడిగా వస్తున్న సినిమా రివైండ్. ఆశీర్వాద్ సంగీతం అందించగా, శివ రామ్ చరణ్ సినిమాటోగ్రాఫర్‌గా తుషార పాలా ఎడిటర్‌గా పనిచేశారు. జబర్దస్త్ నాగి, కెఎ పాల్ రామ్, అభిషేక్ విశ్వకర్మ, ఫన్ బకెట్ రాజేష్, భరత్ ఇతర ముఖ్యపాత్రలు పోషించారు. ఈ సినిమాకి సంబంధించిన టీజర్, ట్రైలర్‌కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 18న ఈ సినిమాని సౌత్ ఇండియా మొత్తంలో ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, సినిమా మొదలుపెట్టినప్పటి నుంచి సపోర్ట్ చేస్తున్న మీడియాకి కృతజ్ఞతలు. మేము రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌కి చాలా అద్భుతమైన స్పందన వచ్చింది. ఇటీవలే విడుదల చేసిన ట్రైలర్‌కి కూడా చాలా మంది రెస్పాన్స్ వస్తోంది. అలాగే ఈ సినిమాలోని పాటలు సాఫ్ట్‌వేర్ వద్దురా, లవ్ ఎట్ ఫస్ట్ సైట్ ముఖ్యంగా లవ్ యు నాన్న సాంగ్ మంచి హైప్ క్రియేట్ చేశాయి. అన్ని పాటలు మిలియన్ వ్యూస్‌తో సినిమాపైన అంచనాలు పెంచాయి. కొత్త కాన్సెప్ట్‌తో టైం ట్రావెల్ మీద ఈ సినిమాని మీ ముందుకు తీసుకొస్తున్నాం. సినిమా మీద నమ్మకంతో మీడియా షోలు వేయడం జరిగింది. చూసిన డిస్ట్రిబ్యూటర్స్ సినిమా నచ్చి విడుదల చేయడానికి ముందుకు వచ్చారు. సపోర్ట్ చేస్తున్న డిస్ట్రిబ్యూటర్స్‌కి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. తెలుగు ప్రేక్షకులు కొత్తదనాన్ని, కొత్త కంటెంట్‌ని ఎప్పుడు ప్రోత్సహిస్తారు. మా సినిమాని కూడా అదే విధంగా ప్రోత్సహించి ఆదరిస్తారని, సినిమాకి పెద్ద విజయం చేకూరుస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నటీనటులు: సాయి రోనక్, అమృత చౌదరి, సురేష్, జబర్దస్త్ నాగి, కెఎ పాల్ రామ్, అభిషేక్ విశ్వకర్మ, ఫన్ బకెట్ రాజేష్, భరత్ తదితరులు. టెక్నీషియన్స్: నిర్మాణం: క్రాస్ వైర్ క్రియేషన్స్, మ్యూజిక్: ఆశీర్వాద్, లిరిసిస్ట్: రవివర్మ ఆకుల, సినిమాటోగ్రఫీ: శివ రామ్ చరణ్, ఎడిటర్: తుషార పాలా, స్క్రీన్ ప్లే, నిర్మాత, దర్శకత్వం: కళ్యాణ్ చక్రవర్తి, డిజిటల్ మీడియా: డిజిటల్ దుకాణం. పి.ఆర్.ఒ: మధు విఆర్.





శ్రియ నయా లుక్

# షణ్ముఖ్ జస్వంత్ కొత్త చిత్రం

**బుల్లితెరతో పాటు** సోషల్ మీడియా, యూట్యూబ్‌లో స్టార్‌గా పాపులరైన నటుడు షణ్ముఖ్ జస్వంత్ హీరోగా పరిచయం చేస్తూ ఓ చిత్రం దసరా పర్వదినాన ప్రారంభమైంది. లక్కీ మీడియా, ఎబి సినిమాస్ పతాకంపై బెక్కెం వేణుగోపాల్ అనిల్ కుమార్ రవడ, భార్గవ్ మన్నె ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విస్సా భీమశంకర్ దర్శకుడు. హీరో షణ్ముఖ్ జస్వంత్‌పై ముహూర్తపు సన్ని వేశానికి



ప్రముఖ నిర్మాత దిల్‌రాజు క్లాప్‌నివ్వగా, బాలీవుడ్‌నిర్మాత ఘు నిహాలాని కెమెరా స్విచ్చాన్ చేశారు. ముహూర్తపు సన్నివేశానికి నటుడుశివాజీ దర్శకత్వం వహించారు. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ఎమోషనల్ లవ్‌స్టోరీగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో హీరోపాత్ర అందర్ని ఎంటర్‌టైన్ చేస్తుంది. ఈపాత్రకు నటుడు షణ్ముఖ్ జస్వంత్ యాప్ట్‌అయ్యాడు. నవంబరు నుంచి రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభిస్తాం.ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటుల, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలోనే తెలియ చేస్తామన్నారు.

# 'ఎల్2 ఎంపురాన్' ఫస్ట్ లుక్ పోస్టర్

లూసిఫర్ 2019లో విడుదలైన బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి విదితమే. ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్‌గా ఎల్2 ఎంపురాన్ రాబోతోంది. స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా రాబోతోన్న ఈ చిత్రంలో సౌత్ స్టార్‌లు నటిస్తున్నారు. తొలి భాగం హిట్ కావడంతో సినిమాపై ఎలాంటి అంచాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. మోహన్ లాల్, వెర్సటైల్ యాక్టర్, డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న మూడో చిత్రం కావడంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశంటాయి. మోహన్ లాల్ పుట్టిన రోజు సందర్భంగా ఎల్2 ఎంపురాన్‌లో ఖురేషి అబ్రమ్‌గా సూపర్ స్టాక్ లుక్‌ను విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు పృథ్వీరాజ్ సుకుమార్ బర్త్ డే సందర్భంగా ఆయనపాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో ఖురేషి అబ్రమ్‌కు రైట్ హ్యాండ్‌లా జయేద్ మసూద్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమార్ కనిపించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన జయేద్ మసూద్ కారెక్టర్ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఎంపరర్ జనరల్ అంటూ జయేద్ మసూద్ పాత్రను పరిచయం చేశారు. ఈ చిత్రంలో టోవినో థామస్, మంజు వారియర్, నందు, సానియా, అయ్యప్పన్ తదితరులు మరోసారి వారి పాత్రలతో మెప్పించబోతున్నారు. లడఖ్, చెన్నై, కొట్టాయం, యుఎస్, యుకెతో సహా పలు చోట్ల



సినిమా చిత్రీకరణ జరిగింది. టీమ్ ప్రస్తుతం తిరువనంతపురంలో షూటింగ్ జరుపుకుంటోంది. త్వరలోనే గుజరాత్, యుఎఇకి కూడా టీమ్ వెళ్లనుంది. 2025లో మలయాళం, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.నటీనటులు: మోహన్ లాల్, టోవినో థామస్, మంజు వారియర్, నందు, సానియా అయ్యప్పన్. సమర్పణ: లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్, ఆశీర్వాద్ సినిమాస్ ఆంటోని పెరుంబవూర్, దర్శకత్వం: పృథ్వీరాజ్ సుకుమారన్, నిర్మాతలు: సుభాస్కరన్, ఆంటోని పెరుంబవూర్, బ్యానర్స్: లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, రచన: మురళీ గోపి, హెడ్ ఆఫ్ లైకా ప్రొడక్షన్స్: జి.కె.ఎం.తమిళ్ కుమరన్, సినిమాటోగ్రఫీ: సుజీత్ వాసుదేవ్, మ్యూజిక్: దీపక్ దేవ్, ప్రాజెక్ట్ డిజైన్: పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్, ప్రొడక్షన్ కంట్రోలర్: సిదు పనకల్, ఆర్ట్: మోహన్ దాస్, ఎడిటర్: అఖిలేష్ మోహన్, సౌండ్ డిజైన్ ఎం.ఆర్.రాజశేఖరన్, యాక్షన్: స్టంట్ సిల్వ, కాస్ట్యూమ్స్: సుజిత్ సుధాకర్, మేకప్: శ్రీజిత్ గురువాయుర్, స్టిల్స్: సినత్ సేవియర్.

# 'త్రిముఖ' మోషన్ పోస్టర్ ఆవిష్కరణ

ఆకిరా డ్రీమ్ క్రియేషన్స్ పతాకంపై యోగేష్, ఆకృతి అగర్వాల్ హీరో హీరోయిన్లుగా రాజేష్ నాయుడు దర్శకత్వంలో నాజర్, సన్ని లియోన్, ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం త్రిముఖ. కాగా ఈ చిత్ర మోషన్ పోస్టర్‌ను హీరో సాయి ధరమ్ తేజ్ హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హీరో సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ, ఈ డైరెక్టర్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. ఈ మోషన్ పోస్టర్ ఈ రోజు నా చేతుల మీదుగా విడుదల చేయడం సంతోషంగా ఉంది. హీరో యోగేష్ మంచి పట్టుదల ఉన్న వ్యక్తి ఆయన హీరోగాచేస్తున్న ఈచిత్రం డెఫినెట్‌గా కొత్త వరవడి సృష్టి స్తుంది అని అన్నారు. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు రాజేష్‌నాయుడు మాట్లాడుతూ, మా సినిమా పోస్టర్ను మెగా బ్లడ్ అయినా సాయి ధరమ్ తేజ్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇదిమేము ఊహించిన విషయం పెద్ద మనసుతో పుట్టిన రోజు సందర్భంగా సాయి ధరమ్ తేజ్ మా పోస్ట ఆవిష్కరణ వచ్చి మమ్మల్ని ఆశీర్వదించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను అని అన్నారు. హీరో యోగేష్ మాట్లాడుతూ ఈ సినిమాలో నేను భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. కథ చాలా మంది నటన స్కోప్ తో అద్భుత మైన ఉత్కంఠ భరిత మైన సబ్జెక్ట్. నా మొదటి ప్రాజెక్ట్‌గా త్రిముఖలో నటించడం సంతోషంగా ఉంది. సినిమా భారీ బ్లాక్ బస్టర్ అవుతుందని చాలా నమ్మకంగా ఉన్నాను అన్నారు.



# 'ఘటికాచలం' టీజర్ లాంచ్ ఈవెంట్

**నిఖిల్ దేవాదుల** హీరోగా నటిస్తున్న సినిమా ఘటికాచలం. ఈ చిత్రానికి కథను అందిస్తూ ఒయాసిస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ ఎం.సి.రాజు. ఘటికాచలం చిత్రాన్ని ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు దర్శకుడు అమర్ కామెపల్లి. త్వరలోనే ఘటికాచలం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఘటికాచలం సినిమాను వరల్డ్ వైడ్ రిలీజ్ చేస్తున్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కెఎన్, స్టార్ డైరెక్టర్ మారుతి. ఘటికాచలం సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మా ఘటికాచలం సినిమాను సపోర్ట్ చేస్తున్న మీడియా వారికి థాంక్స్. రాజా సాబ్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ రిలీజ్ చేస్తుండడం హ్యాపీగా ఉంది. కంటెంట్ ఉన్న చిత్రమిది. ఇలాంటి కంటెంట్ ఉన్న సినిమాను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. మా మూవీని మీరంతా సపోర్ట్ చేయాలని చేసుకుంటున్నా అన్నారు. నటుడు రంగదామ్ మాట్లాడుతూ, ఈ సినిమాలో చిన్న రోల్‌కు పిలిచారని అనుకున్నా. కానీ అది అద్భుతమైన క్యారెక్టర్. మారుతి, ఎస్కేఎన్ రిలీజ్ చేస్తుండడంతో మా సినిమా పెద్ద మూవీ అయ్యింది అన్నారు. డైరెక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ఒయాసిస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఈ సినిమా చేయడం హ్యాపీగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్‌కి థ్యాంక్స్. మూవీ చిన్నదా పెద్దదా అని కాదు కంటెంట్ బాగుంటుంది. హారర్ మూవీ అయినా పిల్లలు పెద్దలు ఎంజాయ్ చేస్తారు అన్నారు. హీరోయిన్ ఆర్వికా గుప్తా మాట్లాడుతూ, మా టీమ్‌కు సపోర్ట్ చేస్తున్న మీ అందరికీ థాంక్స్ అన్నారు. ఈటివి ప్రభాకర్ మాట్లాడుతూ ఘటికాచలం సినిమాలో ఫాదర్ క్యారెక్టర్ చేశాను. నేను ఎదురుచూస్తున్న ఒక మంచి క్యారెక్టర్ నాకు ఈ సినిమాలో దొరికింది. ఫాదర్ సన్ మధ్య ఎమోషన్ చాలా బాగా వర్కవుట్ అయ్యింది. ఇది జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కించారు. ఫుల్ కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మూవీ. ఎస్కేఎన్, మారుతి మూవీ తీసుకున్నారంటేనే ఈ మూవీలో ఎంతమంచి కంటెంట్ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. నిఖిల్ ఈ సినిమాతో పెద్ద స్థాయికి వెళ్తారు అన్నారు. డైరెక్టర్ అమర్ కామెపల్లి మాట్లాడుతూ, ఈ సినిమా కాన్సెప్ట్‌ను యుఎస్‌లో ఉండే నా ఫ్రెండ్ రాజు చెప్పాడు. వాళ్లకు తెలిసిన వారి ఇంట్లో జరిగే కొన్ని ఘటనలు చెప్పాడు. నాకు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. 19 యేళ్ల మెడికల్ స్టూడెంట్ లైఫ్‌లో జరిగిన కథ ఇంది. రాజు మనమే ఈ మూవీ చేద్దామని చెప్పారు అన్నారు. రైటర్‌డార్లింగ్ స్వామి మాట్లాడుతూ డైరెక్టర్ అమర్ నాకు 20యేళ్లుగా మిత్రుడు. ఘటికాచలం సినిమా ట్రైలర్ మారుతి చూసి అమర్‌కి సినిమా డైరెక్షన్ ఛాన్స్ ఇస్తాఅన్నారు. ఈ మూవీచూశాక సినిమా రిలీజ్ చేసేందుకు



ఎస్కేఎన్, మారుతిరిలీజ్ చేస్తామని ముందుకు వచ్చారు. ఈ సినిమా హిట్ అయ్యి అమర్, నిఖిల్‌కు మంచి పేరు రావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, ఘటికాచలం సినిమా చూస్తున్నప్పుడు ఏంజరుగుతుందో ఎక్స్‌పెక్ట్ చేయలేరు. మీఊహాకతీతంగా సినిమా ఉంటుంది. నేను ఇప్పుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నప్పుడు కూడా నాకు ఘటికాచలం సినిమా సీన్స్ గుర్తుకొస్తున్నాయిఅన్నారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ, మారుతి రాజా సాబ్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండి రాలేకపోయారు. చిత్రపరిశ్రమలో చిన్న సినిమాలే కీలకం. థియేటర్స్ ఫీడింగ్ అయ్యేది చిన్న చిత్రాలతో చిన్న చిత్రాలు ప్రమోషన్ లేక, ప్రాపర్ రిలీజ్ లేక ప్రేక్షకులకు రీచ్ కావడం లేదు.



# నాన్నమ్మ మాట రతన్ బాట !

**రతన్ టాటా ప్రపంచం మెచ్చిన పారిశ్రామికవేత్త కాదు..గొప్ప మానవతావాది కూడా.** అంతటి వ్యక్తికి స్ఫూర్తినిచ్చింది. వెన్నుతట్టి నడిపించింది. ఆయన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దింది మాత్రం వాళ్ల నానమ్మ నవాజ్‌బాయి. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఎన్నోసార్లు వెల్లడించారు. ఆస్త్రీమూర్తి ఔన్నత్యానిని కొనియాడారు. ఓర్పు, నేర్పుకలిగిన స్త్రీ మూర్తి నవాజ్‌బాయి. సంపన్నులైన టాటా కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టారు. వైవాహిక జీవితం సంతోషంగా సాగిపోతున్నా.. సంతానం లేకపోవడం మాత్రం వెలితిగా భావించేవారు. ఆపై కొన్నాళ్లకే భర్తనూ కోల్పోయారు. ఆ బాధ తనని నిలువునా దహించేస్తున్నా.. ఎక్కడా నిబ్బరాన్ని కోల్పోలేదామె. కుటుంబానికి వారసత్వం అందించడానికి నావల్ అనే ఓ పార్శీ చిన్నారిని దత్తత తీసుకున్నారు. భర్త సర్ రతన్ టాటా వ్యాపార బాధ్యతల్ని అందిపుచ్చుకుని జంషెడ్‌జీ టాటా సూత్రాలు, ఆదర్శాలకు అనుగుణంగా ముందుకు నడిపించారు. ఇలా టాటా సన్స్ కంపెనీకి మొదటి మహిళా డైరెక్టర్‌గా, టాటా ట్రస్ట్ చైర్‌పర్సన్‌గా నవాజ్ విధులు నిర్వర్తించారు.

**స్త్రీలకు చేయూతనిస్తూ....** వ్యాపార నిర్వహణే కాదు.. సామాజిక పురోగతికి సేవా కార్యక్రమాలూ చేపట్టాలని భావించారామె. ముఖ్యంగా ఆర్థికంగా వెనకబడిన స్త్రీలకు చేయూతనిచ్చేందుకు 1928లో భర్త పేరున సర్ రతన్ టాటా ఇన్‌స్టిట్యూట్‌ని స్థాపించారు. దీనిద్వారా పేద మహిళలకు కుకరీ, హ్యాండ్ ఎంబ్రాయిడరు, టైలరింగ్ అండ్ లాండ్రీ వంటి జీవనోపాధి విభాగాలలో శిక్షణ అందించారు. తల్లిదండ్రులు విడిపోవడంతో ఒంటరైన మనవళ్ల బాధ్యతలు తీసుకుని వారికి వ్యాపార దక్షతనూ, మెలగాల్సిన తీరునూ, జీవితంలో పాటించాల్సిన విలువలనూ నేర్పించారు. వాటిని అందిపుచ్చుకునే రతన్ టాటా కడదాకా నడిచారు. నవాజ్‌బాయికి లలిత కళలు, హస్త కళాకృతులంటే ఆసక్తి ఎక్కువ. పర్యటనలకు ఎక్కడికి వెళ్లినా వాటినిసేకరించేవారట. మూగజీవాలపై ప్రేమా ఎక్కువే. ఆయనా కళలను అదరించారు. ధార్మిక, సేవాకార్యక్రమాలకు భారి విరాళాలు ఇచ్చారు. తాజ్‌హోటల్ లోపలికి వీధి కుక్కలకి ప్రవేశం కల్పించడంలోని దయ, జాలి.. ఆయన తన నాయనమ్మ నుంచి అందిపుచ్చుకున్నవే.

# సామాజిక చైతన్యం తెచ్చేందుకు ..



**ఎవరైనా.. జీవితంలో తాము కోల్పోయిన బాల్యాన్ని గుర్తు చేసుకుంటే చాలు.. బతుకు పాఠాలెన్నో నేర్చుకోవచ్చు. అవేతనని బాలకార్మిక నిర్మూలన దిశగా నడిపించాయి అంటారు అనురాధ భోసలే. చిన్నారులను చదువుల బాట పట్టించేందుకు, సామాజిక చైతన్యం తెచ్చేందుకు గత మూడు దశాబ్దాలుగా నిర్విరామంగా కృషి చేస్తున్నారీ సేవామూర్తి. ఇప్పుడు నేను ఏ సమస్యలకు వ్యతిరేకంగా పోరాడుతున్నానో..అవన్నీ ఒకప్పుడు నేను అనుభవించినవే. వాటిని రూపుమాపడమే నా లక్ష్యం అని చెబుతారు అనురాధ.**

ఆమె స్వస్థలం మహారాష్ట్రలోని శ్రీరామ్‌పూర్, ఆర్థికంగా వెనకబడినకుటుంబం. తల్లిదండ్రులకు పన్నెండు మంది సంతానం. అందులో ఆమె సంఖ్య పదకొండు. కుటుంబాన్ని పోషించడానికి తండ్రి కూలికి వెళ్తే, తల్లి ఇళ్లల్లో పాచిపనులు చేసేది. ఇల్లుగడవక ఆ దంపతులు పిల్లల్నీ పనులకు పంపించేవారు. అలా అనురాధ కూడా ఓ ఇంట్లో పనికి కుదిరారు. చదువుకోవాలన్న తనకల తెలుసుకున్న ఆ ఇంటి యజమానులు ఆ అవకాశాన్ని తనకి కల్పించారు. అయితే, ఆ అదృష్టం కొన్నాళ్లే సాగింది. పదేళ్లు వచ్చేసరికి ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఆ కుటుంబం అహ్మద్‌నగర్‌లోని భోకార్‌కు వెళ్లిపోయింది.

**చదువు వద్దన్నా...** ఈ సారి బడికి వెళ్తానంటే ఇంట్లో వాళ్లన మాకు స్థోమత లేదన్నారు. కానీ, అనురాధ ఊరుకుంటే కదా! బడికి వెళ్లి టీచర్ల సాయం కోరడంతో.. ఆమె పరిస్థితి అర్థం చేసుకున్నారు. వాళ్లే ఫీజుకట్టి వసతి గృహంలో చేర్చారు. పాఠశాల చదువు పూర్తయ్యాక కాలేజీ చదువుకోసం మళ్లీ పోరాటం చేయక తప్పలేదు. స్థానికంగా ఉండే చర్చి సాయంతో దాన్ని కొన సాగించారు. ఆ సమయంలోనే కొందరు బాలకార్మికుల్ని చూసి ఒకప్పటి తన పరిస్థితిని గుర్తు తెచ్చుకున్నారు. ఓ స్వచ్ఛంద సంస్థలో చేరి బడికెళ్లని పిల్లల్ని బడిబాట పట్టించడం ఆరంభించారు. సామాజిక సేవలోనే తన భవిష్యత్తుని ఊహించుకున్న ఆమె సోషల్‌వర్క్‌లో పిజి చేయాలనుకున్నారు. అయితే, అనురాధకు ఇంగ్లీష్‌పై పట్టులేదన్న కారణంతో కాలేజీ సీటు నిరాకరించింది. కానీ, ఆమె మాత్రం అవకాశం ఇస్తే నేర్చుకుంటానని యాజమాన్యాన్ని ఒప్పించారు. పిజి అయ్యాక పెణెలోని ఓ కార్పొరేట్ కంపెనీలో సిఎస్ఆర్‌విభాగంలో విధుల్లో చేరారు. అందులో భాగంగా 124 గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య. పర్యావరణ ప్రాజెక్టు పనులను చేపట్టారు.

**వలస కుటుంబాల గుర్తింపు.....** తరవాత ప్రేమ, పెళ్లి, పిల్లలు..కానీ, కొన్నాళ్లకే వైవాహిక జీవితంలోనూ ఒడుదొడుకులు చూశారామె. ఆ తరవాతే ఉద్యోగాన్ని వదిలేసి సేవాభావం ఉన్న డాక్టర్ అరుణ్ చవాన్‌తో కలిసి 1995లో అవని-విమెన్ అండ్ చైల్డ్ రైట్స్ పేరుతో ఓ ఎన్జీవో స్థాపించారు. మొదట్లో ఈ సంస్థ వలస కుటుంబాలను గుర్తించి వారికి మైక్రోఫైనాన్స్ చేసేది. తరవాత క్రమంగా బడికి దూరమైన పిల్లలకోసం పాఠశాలల్ని నిర్మించింది. ఈ క్రమంలోనే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం రాజకీయంగా, ఆర్థికంగా బలపడిన ఎందరితోనో పోరాటం చేసింది. 'కాఫీ హోటళ్లు, మెకానిక్ షెడ్లు, ఇటుకబట్టీలు.. ఇలా చాలాచోట్టే బాలకార్మికులు కనిపించేవారు. పిల్లలతో బిచ్చమెత్తించే మాఫియాల్నీ గుర్తించి పిల్లలకు విముక్తి కల్పించా. వీళ్లకి పునరావాసం, చదువుకునేందుకు పాఠశాల్ని స్థాపించాం. అయితే, ఇవన్నీ అంత సలువుగా ఏమీ జరగలేదు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులతో తీవ్రంగా ఘర్షణ పడాల్సి వచ్చేది. అలా ఓసారైతే నన్ను చంపుతామనీ బెదిరించారు. తరవాత పోలీసులు, ప్రభుత్వ సహకారంతో వారికి కౌన్సెలింగ్ చేయడంతో మార్పు వచ్చింది. ఆ వ్యక్తి తరవాత బడి నిర్మాణానికి 7 వేల ఇటుకలు విరాళంగా ఇచ్చారు అని చెబుతారు అనురాధ. మరోపక్క స్త్రీలకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కేంద్రాలు, వారి పిల్లలకు డేకేర్ సెంటర్లు ఏర్పాటు చేశారు. కోట్లు సంపాదించినా రాని సంతృప్తి.. ఒక్కరికైనా ప్రమాదంలో పడకుండా కాపాడగలిగాం అన్నప్పుడు కలుగుతుంది. ఇదే నన్ను ముందుకు నడిపిస్తోంది అంటారామె.










# అందమైన మీనం ఆభరణాలు..


ఆభరణాలు..అలంకరణకే ఆకర్షణ తెచ్చిపెడతాయి. అలాగని ఏవో ఒకటి వేసుకుంటే సరి అనుకునే రోజులుకావివి. ఎప్పటికప్పుడు మారే ట్రెండ్‌లకు అనుగుణంగా కొత్తదనం కనిపించాలి. ఈ ప్రయత్నాల్లో భాగంగానే.. పురివిప్పిన మయురాలు, చెంగు చెంగున పరుగెడుతోన్న జింకలు, హోయలొలికించే హంసలు, రాజసంగా నిలబడే గజరాజులు.. ఒకటేమిటి? పక్షులూ, జంతువులూ నేటి అమ్మాయిల నగల్లో అందంగా అమరిపోతున్నాయి. ఔరా అనిపిస్తున్నాయి. మరి మేమేం తక్కువ అంటూ జలచరాలైన మీనాలూ ట్రెండింగ్‌లోకివచ్చేశాయి. మరి మేమేం తక్కువ అంటూ జలచరాలైన మీనాలూ ట్రెండింగ్‌లోకి వచ్చేశాయి. చెవిపోగులు, బ్రేస్‌లెట్‌లు, జుంకాలు,పెండెంట్లు, హారాలు.. ఇలా యువతరాన్నిమెప్పించే ఆభరణాలన్నింటిలోనూ కనిపిస్తున్నాయి. బంగారంతో చేసి చేపలేకాదు..రూబీ, ఎమరాల్డ్, డైమండ్స్.. వంటి జాతిరత్రాలన్నింటితోనూ కలగలిసిపోయి కొత్తందాలను ఇముడ్చుకుంటున్నాయి. ఆధునికతను కోరుకునే ఆడప్లిల్నేకాదు.. సంప్రదాయాన్ని అనుసరించాలనుకునేపడుచుల్నీ మెప్పిస్తున్నాయి. ఆ డిజైన్లను మీరూ చూడండి.












# ఏ బ్రెడ్ ఆరోగ్యానికి మంచిది..




బ్రెడ్‌ని అల్పాహారంగా తీసుకుంటూ ఉంటాం. చక్కని రుచితో పిల్లలు పెద్దలూ అంతా తినే బ్రెడ్ ఆరోగ్యకరమైన ఆహారంగా తింటూ ఉంటాం. టోస్ట్ చేసి, వెన్న రాసి, శాండ్‌విచ్‌లా అయినా, లేదా పాలలో ముంచుకుని తినేందుకుకైనా, బ్రెడ్ ఆమ్లేట్ కైనా చక్కని టేస్ట్ కట్టిపడేస్తుంది. ఆరోగ్యం బాగోనివారికి తప్పకుండా నబ్రెడ్ పెడుతూనే ఉంటాం. అయితే మార్కెట్లో అనేక రకాల బ్రెడ్స్ అందుబాటులోకి వచ్చాయి. విటన్నింటినీ సరైన పద్ధతిలోనే తయారు చేసారా అనేది కాస్త అను మానమే. వైట్ బ్రెడ్ చాలా ఏళ్లుగా మనకు తెలిసిందే.. అయితే బ్రౌన్ బ్రెడ్ ఈ మధ్యకాలం లో కనిపిస్తుంది. ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. గోధుమ రొట్టె పూర్తి గోధుమలతో తయారుచేసేది. వైట్ బ్రెడ్ పోలిస్తే బ్రౌన్ బ్రెడ్ పోషకమైనదిగా, ఫైబర్ అధికంగా ఉండట వల్ల అంతేకాదు విటమిన్ బి6, ఇ, మెగ్నీషియం, ఫోలిక్ యాసిడ్, జింక్ కాపర్, మాంగనీస్ అధికంగా ఉన్నాయి.

★. తెల్ల రొట్టె తయారీకి గోధుమ పిండినే బెంజాయిల్ పెరాక్సైడ్, క్లోరిన్ డయాక్సైడ్, పొటాషియం బ్రోమేట్ వంటి రసాయనాలను ఉపయోగించి బ్లీచ్ చేస్తారు. దీని కారణంగా పిండి తెల్లగా మారి కనిపిస్తుంది.

★. వైట్ బ్రెడ్‌లో ఫైబర్, పోషకాలు తక్కువగా ఉంటాయి.కానీ బ్రౌన్ బ్రెడ్ కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది.★. బ్రౌన్ బ్రెడ్ కంటే వైట్ బ్రెడ్‌లో ఎక్కువ కేలరీలు ఉంటాయి. ★ వైట్ బ్రెడ్ స్లైస్‌లో 77 కేలరీలు ఉండే, బ్రౌన్ బ్రెడ్ స్లైస్‌లో 75 కేలరీలు ఉన్నాయి. ★ వైట్ బ్రెడ్‌తో పోలిస్తే బ్రైన్ బ్రెడ్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ★ కేలరీల కంటెంట్ పరంగా, రెండు రకాల బ్రెడ్‌ల మధ్య పెద్దగా తేడా లేదు.

★ పోషకాల విషయానికి వస్తే, బ్రౌన్ బ్రెడ్ ఖచ్చితంగా వైడ్ కంటే ఎక్కువ పోషకాలనుకలిగి ఉంటుంది.





**చెలి చిట్కా**

గ్లిజరిన్ రెండు చుక్కలు, నిమ్మరసం అరస్పూన్ ఈ రెంటిమిశ్రమాల్ని పెదవులకురాసి పావుగంట తర్వాత కడుగుకోవాలి. పగుళ్ళుతగ్గుతాయి.


# దీర్ఘకాలిక రుగ్మతకు చికిత్సే మేలు



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న** : నేను గత నాలుగేళ్ళుగా అనవసర భయం, ఆందోళనకు గురవుతున్నాను. ఎలాంటి కారణం లేకుండా మనసులో తెలియని గుబులు ఏర్పడుతుంది. ఏదో జరుగుతుందన్న అనుమానం ఆవహిస్తోంది. పెదాలు తదారి పోతాయి, గుండె వేగంగా కొట్టుకుంటుంది. వళ్లంతా చెమటపడుతుంది. ఒక్కోసారి ఏడుపు వస్తుంది. ఇదంతా అర్థం లేని భయం, ఆందోళన అన్న విషయం తెలిసినప్పటికి నియంత్రించుకోలేక పోతున్నాను సైకియాట్రిస్టు లేదా సైకాలజిస్టును కలవాలంటే మనస్కరించడం లేదు. వారి వద్దకు వెళితే అనవసరంగా మానసిక రోగి అన్న ముద్రవేసుకోవలసి వస్తుందని ఆగిపోతున్నాను. నేను బి.టెక్ పాసై సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాను. లక్షకు పైగా జీతం వస్తోంది. ఉన్న ఊరిలోనే ఉద్యోగం కావడంతో అమ్మ, నాన్న, తమ్ముడితో కలసి ఉంటున్నాను. అందరూ నాపట్ల ప్రేమతో ఉంటారు. అమ్మ, నాన్న ధైర్యం చెపుతుంటారు. అయినా నా సమస్య తీరడం లేదు. మూడేళ్ళ క్రితం ఒక మాంత్రికుని వద్ద పూజ చేయించి తామెత్తు కట్టించుకున్నాను. అయినా ప్రయోజనం కనిపించడం లేదు. ఒక స్నేహితురాలి సలహామేరకు కొన్నాళ్ళు ధ్యానం సాధన చేశాను. కానీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. ఇప్పుడు అమ్మ, నాన్న పెళ్ళి సంబంధాలు చూస్తున్నారు. దీనితో భయం ఆందోళన మరింత ఎక్కువ అవుతున్నది. వచ్చే వ్యక్తి ఎలా ఉంటారో, నా ప్రవర్తన వల్ల కొత్త సమస్యలు వస్తాయేమో అన్న అనుమానం ఎక్కువుతోంది. ఈ దశలో సైకాలజిస్టును కలిసికౌన్సెలింగ్ తీసుకోవడం మంచిదా లేక సైకియాట్రిస్టు వద్ద చికిత్స మంచిగా తెలుపగలరు. **- ఒక సోదరి, సికింద్రాబాద్**

**జవాబు :** అమ్మా మీ సమస్య చాల చిన్నదిగానే కనిపిస్తుంది. అయితే నాలుగేళ్ళుగా బాధిస్తోందంటే తీవ్రమైనదిగా భావించక తప్పదు. భయం, ఆందోళనకు అనేక కారణాలు ఉంటాయి. అప్పుడప్పుడు లేదా ఎప్పుడో ఒకప్పుడు భయ పడటం, ఆందోళన చెందడం సహజం. అయితే నిత్యం సమస్యగా మారితే మాత్రం రుగ్మతగా భావించక తప్పదు. ఇది తీవ్ర రూపం దాలిస్తే పానిక్ అటాక్స్ తలెత్తే అవకాశం కూడ ఉంటుంది. అంటే కళ్ళు తిరిగి పడిపోవడం, స్పృహకోల్పోతున్నట్టు అనిపించడం లాంటివి దీనికి అనేక కారణాలు మూలాలుగా ఉండవచ్చు. బాల్యంలో బాధాకరమైన సంఘటనలు ఎదురు కావడం వారసత్వ లక్షణాలు ఉండవచ్చు. తీవ్రమైన మానసిక ఒత్తిడి, డిప్రెషన్ ఇతర రుగ్మతలు కారణం కావచ్చు హార్మోన్ల లోపం, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వ్యసనాలు తదితర అంశాల వల్ల తరచు లేదా రోజు భయం, ఆందోళన తలెత్తే అవకాశం ఉంది కొన్ని సందర్భాలలో వ్యక్తిత్వం, దృక్పథం కూడ ఆందోళనను పెంచి పోషించవచ్చు. అయితే మీ సమస్యకు దృక్పథం, ఒత్తిడి, ఆలోచనా విధానం కారణం అనిపిస్తోంది అయితే అన్ని కోణాల నుంచి పరిశీలిస్తే కాని అసలు కారణం బోధ పడదు. కారణం ఏదైనప్పటికి దీర్ఘకాళిక మానసిక రుగ్మతలకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించుకోవడం మంచిది. చికిత్స చేయించుకుంటూ డాక్టరు సలహామేరకు కౌన్సెలింగ్ తీసుకోవడం మంచిది. మీరు ఇప్పటికే తామెత్తులు కట్టించుకుని అనవసర జాప్యం చేశారు. ధ్యానం మంచిదే కానీ మందులకు ప్రత్యామ్నాయం కాదు. కాబట్టి వెంటనే సైకియాట్రిస్టును కలిసిచికిత్స తీసుకోండి. అలాగే డాక్టర్ సలహామేరకు జీవన శైలి మార్చుకోండి.



**వ్యథ**


# తింటే చాలు.. సెంటు వాసనే!

దానిమ్మ, ద్రాక్ష, యాపిల్, బొప్పాయి.. ఇలా పండ్లలో బోలెడన్ని రకాలున్నాయి. వాటన్నిటికీ భిన్నమైంది పర్‌ఫ్యూమ్ ఫ్రూట్. సెంటులా పరిమళిస్తుంది కనుక ఆ పేరుతో పిలుస్తున్నారు. వాసన సరే రుచి ఎలా ఉంటుందంటారా? అరటిపండు, ఫైనాపిల్, లిచి, నారింజ, మామిడిపండు..అన్నీ కలబోసినట్లుండి వహ్వా అనిపిస్తుంది. రుచీ, సువాసనా మాత్రమే కాదండోయ్.. ఈ పండు తిన్నాక శరీరం కూడా పరిమళభరితం అవుతుంది. ఆఖరికి చెమట, మూత్రం కూడా పర్‌ఫ్యూమ్ వాసనే వస్తాయి. అద్భుతమే కదూ! ఇంత ఘనమైంది కనుకనే.. ఒకప్పుడు వీటిని రాజ కుటుంబీకులు మాత్రమే తినాలనే ఆంక్ష ఉండేది. సామాన్య ప్రజలు ఈ పండ్లను తినడం కాదు కదా..పెంచడం కూడా నిషేధమే, మలేషియాలో ప్రసిద్ధమైన ఈ పండ్లను మనమూ తెచ్చుకుందామా! కొన్ని గింజలు పెరట్లో నాటామంటే ఇక సెంటుల్లా, డియోడరెంట్లతో పనే లేదు. ఒక్క పండు తింటే చాలు మూడు రోజుల దాకా ఒళ్లంతా పర్‌ఫ్యూమ్ రాసుకున్నట్లు ఘుమాయిస్తుంది.





# పాదుకా విజయం



**ఆధ్యాత్మికం**

సాయిబాబా **సగుణ భక్తిని ప్రోత్సహించే వాడా?** లేదా నిర్గుణ భక్తిని ప్రోత్సహించే వాడా? అనే సందేహం కలుగవచ్చు. ఎవరి భావం ప్రకారం వారిని నడుచుకోనిచ్చే వారని సమాధానం సాయి సాహిత్యం చెబుతుంది. అయితేకాస్త మొగ్గు సగుణ భక్తి వైపు ఉన్నట్లు కనిపిస్తుంది. శ్రీ వసంతరావు పణ్‌శీకర్ సాయి భక్తుడు. ఆయన సాయి శరణానందుకు సాయిబాబా ఆజ్ఞాను సారం 13 వేర్వేరు స్థానాలలో సాయి బాబా పాదుకలను స్థాపించాలని, సాయిబాబా ప్రచారం చేయాలని నా సంకల్పం. ఈ పనికి మీ ఆశీర్వాదం కావాలి అని లేఖ వ్రాశాడు. సాయి శరణానంద ఆయనకు ఉత్సాహం కలిగిస్తూ జాబు వ్రాశాడు. పూనా, ఫణస్ వాడిలలో ఉన్న విఠల్ మందిరాలలో సాయి పాదుకలను స్థాపించి, ఇక అహమ్మదాబాదులోని సాయి శరణానందుకుల సమర్పించాలని ఆయన కోరిక. అయితే వాటిని స్వీకరించేందుకు ఇచ్చలేదు శరణానందకు, ఎందుకంటే తాను సన్యాస ఆశ్రమం స్వీకరించాడుకనుక. అందుకు పణ్‌శీకర్ అంగీకరించలేదు. ఆమరణ నిరాహార దీక్ష సాగించాడు పణ్‌శీకర్. ఆయనకు బాబా యందు గల ప్రేమను సాయి శరణానందుల మనస్సును మర్చింది ఎందుకంటే సన్యాస వ్రతం అంటే ప్రాణుల పట్ల కాయా, వాచా, మనసా ఆహింసను పాటించటమే. ప్రతి వారికి వారి నుండి ఆభయం లభించాలి. బ్రాహ్మణుల నూకలితో చంపటం నిష్కాను ప్రేమను లెక్క చేయక పోవటం సన్యాసి ధర్మం కాదు అనే ప్రేరణను సాయియే కలిగించాడు. పణీశ్కర్ నుండి పాదుకలను స్వీకరించటానికి సిద్ధంగా ఉన్నారన్న వార్త సంతోషం కలిగించినా నిరాహార దీక్షను వీడలేదు. పాదులను స్వీకరించిన తరువాతనే నిరాహారదీక్ష విరమిస్తానని పణ్‌శీకర్ చెప్పాడు. ఒక వాహనంలో సాయి చిత్రాన్ని, పాదుకలను తెచ్చారు. ఆ పాదుకలను సాయి శరణానందుల వారు స్వీకరించారు. ఆనాడు జూన్13, 1954. ఇప్పుడే పణ్‌శీకర్ నిరాహార దీక్షను విరమించాడు. పాదుకా పూజ అపరోక్ష జ్ఞాన ప్రాప్తికి హేతువు. శిరస్సు భాగంలో ఉన్న సహస్ర దళంలో గురు పాదుకలు ఉన్నాయన్నన భావన చేస్తుంటే అపరోక్ష జ్ఞానం కలుగుతుంది. సాయి పాదుకలను స్మరించెదము గాక. పదములె చాలును సాయి, నీ పద ధూళులె పది వేలు.

**- యం.పి.సాయినాథ్**



## మహిళల హాకీ ఇండియా లీగ్ వేలంలో..
# అత్యధికంగా రూ.32 లక్షలు పలికిన ప్లేయర్

**ఢిల్లీ:** హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్) మహిళల టోర్నమెంట్‌కు సంబంధించి వేలం నిర్వహించారు. ఈ హాకీ ఇండియా లీగ్ టోర్నీ డిసెంబరు 28 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకూ రాంచీ, రూర్కెలాలో జరుగనున్నాయి. ఈ మేరకు జరిగిన ప్లేయర్ల వేలంలో భారత్ జట్టు డిఫెండర్ ఉదిత దుహాన్‌కు ఈ వేలంలో అత్యధికంగా 32 లక్షల రూపాయలకు ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. ఉదిత దుహాన్‌ను శ్రాచి రార్ బెంగాల్ టైగర్స్ ఫ్రాంచైజీ పాడుకుంది. ఉదిత తర్వాత రెండో అత్యధిక మొత్తం నెదర్లాండ్స్ డ్రాగ్ ఫ్లికర్ ఇబ్బీ జాన్సన్‌కు దక్కింది. ఒడిశా వారియర్స్ జట్టు 29 లక్షల రూపాయలకు సొంతం చేసుకుంది. అలాగే భారత్ జట్టు సభ్యులు లాల్ రెమ్ సియామిని 25 లక్షల రూపాయలకు శ్రాచి రార్ బెంగాల్ టైగర్న ఫ్రాంచైజీ, సునెలితా టొప్పోను 24 లక్షల రూపాయలకు ఢిల్లీ ఎన్‌జీ పైపర్స్ ఫ్రాంచైజీ, సంగీత కుమారిని 22 లక్షల రూపాయలకు పెద్ద మొత్తంలో ఢిల్లీ ఎస్‌జీ పైపర్స్ కొనుగోలు చేశాయి. భారత్ సీనియర్ జట్టు కెప్టెన్ సలీమా టెట్‌ను ఒడిశా వారియర్స్ ఫ్రాంచైజీ 20 లక్షల రూపాయలకు సొంతం చేసుకుంది. ఇక ఇషిక 16 లక్షల రూపాయలు, నేహా గోయోల్ 10 లక్షల రూపయాలకు ఒడిశా వారియర్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. సూర్యా హాకీ క్లబ్ భారత్ మాజీ కెప్టెన్ సవితా పూనియాకు 20 లక్షల రూపాయలు, షర్మిలా దేవికి 10 లక్షల రూపాయలు, నిక్కీ ప్రధాన్‌కు 12 లక్షల రూపాయలకు దక్కించుకున్నాయి.

## మహిళల టీ20 వరల్డ్ కప్‌లో..
# సెమీఫైనల్ బెర్తులు ఖరారు




### నేటి తొలి సెమీస్‌లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా ఢీ

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024 టోర్నీలో లీగ్ దశ పోరు ముగియడంతో సెమీఫైనల్స్ బెర్తులుఖరారయ్యాయి. గ్రూప్-ఎనుండి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ టాప్-4కు అర్హత సాధించగా, గ్రూప్-బి నుండి ఊహించని జట్టు సెమీస్‌కు దూసుకొచ్చింది. ఈ నెల 17న జరిగే తొలి సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా, 18న జరిగే రెండో సెమీఫైనల్లో న్యూజిలాండ్‌తో వెస్టిండీస్ తలపడ తాయి.
కాగా బాంగ్లాదేశ్‌లో నిర్వహించాల్సిన ఈ మెగా వరల్డ్ కప్ టోర్నీ వేదికను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మార్చింది. ఈ వేదిక ను తాజాగాయునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు మార్చుతూ నిర్ణయించింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో తలెత్తిన అల్లర్ల కారణంగా ఈ నిర్ణయాన్ని గతంలోనే తీసుకుంది. ఇక ఈ ఐసీసీ ఈవెంట్లో గ్రూప్- ఎ నుండి ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజి లాండ్,పాకిస్థాన్, శ్రీలంకజట్లు, గ్రూప్-బి నుండి బంగ్లాదేశ్, ఇంగ్లం డ్, స్కాట్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ పోటీపడ్డాయి.
అఅయితే టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా ఉన్న భారత్ జట్టు పేలవ ప్రదర్శనతో కనీసం సెమీస్‌కు చేరకుండానే ఇంటిదారి పట్టింది. ఈ క్రమంలో గ్రూప్-ఎలో అద్భుతప్రదర్శన కనపరచిన ఆస్ట్రేలియా, న్యూజిలాం డ్ టాప్-4లో అడుగు పెట్టాయి. అయితే గ్రూప్-బి లో టాపర్‌గా ఉన్న ఇంగ్లండ్ ఊహించని రీతిలో ఒక్క మ్యాచ్ ఫలితంతో టోర్నీ నుండి నిష్క్రమించాల్సి వచ్చింది. వెస్టిండీస్‌లో మంగళవారం జరి గిన మ్యాచ్‌లో హీథర్‌నైట్ బృందం విండీస్‌చేతిలో 6వికెట్ల తేడాతో ఓటమిపాలు కావడంతో పాయింట్ల పట్టిక తారుమారైంది. మొదటి స్థానంలో ఉన్న ఇంగ్లండ్ మూడో స్థానానికి, మూడో స్థానంలో ఉన్న వెస్టిండీస్ టాప్‌లోకి వచ్చింది. మరోవైపు ఇదే గ్రూప్‌లో ఉన్న దక్షిణాఫ్రికా కూడా 6పాయింట్లు కలిగి ఉన్నా నెట్‌రన్‌రేట్ 1.382 కావడంతో ఆ జట్టుకూ మేలు చేసి టాప్-4లో చేర్చింది. అలా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా మహిళా టీ20 వరల్డ్ కప్ సెమీస్‌లో తమ బెర్తులు ఖరారు చేసుకున్నాయి.

# విండీస్‌పై ప్రతీకారం తీర్చుకున్న లంక
## 73 పరుగుల తేడాతో చిత్తు

**ఢిల్లీ:** వెస్టిండీస్ చేతిలో తొలి టీ20లో ఎదురైన పరాభవానికి శ్రీలంక ప్రతీ కారం తీర్చుకుంది. స్వంత గడ్డ మీద దంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్‌లో చిత్తుచిత్తుగా ఓడించి విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసి నామమాత్రపు స్కోరుకే పరిమితమైనా, బౌలర్ల విజృంభణ కారణంగా జయకేతనం ఎగురవేసింది. విండీస్‌ను 73 పరుగుల తేడాతో ఓటమి పాల్చేజి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. టాస్ గెలిగిచ తొలు బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 162 పరుగులు చేసింది. ఓపెనర్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పాతుమ్ నిసాంక 49 బంతుల్లో 54 పరుగులు, 9 ఫోర్లు, ఒక సిక్సతో హాఫ్ సెంచరీ చేసి రాణించగా, కుశాల్ మెండీస్ 26 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, కుశాల్ పెరేరా 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో ఫర్వాలేదనిపించారు. వెస్టిండీస్ బౌలర్లలో రొమారియో షెఫర్డ్ 2 వికెట్లు పడగొట్టాడు. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 16.1 ఓవర్లలో 89 పరుగులకు ఆటౌట్ అయింది. కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 17 బంతుల్లో 20 పరుగులు, ఒక ఫోర్, ఒక సిక్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలవుగా, బ్రాండన్ కింగ్ 5 పరుగులు, ఎవిన్ లూయిస్ 7 పరుగులు, ఆండ్రూ ఫ్లెచర్ 4 పరుగులు, రోష్టన్ చేజ్ ఘోరంగా విఫలమయ్యారు.
శ్రీలంక బౌలర్లలో టీ20 దునిత్ వెల్లలాగే 3 వికెట్లు, మహీశ్ తీక్షణ 2 వికెట్లు, అసలంక 2 వికెట్లు, హసరంగ 2 వికెట్లు పడగొట్టారు. తొలి టీ20లో వెస్టిండీస్ గెలువగా, రెండో మ్యాచ్‌లో శ్రీలంక జయభేరి మోగించింది. ఈ సిరీస్‌లోని చివరిదైన మూడో టీ20 ఈ నెల 17వ తేదీన జరగనుంది.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, త్రైమాసిక ఫలితాల సీజన్‌లో ముఖ్యమైన కంపెనీలు ఆశించిన స్థాయిలో రాణించకపోవడం, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు వంటివి నష్టాలకు కారణమయ్యా యి. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్ల అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. దీంతో నిఫ్టీ మరోసారి 25వేల దిగువకు చేరింది.
సెన్సెక్స్ చివరికి 318.76 పాయింట్ల నష్టంతో 81,501.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.05 పాయింట్ల నష్టంతో 24,971.30 పాయింట్ల వద్ద నిలి చింది. డాలరుతో మార కంలో రూపాయి విలువ రూ.84.00గా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జా తీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడా యిల్ బ్యారెల్ ధర 74.06 డాలర్లు. బంగారం ఔన్సు 2694.80 డాలర్ల వద్ద కొనసాగింది.

# వరుణ్ బెవరేజెస్
## రూ.9వేల కోట్ల నిధుల సమీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** పానీయాల తయా రీ కంపెనీ పెప్సీకోకు బాటిళ్లు సమకూర్చడంలో భాగస్వామిగా వ్యవహరిస్తున్న వరుణ్ బెవరేజెస్, ఫోర్టిస్ హెల్త్‌కేర్ తాజాగా నిధుల సమీకరణ బాటపట్టా యి. వ్యాపార వృద్ధి, కొత్త ప్రొడక్టులు, కొత్త ప్రాంతాలకు విస్తరణ, ఇతర సంస్థల కొనుగోళ్లు, రుణాల చెల్లింపునకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని సంస్థలు తెలి పాయి. అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనకు వరుణ్ బెవరేజెస్ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వృద్ధి ప్రణాళిక అమలుకు వీలుగా క్విప్ ద్వారా రూ.7500 కోట్లు మించకుండా సమకూర్చుకునేందుకు బోర్డు అనుమతించినట్లు కంపెనీ వెల్లడించింది. ఈక్విటీ షేర్ల జారీ ద్వారా ఒకే సారి లేదా దశలవారీగా నిధులు సమీకరించే అవకాశం ఉందని తెలియచేసింది. అయితే ఇందుకు పోస్టల్ బ్యాలట్ ద్వారా వాటాదారుల అనుమతులు కూడా కోరనున్నట్లు పేర్కొంది.
క్విప్‌లో కనీసం 10శాతాన్ని మ్యూచువల్ ఫండ్స్‌కు కేటాయించనుంది. నిధులను అను బంధ, భాగస్వామ్య లేదా సహచర సంస్థలలో పెట్టుబడులకు వెచ్చించనున్నట్లు వెల్లడించింది. ఎన్‌సిడిలు జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనకు బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ఫోర్టిస్ హెల్త్‌కేర్ వెల్లడించింది. ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో అర్హతగల ఇన్వెస్టర్లకు ఎన్‌సిడిల జారీ ద్వారా రూ.1,500 కోట్ల వరకూ సమకూర్చుకోనున్నట్లు తెలియచేసింది. ఇన్వెస్టర్ల జాబితాలో డిబిఎస్ బ్యావకు, హెచ్ఎస్‌బిసి, సిటీ కార్ప్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు, మిజుహో బ్యాంకు సింగపూర్ సహా ఇతర విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లున్నట్లు వివరించింది. ఐదేళ్ల కాలపరిమితితో ఎన్‌సిడిలను జారీ చేయనున్నట్లు వెల్లడించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.